జై తెలంగాణ!
జై జై తెలంగాణ!

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com
బుధవారం | 29 నవంబర్ 2023 | హైదరాబాద్
సంపుటి 17 | సంచిక 38
| పేజీలు 10+12 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

జై తెలంగాణ!
జై జై తెలంగాణ!


# దీక్షా దివస్

29TH నవంబర్ 2009

# తెలంగాణ విజయాన్ని నిర్దేశించిన రోజు.



రుధిరం లో రుధిరమై
ప్రాణం లో వాయువై
జన హృదయ స్పందనై
అశక్తులకు ఆసరాగా
అసహాయుల గుండె గొంతుకగా
తమస్సు నుంచి ఉషస్సుకు
తెలంగాణ జాతిని నడిపిస్తున్న దినకరుడై..
జీవితాల్లో వెలుగులు నింపే శుభకరుడై..

తెలంగాణ అస్థిత్వానికి
అస్మితకు
ఆకాంక్షలకు ప్రతిరూపం కేసీఆర్
యావత్ తెలంగాణ ఏకాత్మ కేసీఆర్



ఆయన గుండెల నిండా
తెలంగాణ
ఆయన గుండె చప్పుడు
తెలంగాణ

జై తెలంగాణ!
జై జై తెలంగాణ!



## బండి రమేష్ గెలుపు తథ్యం : సత్యం శ్రీరంగం

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండి రమేష్ గెలుపొందడం ఖాయమని నియోజకవర్గం ఎన్నికల నిర్వహణ కమిటీ కన్వీనర్, టిపిసిసి అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచారం ముగింపు సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నియోజకవర్గ కోఆర్డినేటర్ టిపిసిసి అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం, కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి బండి రమేష్ లు మాట్లాడారు. తెలంగాణ ప్రజల చిరకాల ఆకాంక్ష అయినా స్వప్నం నెరవేర్చాలన్న సదుద్దేశంతో కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం ఇచ్చారని గుర్తు చేశారు. అయితే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను ఇబ్బందుల గురిచేస్తూ ఉద్యమకారులను అణిచివేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు హామీలను అధికారంలోకి రాగానే అమలు చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేసేది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. రెండు పర్యాయాలు టిఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత కూకట్ పల్లి నియోజకవర్గ ప్రజలు ఎంతో ఇబ్బందులకు గురయ్యారని అన్నారు. భారత రాష్ట్ర సమితి అభ్యర్థి మాధవరం కృష్ణారావు ఓటమితో కూకట్ పల్లిలో ప్రజలకు స్వేచ్ఛ వాతావరణం లభిస్తుందన్నారు.

# చంద్రబాబు ర్యాలీలకు సుప్రీం ఓకే

● రాజకీయ కార్యకలాపాల్లో పాల్గొనవచ్చు ● చంద్రబాబు బెయిల్ రద్దు చేయాలని సుప్రీంలో సీఐడీ పిటిషన్ ● డిసెంబర్ 8 లోపు కౌంటర్ దాఖలు చేయాలని బాబుకు సుప్రీం నోటీసులు ● 20న చంద్రబాబుకు సాధారణ బెయిల్ ● డిసెంబర్ 11కు విచారణ వాయిదా వేసిన సుప్రీం కోర్టు



న్యూఢిల్లీ : స్కిల్ డెవలప్‌మెంట్ వ్యవహారంలో ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి ఈ నెల 20న హైకోర్టు సాధారణ బెయిల్‌ను మంజూరు చేయడాన్ని ఏపీ సీఐడీ సుప్రీం కోర్టులో సవాల్ చేసిన విషయం విదితమే. ఈ పిటిషన్‌పై మంగళవారం విచారణ చేపట్టిన సర్వోన్నత న్యాయస్థానం కీలక ఆదేశాలు వెలువరించింది. బహిరంగ సభలు లేదా సమావేశాలు నిర్వహించడం లేదా పాల్గొనడం మినహా ఈ నెల 3న హైకోర్టు విధించిన అన్ని షరతులు కొనసాగుతాయని ఉద్ఘాటించింది. బహిరంగ సభలో పాల్గొనడంపై లాయర్ ప్రస్తావించగా జస్టిస్ బేలా ఎం త్రివేది ధర్మాసనం స్పందిస్తూ, 'మొదటి భాగం (సబ్ జ్యుడీషియల్ కేసు గురించి పబ్లిక్ డొమైన్‌లో మాట్లాడకుండా షరతు విధించడం) అలాగే కొనసాగుతుంది. కానీ, ఆయన బహిరంగ సమావేశాలు, ర్యాలీలలో పాల్గొనవచ్చు' అని అన్నారు. అయితే, కేసు వివరాలు గురించి ఎక్కడా మాట్లాడవద్దని న్యాయమూర్తి సూచించారు. తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు ఈ ఆదేశాలు అమలులో ఉంటాయని వివరించారు. ప్రతివాదులకు నోటీసులు జారీ చేసిన కోర్టు డిసెంబర్ 8 లోపు కౌంటర్ దాఖలు చేయాలని స్పష్టం చేసింది. అనంతరం విచారణను డిసెంబర్ 11కు వాయిదా వేసింది. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో క్వాష్ పిటిషన్‌పై తీర్పు వచ్చే వరకు వేచి చూడాలని ధర్మాసనం సూచించింది. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సెప్టెంబర్ 9న అరెస్టయి రాజమహేంద్రవరం జైలులో 52 రోజుల పాటు రిమాండ్ ఖైదీగా ఉన్నారు. అయితే, ఆయన ఆరోగ్యం దృష్ట్యా ఈ నెల 9న హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేయడంతో జైలు నుంచి విడుదలయ్యారు. అనంతరం చంద్రబాబుకు రెగ్యులర్ బెయిల్ మంజూరు అయింది. దీనితో హైకోర్టు తీర్పును రాష్ట్ర ప్రభుత్వం సర్వోన్నత న్యాయస్థానంలో సవాల్ చేసింది. హైకోర్టు తీర్పును రద్దు చేయాలని కోరుతూ స్పెషల్ లీవ్ పిటిషన్ వేసింది. బెయిల్ మంజూరు విషయంలో తమ వాదనలు హైకోర్టు ఏమాత్రం పరిగణనలోకి తీసుకోలేదని సీఐడీ తన పిటిషన్‌లో పేర్కొంది. హైకోర్టు తన పరిధి దాటి తీర్పులో ఏపీ ప్రభుత్వంపై వ్యాఖ్యలు చేసిందని ఆరోపించింది. ఎస్ఎల్పీ తేలేంత వరకు హైకోర్టు తీర్పుపై స్టే ఇవ్వాలని విజ్ఞప్తి చేసింది.

### వచ్చేది టీడీపీ ప్రభుత్వమే

## దోచుకున్న సొమ్మంతా కక్కిస్తాం



మంగళగిరి, సూర్య బ్యూరో ప్రతినిధి : దశలవారీగా మద్యం నిషేధిస్తామని చెప్పిన ఏపీ సీఎం జగన్‌మోహన్ రెడ్డి ఇవాళ ఏం చేస్తున్నారని టీడీపీ ఏపీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ప్రశ్నించారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మద్యం అమ్మకాలు మొదలుపెట్టి డబ్బును ప్యాలెస్‌కు తరలిస్తున్నారని విమర్శించారు. మద్యం ధరలు పెంచడమే కాదు.. నాసిరకం మద్యాన్ని పంపిణీ చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని దుయ్యబట్టారు. మద్యం దుకాణాల్లో ఎక్కడా డిజిటల్ పేమెంట్స్ లేకుండా చేశారు. చంద్రబాబు నాయుడు అమలు చేసిన ఉచిత ఇసుక విధానంపైనా అక్కసు వెళ్లగక్కారు. ఇసుక లభించక లక్షల మంది భవన నిర్మాణ కార్మికులు రోడ్డున పడ్డారు. ఆదాయం వచ్చే శాఖల్లో మీ సామాజిక వర్గానికి చెందినవారినే నియమించుకున్నారు. వచ్చేది టీడీపీ ప్రభుత్వమే. దోచుకున్న సొమ్మంతా కక్కిస్తాం. అర్హతలేని వ్యక్తిని టీటీడీ ఈవోగా నియమించారు. టీటీడీలో జగన్ తన బంధువులను నియమించుకోవడమే పనిగా పెట్టుకున్నారు. సామాజిక న్యాయం అంటే నీ సొంత వర్గానికి న్యాయం చేయటమా జగన్ రెడ్డి? అని అచ్చెన్న ప్రశ్నించారు.



# రైతులకు నాణ్యమైన విద్యుత్

● తొలిరోజుల్లోనే విద్యుత్ పంపిణీ వ్యవస్థ బలోపేతానికి శ్రీకారం ● కాలుష్యరహిత విద్యుత్‌తో రాష్ట్రానికి మేలు ● రూ. 3400 కోట్లతో 850 మెగావాట్ల సోలార్ పవర్ ● ఇంధన రంగానికి సంబంధించి పలు ప్రారంభోత్సవాలు, ప్రాజెక్టుల పనులకు వర్చువల్ పద్ధతిలో శంకుస్థాపన చేసిన సీఎం వైఎస్ జగన్

గుంటూరు, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రతీ ప్రాంతానికి నాణ్యమైన విద్యుత్ అందివ్వాలనేదే ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. సబ్‌స్టేషన్లు లేక ఇబ్బంది పడుతున్న వారికి కష్టాలు తీరనున్నాయని, నేడు ప్రారంభించిన సబ్‌స్టేషన్లను స్థానికులకే అంకితం చేస్తున్నామని సీఎం అన్నారు. రైతులకు 9 గంటల విద్యుత్ పగటి వూటే ఇవ్వాలని అధికారంలోకి రాగానే నిర్ణయించామని సీఎం పేర్కొన్నారు. రాష్ట్ర విద్యుత్ రంగ చరిత్రలో తొలిసారిగా ఒకేసారి 28 సబ్ స్టేషన్లకు ఆంధ్రప్రదేశ్ ట్రాన్స్‌మిషన్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఏపీ ట్రాన్స్‌కో) శ్రీకారం చుట్టింది. సీఎం జగన్ వర్చువల్ విధానంలో 16 సబ్‌స్టేషన్లకు శంకుస్థాపన, 12 సబ్‌స్టేషన్ల ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ దేవుడి దయ, ప్రజలందరి చల్లని దీవెనలతో ఈ రోజు మరో మంచి కార్యక్రమం చేస్తున్నాం. 14 జిల్లాల్లో విద్యుత్ పంపిణీ వ్యవస్థ బలోపేతం అవుతోంది. 28 సబ్ స్టేషన్లలో కొన్నింటిని ప్రారంభించాం, కొన్నింటి పనులు ప్రారంభిస్తాం. గోదావరి ముంపు ప్రాంతాల్లో చింతూరు, వీఆర్‌పురం, ఎటపాక తదితర ప్రాంతాల్లో ఇటీవలే తిరిగినప్పుడు సబ్‌స్టేషన్లే లేకపోవడంవల్ల ఇబ్బందులు వస్తున్నాయని అక్కడి వారు చెప్పారు. అక్కడ సబ్‌స్టేషన్లను ప్రారంభిస్తూ అక్కడి ప్రజలకు అంకితం చేస్తున్నాం. 12 సబ్‌స్టేషన్లను ప్రారంభిస్తున్నాం. 16 సబ్‌స్టేషన్లకు శంకుస్థాపన చేస్తున్నామన్నారు. రూ. 3,100 కోట్ల వ్యయంతో కర్నూలు, నంద్యాల, వైఎస్సార్ కడప, సత్యసాయి, ప్రకాశం, గుంటూరు, ఏలూరు, పశ్చిమ గోదావరి, కోనసీమ, తూర్పు గోదావరి, కాకినాడ, అనకాపల్లి, విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం, అల్లూరి సీతారామరాజు, పల్నాడు, ఎస్పీఎస్ఆర్ నెల్లూరు, అన్నమయ్య జిల్లాల పరిధిలోని 28 ప్రాంతాల్లో 132/33 కేవీ, 220/132 కేవీ, 400/220 కేవీ, 400/132 కేవీ సామర్థ్యాలతో ఈ సబ్ స్టేషన్లు ఏర్పాటవుతున్నాయన్నారు.

రైతులకు ఎలాంటి ధోకా లేకుండా ఉచిత విద్యుత్ : ట్రాన్స్‌మిషన్ కెపాసిటీని విస్తరించుకుంటూ, నాణ్యమైన విద్యుత్ ప్రతి గ్రామానికి ప్రతి రైతుకు ఇచ్చే వ్యవస్థను క్రియేట్ చేస్తున్నాం. రైతులకు 9 గంటల పాటు పగటివూటే ఉచిత విద్యుత్ ఇవ్వాలన్న ఉద్దేశంతో అధికారంలోకి వచ్చిన తొలిరోజుల్లోనే విద్యుత్ పంపిణీ వ్యవస్థ బలోపేతానికి శ్రీకారం చుట్టాం. రూ. 1700 కోట్ల తో ఫీడర్లను ఏర్పాటుచేసి రైతులకు నాణ్యమైన విద్యుత్‌ను ఇస్తున్నాం. ఉచిత విద్యుత్‌ను స్థిరంగా ఇవ్వడానికి రూ. 2.4లకే యూనిట్ ధరతో సెకీతో ఒప్పందం చేసుకున్నాం. మరో 25 సంవత్సరాలపాటు రైతులకు ఎలాంటి ధోకా లేకుండా ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. దీనివల్లరాష్ట్ర ప్రభుత్వంపై భారం తగ్గుతుందని సీఎం వివరించారు.

రూ. 3400 కోట్లతో 850 మెగావాట్ల సోలార్ పవర్ : దాదావు రూ. 3099 కోట్లతో సబ్‌స్టేషన్లకోసం ఖర్చుచేస్తున్నాం, ఇప్పటికే కొన్నింటిని ప్రారంభించాం. మరికొన్నింటి పనులు ప్రారంభిస్తున్నాం. రూ. 3400 కోట్లతో 850 మెగావాట్ల సోలార్ పవర్‌కు శ్రీకారం చుడుతున్నాం. 6500 కోట్ల పెట్టుబడి పెడుతున్నాం. అవేరా స్కూటర్స్ తయారీ సంస్థకు శ్రీకారం చుడుతున్నాం. ఇప్పటికే ఉత్పత్తి ప్రారంభించింది. లక్ష స్కూటర్ల ఉత్పత్తి దిశగా సామర్థ్యాన్ని పెంచుకుంటుంది. 100 మందికి ఇప్పటికే ఉద్యోగాలు ఉన్నాయి. తాజా పెట్టుబడి వల్ల అదనవు ఉద్యోగాలు వస్తాయి. 28 సబ్ స్టేషన్లలో 200 మందికి ఉద్యోగావకాశాలు వస్తున్నాయి. 850 మెగావాట్ల సోలార్ ప్రాజెక్టు వల్ల 1700 ఉద్యోగాలు వస్తున్నాయి. హెచ్‌పీసీఎల్‌తో రూ. 10 వేల కోట్ల పెట్టుబడికి ఒప్పందం పెడుతున్నాం. సోలార్, విండ్, పీఎస్పీ, గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టులను వీరు పెడుతున్నారు. దాదావుగా 1500 మందికి ఉద్యోగావకాశాలు అందుబాటులోకి వస్తాయి. కాలుష్యరహిత విద్యుత్ రాష్ట్రానికి మేలు చేస్తుంది. పలు విద్యుత్ ప్రాజెక్టులను ఇక్కడి నుంచి ప్రారంభిస్తూ ఈ రంగంలో మరింత అభివృద్ధి సాధించే దిశలో అడుగులు ముందుకు వేస్తున్నాం. ఈ కార్యక్రమంలో ప్రత్యక్షంగా, వర్చువల్‌గా పాల్గొంటున్న ప్రతి ఒక్కరికి హృదయపూర్వకంగా అభినందనలు తెలియజేస్తున్నానన్నారు.

రెండు సోలార్ ప్రాజెక్టులు కూడా : ఇవికాక కడపలో 750 మెగావాట్ల సోలార్ ప్రాజెక్టు, అనంతపురంలో 100 మెగావాట్ల మరో సోలార్ ప్రాజెక్టు నిర్మాణానికి కూడా ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. కడప జిల్లా మైలవరం మండలంలో 1,000 మెగావాట్ల సోలార్ పార్కు అభివృద్ధికి కేంద్ర వునరుత్పాదక ఇంధన మంత్రిత్వ శాఖ (ఎంఎన్ఆర్ఈ) ఆమోదం తెలిపింది. ఇందులో 250 మెగావాట్లను 2020 ఫిబ్రవరి 8న ప్రారంభించారు. మిగిలిన 750 మెగావాట్లను సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ అఫ్ ఇండియా (ఎస్ఈసీఐ) ద్వారా అభివృద్ధి చేయనున్నారు. ఈ 750 మెగావాట్ల సోలార్ ప్రాజెక్టుకు రూ. 3 వేల కోట్లు పెట్టుబడి అవుతుందని అంచనా. ఏడాదిలో ఈ ప్రాజెక్టు నిర్మాణం పూర్తయి 1,500 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయి. ఈ ప్లాంట్ ఏటా 1,500 మిలియన్ యూనిట్ల సౌర విద్యుత్ను ఉత్పత్తి చేస్తుంది.

## ఉద్యమ ఘట్టాల నెలవు ఓరుగల్లు

● తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలకపాత్ర ● ఈ ప్రాంతంతో అనుబంధం మరవలేను ● మళ్లీ బిఆర్ఎస్‌ను గెలిపించండి ● ఆత్మ గౌరవాన్ని చాటండి ● ఇందిరమ్మ రాజ్యం బాగుంటే ఎన్టీఆర్ పార్టీ ఎందుకు పెట్టారు? ● ప్రజా ఆశీర్వాద సభలలో ముఖ్యమంత్రి కేసీఆర్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: భారత రాష్ట్ర సమితి పార్టీ తరవున పోటీ చేస్తున్న అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పిలువునిచ్చారు. ఎన్నికల ప్రచారం చివరి రోజు ఆయన వరంగల్ తూర్పు, వరంగల్ పశ్చిమ, గజ్వేల్ నియోజకవర్గాలకు సంబంధించి ప్రజా ఆశీర్వాద సభలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన తీవ్ర స్థాయిలో కాంగ్రెస్ పార్టీపై విరుచుకుపడ్డారు. తెలంగాణ ఉద్యమంలో కీలక ఘట్టాలకు వరంగల్ వేదికగా రినిలిచిందని ఆ సమయంలో అతిపెద్ద బహిరంగ సభ ఇక్కడే నిర్వహించామని బీఆర్ఎస్ అధినేత కేసిఆర్ తెలిపారు. వరంగల్ ఈస్ట్, వరంగల్ వెస్ట్ నియోజకవర్గాల, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కేసీఆర్ విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీపై తీవ్ర వ్యాఖ్యలు చేసిన ఆయన ఇందిరమ్మ రాజ్యం సరిగ్గా ఉంటే ఎన్టీఆర్ఎందుకు పార్టీ పెట్టారని ప్రశ్నించారు. తెలంగాణను అన్ని రకాలుగా గోస పెట్టింది కాంగ్రెస్సేనని విమర్శించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలన గత 50 ఏళ్ల కాంగ్రెస్ పాలనను బేరీజు వేసుకోవాలని వరంగల్ ప్రజలకు కేసీఆర్ సూచించారు. 24 గంటల ఉచిత కరెంటు గురించి కాంగ్రెస్ నేతలు విమర్శలు చేస్తున్నారని ఆయన అసహనం వ్యక్తం చేశారు. త్వరలోనే వరంగల్ టెక్స్టైల్ పార్కులో లక్ష మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. విద్య, వైద్య రంగాలలో అన్ని రకాలుగా అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నామని అన్నారు. రాష్ట్రంలోనే అతిపెద్ద రెండవ నగరం వరంగల్ అని, మళ్లీ అధికారంలోకి వస్తే మరింత అభివృద్ధి చేస్తామని మాటిచ్చారు. 24 అంతస్తుల కొత్త మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి హైదరాబాద్లో కూడా లేదని ఆయన పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో గెలిస్తే ఆటో రిక్షాల కార్మికులకు ఫిట్నెస్ సర్టిఫికెట్ పర్మిట్ టాక్స్ ను రద్దు చేస్తామని కెసిఆర్ వెల్లడించారు. తెలంగాణా రాష్ట్రాన్ని సాధించడం కోసమే బి ఆర్ ఎస్ పార్టీ వుట్టిందని పేర్కొన్న కెసిఆర్, తెలంగాణ ఇంటి పార్టీని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. దేశంలో తలసరి ఆదాయంలో తెలంగాణ నెంబర్ వన్ స్థానంలో ఉందని, ఎన్నికల తర్వాత పింఛన్లు ఐదువేల రూపాయలకు పెంచుతున్నట్టు కెసిఆర్ వెల్లడించారు. ఇందిరమ్మ రాజ్యం అంటే ఎమర్జెన్సీ అని, ఆ సమయంలో అన్నీ ఎన్కౌంటర్ లేనని కేసీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్ ను బొంద పెట్టాలని, బీఆర్ఎస్ కు పట్టం కట్టాలని ఆయన కోరారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ సమాజానికి ఎంతో ద్రోహం చేసిందని ఆరోపించారు.

### రేపు సీఎం జగన్ నంద్యాల,

## వైఎస్సార్ జిల్లాల పర్యటన



గుంటూరు, సూర్య ప్రధాన ప్రతినిధి : ఈనెల 30వ తేదీన ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి నంద్యాల, వైఎస్సార్ జిల్లాల్లో పర్యటించనున్నారు. నంద్యాల జిల్లాలో అవుకు రెండవ టన్నెల్‌ను జాతికి అంకితం చేయనున్న సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అనంతరం కడప పెద్ద దర్గా ప్రధాన ఉరుసు ఉత్సవాలలో పాల్గొంటారు. ఉదయం 10 గంటలకు తాడేపల్లి నివాసం నుంచి బయలుదేరి నంద్యాల జిల్లా అవుకు మండలం మెట్టుపల్లి చేరుకుంటారు. అక్కడి నుంచి అవుకు రెండవ టన్నెల్ సైట్‌కు చేరుకుని నీటిని విడుదల చేసి రెండవ టన్నెల్‌ను జాతికి అంకితం చేస్తారు. అక్కడ ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్ పరిశీలన అనంతరం పైలాన్‌ను ఆవిష్కరిస్తారు. అక్కడి నుంచి కడప చేరుకుని పెద్దదర్గా ప్రధాన ఉరుసు ఉత్సవాలలో పాల్గొంటారు. అనంతరం అక్కడి నుంచి బయలుదేరి సాయంత్రం తాడేపల్లి చేరుకుంటారు.

# మేం విశాఖకు రాలేం'



వెలగపూడి, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రభుత్వ శాఖల కార్యాలయాలను విశాఖకు తరలించేందుకు వైసీపీ సర్కార్ హడావుడి చేస్తుంటే అధికారులు కీలక సందేహాలు లేవనెత్తుతున్నారు. దీంతో విశాఖ కేంద్రంగా పాలన సాధ్యమేనా అనే సందేహాలు తొలుస్తున్నాయి. డిసెంబరు 8 నుంచి విశాఖ కేంద్రంగా.. పాలన సాధ్యమేనా? శాఖలన్నీ తరలిపోవడం ఖాయమేనా? అమరావతి నుంచి విశాఖకు మకాం మార్చేందుకు శాఖాధిపతులు సిద్ధమేనా? ప్రభుత్వం ప్లేస్ ఆఫ్ వర్క్ నోటిఫై చేయకుండా శాఖల్ని తరలించడం సాధ్యమేనా? కొందరు ఐఏఎస్లను ఇప్పుడీ సందేహాలు తొలుస్తున్నాయి. నేరుగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శినే కొందరు అధికారులు గట్టిగా ప్రశ్నించారని తెలుస్తోంది. అమరావతి నుంచి విశాఖకు శాఖల కార్యాలయాలను తరలించాలని వైసీపీ ప్రభుత్వం హడావుడి చేస్తుంటే అధికారులు కీలక సందేహాలు లేవెనెత్తుతున్నారు. ప్లేస్ ఆఫ్ వర్క్‌ను మార్చేందుకు సరైన ఉత్తర్వులు ఇవ్వకుండా విశాఖకు ఎలా వెళ్లగలమని కొందరు సీనియర్ ఐఏఎస్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డిని గట్టిగానే అడిగినట్టు తెలుస్తోంది. నిబంధనల ప్రకారం ప్రభుత్వానికి, ప్రభుత్వ శాఖలకు, ఉన్నతాధికారులకు, ఉద్యోగులు, సిబ్బందికి ప్లేస్ ఆఫ్ వర్క్ అనేది కీలకమైన అంశంగా ఉంటుందని, దీనిని ఎలా పడితే అలా వినియోగించుకోడానికి నిబంధనలు అంగీకరించవని అధికారులు స్పష్టం చేసినట్లు సమాచారం. ప్రభుత్వం ప్లేస్ ఆఫ్ వర్క్‌ను నోటిఫై చేయకుండా ప్రభుత్వ శాఖలను తరలించేస్తే తాము అక్కడికి రాబోమని కొందరు ఐఏఎస్లు సీఎస్కు తేల్చి చెప్పేసినట్టు తెలుస్తోంది.

## జనసేన జెండాలతో కళాకారుల ప్రదర్శన



తెలంగాణ ఎన్నికల్లో బీజేపీతో పొత్తు పెట్టుకున్న జనసేన పార్టీ జోరుగా ప్రచారం చేస్తోంది. జనసేన అధినేత పవన్ కల్యాణ్ కూడా అనేక నియోజకవర్గాల్లో ప్రచార కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కాగా, జనసేన జెండాలతో కళాకారులు చేపట్టిన ప్రదర్శన తాలూకు వీడియోను పవన్ కల్యాణ్ సోషల్ మీడియాలో పంచుకున్నారు. తీన్ మార్ డప్పులకు అనుగుణంగా కళాకారులు జెండాలను ఊపుతూ అలరించారు. ఈ ప్రదర్శన ఎంతో స్ఫూర్తిదాయకంగా ఉందని పేర్కొన్నారు. కళాకారుల ప్రదర్శనకు నా హృదయపూర్వక అభినందనలు తెలువుతున్నాను అంటూ వివరించారు.

# ఆక్వా రైతులను కోలుకోలేని దెబ్బతీసిన ప్రభుత్వం




● టీడీపీ అధికారంలోకి వచ్చాక ఆక్వా రంగాన్ని ఆదుకుంటాం ● జగన్ పాలనలో ఆక్వా హాలిడే ప్రకటించే దారుణ పరిస్థితులు ● టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ● కోనసీమ జిల్లా పేరూరు విడిది కేంద్రం నుంచి యువగళం 211వ రోజు పాదయాత్ర ప్రారంభం ● ఏడాదికి ఉచితంగా 3 గ్యాస్ సిలెండర్లు ● అధికారంలోకి వచ్చిన వెంటనే పన్నుల భారం తగ్గిస్తాం ● సామాన్యుడిపై పెను భారం మోపిన వైసీపీ సర్కార్ ● టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్

అమలావురం నుంచి 'సూర్య' ప్రత్యేక ప్రతినిధి : జగన్ పాలనలో ఆక్వా హాలిడే ప్రకటించే దారుణ పరిస్థితులు నెలకొన్నాయని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ అన్నారు. కోనసీమ జిల్లా పేరూరు విడిది కేంద్రం నుంచి యువగళం 211వ రోజు పాదయాత్రను ఆయన ప్రారంభించారు. అమలావురం, ముమ్మిడివరం నియోజకవర్గాలలో ఈ రోజు యాత్ర కొనసాగనుంది. ఇటీవల వైకాపాకు రాజీనామా చేసిన ఏలేశ్వరం, రౌతులవూడి ఎంపీపీలు లోకేశ్ సమక్షంలో టీడీపీలో చేరారు. అనంతరం ఆక్వారైతులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆక్వారైతులు, తమ ఆవేదనను లోకేశ్‌తో చెప్పుకొని వినతిపత్రం అందజేశారు. ఆక్వా రైతులను జగన్ ప్రభుత్వం కోలుకోలేని దెబ్బతీసింది. టీడీపీ అధికారంలోకి వచ్చాక ఆక్వా రంగాన్ని ఆదుకుంటాం. ఫీడ్, సీడ్, విద్యుత్ ధరలు తగ్గేలా చర్యలు చేపడతాం. గిట్టుబాటు ధరకు అవసరమైన చర్యలు తీసుకుంటామని లోకేశ్ హామీ ఇచ్చారు.

అమలావురంలో యువగళం పాదయాత్రకు జనం నీరాజనం పలుకుతున్నారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ని చూసేందుకు ప్రజలు భారీగా రోడ్లపైకి వచ్చారు. రోడ్డుకి ఇరువైపులా ఉన్న భవనాల పైకి ఎక్కి లోకేష్‌కి జనం అభివాదం చేస్తున్నారు. మహిళలు, యువత, వృద్ధులను కలుస్తూ వారి సమస్యలను నారా లోకేష్ తెలుసుకుంటున్నారు. విద్యుత్ ఛార్జీల బాదుడు తట్టుకోలేకపోతున్నామని లోకేష్ వద్ద మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యావసర సరుకుల ధరలు, గ్యాస్, ఇంటి పన్ను, చెత్త పన్ను అంటూ ప్రభుత్వం సామాన్యుడిపై పెను భారం మోపిందని నారా లోకేష్ పేర్కొన్నారు. పెరిగిన ఖర్చులతో బతకడం కష్టంగా మారిందన్నారు. టీడీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత మా పై భారం తగ్గించాలని లోకేష్‌ను మహిళలు కోరారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత ఏడాదికి మూడు గ్యాస్ సిలెండర్లు ఉచితంగా అందిస్తామని లోకేష్ తెలిపారు. జగన్ 9 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచేశారని, బిల్లు పట్టుకుంటే షాక్ కొడుతుందన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే పన్నుల భారం తగ్గిస్తామని నారా లోకేష్ హామీ ఇచ్చారు.

యువనేత లోకేష్ ను కలిసిన విభిన్న ప్రతిభావంతులు : అమలావురం ముమ్మడివరం గేటువద్ద విభిన్న ప్రతిభావంతుల సంఘం ప్రతినిధులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. మీరు అధికారంలోకి వచ్చాక వికలాంగుల పెన్షన్ ను రూ. 3వేలు నుండి రూ. 5వేలకు పెంచాలి. వుట్టుకతో రెండు కాళ్లు పనిచేయని వారికి పర్సంటేజ్ తో సంబంధం లేకుండా రూ. 6వేలు పెన్షన్ ఇవ్వాలి. ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో వెళ్లేందుకు ర్యాంవులు, విద్యుత్ సబ్సిడీ ఇచ్చి ఆదుకోవాలి. 2016 దివ్యాంగుల చట్టాన్ని అమలు చేయాలి. దివ్యాంగులకు పక్కాఇళ్లు, సబ్సిడీ లోన్లు మంజూరులో ప్రాధాన్యత ఇవ్వాలి. వివాహంతో సంబంధం లేకుండా 35ఏళ్లు దాటిన వికలాంగులకు ఏఏవై రేషన్ కార్డు ఇవ్వాలి. ప్రతియేటా వికలాంగుల బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చేయాలి. ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించాలి. వికలాంగుల రిజర్వేషన్ ను 5శాతానికి పెంచాలి. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ కల్పించాలి. చదువుతో సంబంధం లేకుండా మూడు చక్రాల మోటార్ వాహనాలు అందించాలి. మానసిక రుగ్మత కలిగిన వికలాంగులకు మండలస్థాయిలో మెరుగైన వైద్యం అందించాలని, నియోజకవర్గ పరిధిలో అర్హత కలిగిన వికలాంగులకు స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. నారా లోకేష్ స్పందిస్తూ జగన్మోహన్ రెడ్డి పాలనలో విభిన్న ప్రతిభావంతులను కూడా పూర్తిగా నిర్లక్ష్యం చేశారు. పర్సంటేజీల పేరుతో పెన్షన్లు కూడా తొలగించారు. దివ్యాంగులకు సబ్సిడీ లోన్లు నిలిపేసి ఆర్థికంగా దెబ్బతీశారన్నారు. దివ్యాంగులకు ట్రైసైకిళ్లు కూడా అందించలేని దిక్కుమాలిన ప్రభుత్వం అధికారంలో ఉండటం దురదృష్టకరం. టిడిపి అధికారంలోకి వచ్చాక దివ్యాంగులకు మూడు చక్రాల మోటార్ సైకిళ్లు, ట్రై సైకిళ్లు, పరికరాలు అందిస్తాం. సొంతిళ్లు లేని దివ్యాంగులకు ఇళ్ల స్థలాలు, ఇళ్లు కట్టించి ఇస్తాం. విభిన్న ప్రతిభావంతుల రిజర్వేషన్లు చేయడంతోపాటు వివాహ ప్రోత్సాహకాలను వునరుద్ధరిస్తాం. మానసిక విభిన్నప్రతిభావంతులకు వైద్య సదుపాయాలు ఏర్పాటు చేస్తామని, దివ్యాంగులకు ఆసక్తి ఉన్నరంగాల్లో స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పిస్తామని హామీ ఇచ్చారు.

సూర్య
17వ వసంతంలోకి...
www.suryaa.com

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com
బుధవారం | 29 నవంబర్ 2023 | హైదరాబాద్
సంపుటి 17 | సంచిక 38
| పేజీలు 10+12 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...



APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

## బీసీ ముఖ్యమంత్రిపై

# బిజెపి ప్రచారం

● బిజెపి అభ్యర్థుల గెలుపు కోసం జాతీయ నాయకుల ప్రచారం ● బిజెపి గ్రాఫ్ పెంచేందుకు ప్రయత్నం ● ప్రధాని మోడీ, బిజెపి జాతీయ అధ్యక్షుడు నడ్డా, కేంద్ర హెూమ్ మంత్రి అమిత్ షా, ● కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, దేశంలోని పలు బిజెపి పాలిత ముఖ్యమంత్రులు ప్రచారం ● మిత్రపక్ష అధినేత పవన్ కళ్యాణ్ ప్రచారం

భారతీయ జనతా పార్టీ ఎన్నికల ప్రచారాన్ని జాతీయ నేతలతో సహా మిత్రపక్షమైన జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తో సహా ప్రచారాన్ని నిర్వహించారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా భారతీయ జనతా పార్టీ అభ్యర్థులకు మద్దతుగా జాతీయ నాయకులు విస్తృత ప్రచారం చేశారు. భారతీయ జనతా పార్టీ తో పాటు జనసేన అభ్యర్థులను గెలిపించేందుకు సభలు సమావేశాలు రోడ్ షో లు బహిరంగ సభలు విలేకరుల సమావేశాలు ఏర్పాటు చేసి అభ్యర్థులు గెలుపు కోసం నిరంతరం శ్రమించారు. భారత ప్రధాని నరేంద్ర మోడీతో సహా బిజెపి జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా కేంద్ర మంత్రి రాజ్నాథ్ సింగ్ తో సహా మాజీ కేంద్రమంత్రి ప్రకాష్ జవడేకర్ లు ప్రచారంలో పాల్గొన్నారు.



6 లో

## ఉద్యమ ఘట్టాల

# నెలవు ఓరుగల్లు

● తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలకపాత్ర ● ఈ ప్రాంతంతో అనుబంధం మరవలేను ● మళ్లీ బిఆర్ఎస్‌ను గెలిపించండి ● ఆత్మ గౌరవాన్ని చాటండి ● ఇందిరమ్మ రాజ్యం బాగుంటే ఎన్టీఆర్ పార్టీ ఎందుకు పెట్టారు ? ● ప్రజా ఆశీర్వాద సభలలో కేసీఆర్

భారత రాష్ట్ర సమితి పార్టీ తరఫున పోటీ చేస్తున్న అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారం చివరి రోజు ఆయన వరంగల్ తూర్పు, వరంగల్ పశ్చిమ, గజ్వేల్ నియోజకవర్గాలకు సంబంధించి ప్రజా ఆశీర్వాద సభలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన తీవ్ర స్థాయిలో కాంగ్రెస్ పార్టీపై విరుచుకుపడ్డారు. తెలంగాణ ఉద్యమంలో కీలక ఘట్టాలకు వరంగల్ వేదికగా రినిలిచిందని ఆ సమయంలో అతిపెద్ద బహిరంగ సభ ఇక్కడే నిర్వహించామని బీఆర్ఎస్ అధినేత కేసిఆర్ తెలిపారు.






2 లో

## ఆక్వా రైతులను

# ఆదుకుంటాం

● టీడీపీ అధికారంలోకి వచ్చాక ఆక్వా రంగాన్ని ఆదుకుంటాం ● జగన్ పాలనలో ఆక్వా హాలిడే ప్రకటించే దారుణ పరిస్థితులు ● కోనసీమ జిల్లా పేరూరు విడిది కేంద్రం నుంచి యువగళం 211వ రోజు పాదయాత్ర ప్రారంభం ● ఏడాదికి ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు ● టీడీపీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్

జగన్ పాలనలో ఆక్వా హాలిడే ప్రకటించే దారుణ పరిస్థితులు నెలకొన్నాయని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ అన్నారు. కోనసీమ జిల్లా పేరూరు విడిది కేంద్రం నుంచి యువగళం 211వ రోజు పాదయాత్రను ఆయన ప్రారంభించారు. అమలాపురం, ముమ్మిడివరం నియోజకవర్గాలలో ఈ రోజు యాత్ర కొనసాగనుంది.



2 లో

## లాభాల్లో ముగిసిన

# స్టాక్ మార్కెట్లు



5 లో

● అదరగొట్టిన అదానీ స్టాక్స్
● సెన్సెక్స్ 204 పాయింట్లు లాభం
● నిఫ్టీ 95 పాయింట్లు వృద్ధి

మంగళవారం ఉదయం స్వల్ప లాభాలతో మొదలైన దేశీయ స్టాక్ మార్కెట్లు సమయం గడిచేకొద్ది లాభాల బాట పట్టాయి. అదానీ గ్రూప్ షేర్ల విజృంభణతో సూచీలు సూపర్ ర్యాలీని కొనసాగించాయి. మార్కెట్లు ముగిసే సమయంలో బెంచ్ మార్క్ సూచీ సెన్సెక్స్ 204 పాయింట్ల, మరొక కీలక సూచీ నిఫ్టీ 95 పాయింట్ల లాభంలో నిలిచాయి.

కమలం పువ్వు గుర్తుపై
ఓటేద్దాం...
బిజెపిని గెలిపించుకుందాం...
తెలంగాణను రక్షించుకుందాం...

ఒక్క అవకాశం బిజెపికి ఇవ్వండి.
తెలంగాణ అభివృద్ధి బిజెపితోనే సాధ్యం.

తెలంగాణ పిలుపు...
బిజెపి గెలుపు...



మోదీ గ్యారెంటీ – బిజెపి భరోసా

● వడ్లపై కనీస మద్దతు ధరకు రూ.1000 బోనస్‌తో కౌలు రైతులతో సహా రైతులందరికీ ప్రతి ఎకరానికి ఏటా అదనంగా రూ.50,000 లబ్ధి
రైతు చేతికి అధిక ఆదాయం
● రైతులందరికీ ఉచితంగా పంట బీమా
ప్రకృతి విపత్తులో పంట నష్టపోయిన రైతులకు పరిహారం
● విత్తనాలు, ఎరువుల కోసం కౌలు రైతులు సహా రైతులందరికీ రూ.2500 పెట్టుబడి సాయం
పంట పెట్టుబడి భారం నుంచి రైతులకు ఊరట
● అందరికీ ఉచిత నాణ్యమైన విద్య, వైద్యం
పేదల ఆరోగ్యానికి భరోసా, విద్యాభివృద్ధికి దోహదం
● అన్ని కుటుంబాలకు రూ.10లక్షల వైద్య బీమా
పేదల చెంతకు నాణ్యమైన వైద్యం
● డిగ్రీ విద్యార్థినులకు ఉచిత ల్యాప్‌టాప్‌లు
మహిళల ఉన్నత విద్యకు దోహదం
● రాజ్యాంగ విరుద్ధ రిజర్వేషన్లు రద్దు
సంతుష్టీకరణకు చెక్, అవసరార్థులకే రిజర్వేషన్ ఫలాలు
● పెట్రోల్, డీజిల్ లీటర్‌పై రూ.15 తగ్గింపు
ప్రత్యక్షంగా మధ్యతరగతికి ఇంధన ఖర్చు ఆదా, తగ్గనున్న రవాణా వ్యయం
● గ్రూప్-1, గ్రూప్-2 సహా అన్ని ప్రభుత్వ ఉద్యోగాలు 6 నెలల్లో పారదర్శకంగా నియామకం
నియామకాలతో నెరవేరనున్న నిరుద్యోగుల ఆకాంక్షలు
● ఉజ్వల లబ్ధిదారులకు ఏడాదికి 4 గ్యాస్ సిలిండర్లు ఉచితం
పేదలకు తగ్గనున్న వంటింటి ఖర్చు
● స్వయం సహాయక బృందాల మహిళలకు 1% నామమాత్రపు వడ్డీకి రుణాలు
మహిళల స్వయం ఉపాధికి ఊతం
● తెలంగాణకు తొలి బీసీ సీఎం
బీసీల ఆకాంక్షలు సాకారం
● పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు, గ్రామీణ పేదలకు ఇండ్ల పట్టాలు
పేదల సొంతింటి కల సాకారం, ఆత్మగౌరవంతో జీవనం
● కాలనీలను వరద నీరు ముంచెత్తకుండా GHMC పరిధిలో డ్రైనేజీ వ్యవస్థ పూర్తి ప్రక్షాళన
లోతట్టు ప్రాంతాలకు వరద ముప్పు నుంచి విముక్తి



బిజెపి జెండా... సకల జనులకు అండ...

సూర్య
హైదరాబాద్
బుధవారం
29 నవంబర్ 2023



# సంపాదకీయం

editpage@suryaa.com

మన జాతిపిత మహాత్మా గాంధీ చెప్పినట్లు స్త్రీలు ఏ రోజు అయితే అర్ధరాత్రి ఒంటరిగా తిరగగలరో ఆరోజే భారతదేశానికి నిజమైన స్వాతంత్రం వచ్చినట్లు భావించాలని ఏ విధంగా అన్నారో! అదే మాదిరిగా ఎటువంటి అధికారికంగా అయినా, అనధికారికంగా అయినా పురుషుని జోక్యంతో కూడిన పెత్తనం లేకుండా ఎప్పుడైతే మహిళలు అధికార పీఠాన్ని అధిరోహించి స్వయంగా శాసనాలను, చట్టాలను చేయగలుగుతారో అప్పుడు మాత్రమే నిజమైన స్త్రీ సాధికారత సాధించినట్లని మన మహిళా లోకం భావించాలని ఇప్పుడు సంబరాలు చేసుకుంటున్న మహిళ తల్లులకు చెప్పి వారిని ఎలా నిరుత్సాహపరచను. కానీ ఆ మహిళా తల్లులకు తెలుసు ఇది నిరుత్సాహ మాటలు కావని, సాధికారత సాధించేందుకు చేస్తున్న ప్రయత్నాలలోని లోపాలను సరి చేసుకుంటూ భావితరాల మహిళా మణులకు సంపూర్ణ రాజ్యాధికారాన్ని సాధించి పెట్టేందుకు ప్రస్తుతం జరుగుతున్న కృషి ఇదని. ఎంత దూరం నడవాలన్నా మొదటి అడుగుతోనే ప్రారంభం అవుతుంది. అలానే రాబోవు రోజుల్లో ఎన్నో విజయాలు

## మద్యం మహమ్మారిని అరికట్టాలిందే

సాధించాలన్న ఇప్పుడు ఈ విజయం తోనే ముందుకు వెళ్లాలని అంటారు. మహిళల సాధికారత కోసం ఆరోజు సభలో ఉన్న పార్టీ నాయకుల సూచనలతో వారి సభ్యులు ఎంత బాధ్యతగా ఉన్నారో మహిళా బిల్లుకు పడిన ఓట్లను బట్టి అర్థమవుతుంది. నిజంగానే మన దేశంలో ఉన్న మహిళలకు ప్రతి పౌరుడు వచ్చి తన మద్దతు తెలుపుతున్నంత సంబరంగా అనిపిస్తున్నట్లుగా సభలో పాల్గొన్న మహిళల చిరునవ్వును బట్టి తెలుస్తుందనే అభిప్రాయం కలుగుతుంది. మరైతే స్వాతంత్రం వచ్చి 76 సంవత్సరాలు గడుస్తున్న ప్పటికీ ఇంతవరకు స్త్రీలకు సాధికారత రాలేదంటే నిజంగా ఇది ఎవరి తప్పిదం. అన్నిసార్లు మహిళా బిల్లులను తీసుకురావడానికి ఎంత మంది ప్రయత్నించారు ? ప్రయత్నించి ఉంటే అది ఎందుకు కార్యరూపం దాల్చలేదు ? మరి ఇన్నిసార్లు వీటిని అడ్డుకున్నది ఎవరు ? అంటే మహిళామణులు బయటకు రాకూడదా! అంటే అవుననే చెప్పే పరిస్థితి కల్పిస్తున్నారేమో! ఇన్నిసార్లు బిల్లును పాస్ అవ్వకుండా, అమలులో రాకుండా ఉన్న విధానాన్ని బట్టి. దీనిని బట్టి మహిళా మణులలో ఇంకా మేల్కొలుపు రాలేదని అభిప్రాయం పడాల్సి వస్తుంది. 1996లో ప్రధానమంత్రి దేవ గౌడ ప్రభుత్వం మహిళా బిల్లు కోసం రాజ్యాంగ 81 వ సవరణ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టారు. లోక్ సభలోను, రాజ్యసభలోను 33% సీట్లను మహిళలకు కేటాయించాలని ఈ బిల్లు ప్రతిపాదించింది. ఇది సంతోషించదగ్గ విషయం. అయినప్పటికీ ఈ బిల్లు ఇప్పటివరకు ఏమైందో అర్థం కాని పరిస్థితి. ఇచ్చేది వీరే దానికి అడ్డుపడేది కూడా వారేనా మరి అలాంటి సమయంలో స్త్రీ గొంతుక దేశ ప్రజలకు వినిపించి మిగిలిన స్త్రీ లోకానికి తట్టి లేపాలి కదా! అలా ఎందుకు జరగటం లేదు. దీనిని బట్టి ఇంకా పురుషాధికారాన్ని ఓటు వేస్తున్నారనే అభిప్రాయం కలుగుతుంది కదా!

బహుశా అప్పటికి స్త్రీలోకం మేలుకోలేదేమో! ఇంకోసారి గమనిస్తే సౌమ్యుడు, అవినీతి రహితుడనే పేరున్న మన్మోహన్ సింగ్ ప్రభుత్వం 2010లో మహిళా బిల్లు కోసం రాజ్యాంగ 108 వ సవరణ బిల్లును ప్రవేశపెట్టారు. ఇది రాజ్యసభలో ముక్కుతూ, మొలుగుతూ బయటపడింది. ఆ తర్వాత ఈ బిల్లు జీవం పోసుకోవడానికి ఎందుకు ముందుకు కదలలేదు. ఇది ఎలా కనుమరుగైంది కొన్ని కారణాలతో అంతు చిక్కని విషయం. అంటే ఈ సమయంలో కూడా స్త్రీ లోకం ఇంకా నిద్రలోనే ఉన్నదని అనిపిస్తుంది.

మరో విషయంలో దృష్టి సారిస్తే 73,74 రాజ్యాంగ సవరణల మూలంగా పంచాయితీలు మరియు స్థానిక సంస్థలలో 33 శాతం మహిళలకు రిజర్వుడు చేయడం అనేది గొప్ప విషయంగా పరిగణించాలి. అయితే మహిళలోకం సంబరపడే విషయం ఏమనగా భారత దేశంలో కొన్ని రాష్ట్రాలతో బాటుగా ఆంధ్రప్రదేశ్ లో కూడా మహిళలకు స్థానిక సంస్థలలో పెద్దపీట వేసి ప్రోత్సాహం అందించటం. అనగా రాజ్యాంగ సవరణ బిల్లు లతో పని లేకుండానే 50% సీట్లను అందించగలుగుంది. మన రాష్ట్రం తో పాటుగా మరికొన్ని రాష్ట్రాలు ఇదే బాటలో నడుస్తున్నవి. దేశవ్యాప్తంగా కొన్నిచోట్ల మనం గమనిస్తే స్త్రీ సాధికారతకు పురుషాధి కారం అడ్డంకులు సృష్టిస్తుంటే, మరికొన్ని చోట్ల కొంతమంది అమాయకపు మహిళలు వారికి తెలియకుండానే స్త్రీ సారధ్యానికి ఇబ్బంది సృష్టిస్తున్నారేమో అనే అభిప్రాయం కొన్ని పరిస్థితులను చూస్తే అనిపించక మానదు. కొన్ని రిజర్వుడు స్థానాల్లో మహిళలకు కేటాయించిన స్థానం నుండి ఓట్ల ద్వారా గెలిచిన మహిళలు పీఠం అధిరోహించకుండా మరియు సారధ్యం చేయకుండా వారి స్థానంలో పురుషులను ఉంచి వారిచే రూలింగ్ చేయిస్తున్నారు. ఇది యావత్ మహిళా లోకానికి మరియు మహిళా సాధికారత కోసం కష్టపడుతున్న స్త్రీలకు, స్త్రీ అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న ప్రభుత్వాలకు ఇలాంటి సంఘటనలు గొడ్డలి పెట్టు వంటిది. అంతేకాకుండా భావితరాల స్త్రీలకు ఇలాంటి సంఘటనలు తప్పుడు సంకేతాలను ఇస్తుందేమో! అనే అభిప్రాయం కలుగుతుంది. సమర్థవంతంగా అధికారం చేతబట్టి రూలింగ్ చేయగల మహిళలకు సైతం అ గౌరవంగా అబలా అనే ముద్ర వేయించే పరిస్థితి తెస్తున్నారు ఈ అధికార బదలాయింపు మహిళలు. ఓ రైతన్న పండించిన ధాన్యం వెనుక కష్టం ఎంత ఉంటుందో, ఆ ధాన్యం చేతికి అంది అన్నంగా మారి, తీరా నోటికి చేరే సమయంలో మట్టి పాలవడం ఎంత బాధాకరమో! అదే మాదిరి స్త్రీలకు అధికారం రావడానికి దాని వెనుక ప్రభుత్వం పడిన కష్టాన్ని మరియు ఆశయాలు కలిగిన మహిళల అభిమతాన్ని కొంతమంది మహిళలు ఎలక్షన్లో ఓట్లు వేయించుకొని గెలుపొంది ఆ అధికారాన్ని వంశపారంపర్య ఆస్తిలా భావించి పురుషులకు అధికారాన్ని బదిలాయింపు చేయడం అనేది తమ ప్రభుత్వం యొక్క కృషిని, కష్టాన్ని మరియు యావత్ భారతదేశం లోని ఆశయాలు కలిగిన మహిళల యొక్క అభిమతాన్ని మట్టి పాలు చేసినట్లు అనిపిస్తుంది.

# ఏపీపై తెలంగాణ హైవోల్టేజ్ పొలిటికల్ హైప్ షురూ

● ఫేక్ - డీప్ ఫేక్ లతో హెూరెత్తుతున్న తెలంగాణ ప్రచారం ● మీడియా, సోషల్ మీడియాల్లో అత్యంత ఖరీదైన ప్రచారం ● ర్యాలీలు, హంగామా కోసం ఊహించనంత ఖర్చు ● బిఆర్ఎస్ గెలవటం ఏపి సిఎంకి అత్యంత అవసరం ● కాంగ్రెస్ ర్యాలీలలో టిడిపి, వైఎస్సార్టిపి జెండాల రెపరెపలు

బి వెంకటరమణ
9440740015



తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు ఎప్పుడూ ఊహించనంత హైవోల్టేజ్ పొలిటికల్ హైప్ క్రియేట్ చేస్తున్నాయి. ఈ సారి మూడు ప్రధాన పార్టీలు తలపడు తున్నాయి. రెండు జాతీయ పార్టీలతో బీఆర్ఎస్ హోరాహోరీ తలపడుతుంది. ఎవరు ముందున్నారు.. ఎవరు వెనుకబడ్డారన్న సంగతి పక్కన పెడితే.. చివరి బాల్ వరకూ విజయం కోసం ప్రయత్నించడమే కీలకం. ఆ దిశగా రాజకీయ పార్టీలు ఎక్కడా తగ్గడం లేదు. పూర్తి స్థాయిలో తమ ఎఫర్ట్స్ పెడుతున్నాయి. ఎప్పటికప్పుడు ప్రత్యర్థి రాజకీయ పార్టీలకు కౌంటర్ ఇవ్వడానికి తగ్గడం లేదు. అదే సమయంలో ఎలక్షనీరింగ్ విషయంలోనూ తమ సత్తా చూపిస్తున్నాయి. ఇప్పుడు ఎలక్షనీరింగ్ అంటే.. డబ్బులు ఖర్చు పెట్టడమే.

తెలంగాణ రాజకీయాల్లో చివరి క్షణాల్లో మార్పులు తీసుకు రావడానికి రాజకీయ పార్టీలు చేయని ప్రయత్నాలు అంటూ లేవు. ఎంత తీవ్రంగా రాజకీయ పార్టీలు ప్రయత్నిస్తున్నాయనేది రైతు బంధు అంశంతోనే అర్థం చేసుకోవచ్చు. హరీష్ రావు వ్యాఖ్యల కారణంగా రైతు బంధు పంపిణీకి ఇచ్చిన అనుమతిని రద్దు చేస్తూ ఈసీ నిర్ణయం తీసుకుంది. కానీ అసలు విషయం కంటే.. కాంగ్రెస్ పార్టీ అడ్డుకుందనే ప్రచారం బీఆర్ఎస్ నేతలు విస్తృతంగా చేశారు. రేవంత్ రెడ్డి రాసినట్లుగా ఉన్న ఓ లెటర్, కొన్ని మీడియా సంస్థల క్లిప్పింగ్తో విస్తృతంగా బీఆర్ఎస్ సోషల్ మీడియా ప్రచారం చేసింది. దీంతో రేవంత్ రెడ్డి ఫేక్ ప్రచారాలు చేస్తున్నారని మండిపడాల్సి వచ్చింది. అయితే ఇక్కడ వాటిని నమ్మేవారు కూడా ఉంటారు బీఆర్ఎస్కు కావాల్సింది అదే. ఒక్క బీఆర్ఎస్ పార్టీకే కాదు.. ఏ పార్టీది అయినా అదే వ్యూహం. తప్పా ఒప్పా అన్నది కాదు. ప్రజల్ని నమ్మించగలిగి.. ఓటర్లను తమ వైపు తిప్పుకోవడమో.. లేదా.. ప్రత్యర్థి పార్టీకి వ్యతిరేకం చేయడమో కీలకంగా భావిస్తున్నారు. అందు కోసం.. తప్పొప్పులు అనే పారామీటర్స్ పెట్టుకోకుండా రాజకీయం చేస్తున్నారు.

ఒకప్పుడు ఎన్నికల ప్రచారం అంటే.. పాంప్లెట్లు, గోడలపై పోస్టర్లు ఆ తర్వాత పత్రికల్లో ప్రకటనలు. వాటికే ఖర్చు తడిసి మోపెడవుతుంది. కానీ ఇప్పుడు కొత్త కొత్త ప్రచార పద్ధతులు అందుబాటులోకి వచ్చాయి. అందులో మొదటిది డిజిటల్ ప్రచారం. యూట్యూబ్ , వెబ్ సైట్స్, యాప్స్ ఏది ఓపెన్ చేసినా తెలంగాణ పార్టీల ప్రకటనలే కనిపిస్తున్నాయి. సోషల్ మీడియా ప్రచారానికి ఇప్పటి వరకూ బీఆర్ఎస్ పార్టీ కనీసం పది కోట్ల వరకూ ఖర్చు పెట్టి ఉంటుందని అంచనా. కాంగ్రెస్ పార్టీ కూడా ఏ మాత్రం తగ్గలేదు. బీఆర్ఎస్ అంత కాకపోయినా దాదావుగా ఎనిమిది కోట్లు ఖర్చుపెట్టి ఉంటాయని చెబుతున్నారు. యూట్యూబ్ యాడ్స్, వెబ్ సైట్ ప్రకటనలు ఇలా డిజిటల్ ప్రచారం కోసం పెద్ద ఎత్తున రాజకీయ పార్టీలు ఖర్చు పెట్టాయి. ఇక పత్రికా ప్రకటనల గురించి చెప్పాల్సిన పని లేదు. ప్రతి రాజకీయ పార్టీ ఫుల్ పేజీ ప్రకటనలు ఇస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీకి మేలు కలిగేలా కొత్తగా కర్ణాటక ప్రభుత్వం కూడా తెలంగాణలో ప్రకటనలు ఇచ్చింది. కానీ ఎక్కడా కాంగ్రెస్ ప్రస్తావన లేకుండా జాగ్రత్త పడింది. తమ రాష్ట్రంలో అన్ని హామీలు అమలు చేస్తున్నామని చెప్పడమే ఉద్దేశం. ఈ ప్రకటనల ఖర్చు ఏ స్థాయిలో ఉంటుందో చెప్పడం కష్టం. పోలింగ్ వరకూ పత్రికల్లో ప్రకటనలు ఇచ్చుకునే అవకాశం ఉంది. అప్పటి వరకూ ఖర్చు పెడుతూనే ఉంటారు. ఇక బరిలో ఉన్నరాజకీయ పార్టీ అభ్యర్థి తాను గట్టిగా నిలబడ్డానని చెప్పుకోవాలని.. నిరూపించుకోవాని అనుకుంటే.. ఊహించనంత హంగామా చేయాలి. ర్యాలీలతో హోరెత్తించారు. సభలు.. సమావేశాలు పెట్టాలి. ఇలాంటి వాటికి అయ్యే ఖర్చు గురించి అంచనా వేయడం కష్టమే. ప్రధాన నేతలకు కొంత మంది అనుచరులు ఉన్నప్పటికీ.. ఎక్కువ మందిని రోజుకూలీ ఇచ్చి తెచ్చుకోవాల్సిందే. ప్రచారంలో జెండాలు పట్టుకుని తిరిగే వారందా దాదావుగా రోజు కూలీలే. ఆ పార్టీ ఈ పార్టీ అనే తేడా లేదు. అన్ని పార్టీలు ఇష్టం వచ్చినట్లుగా ఖర్చు పెట్టేసుకుంటున్నాయి. ఎందుకంటే.. డూ ఆర్ డై ఎలక్షన్ లాగామారిపోయింది. ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్ష్యుడు రేవంత్ రెడ్డి చంద్రబాబు కి ఒకప్పుడు ప్రియ శిష్యుడు కావడంతో టీడీపీ మద్దతుదారులతో ఎక్కువ శాతం కాంగ్రెస్ పార్టీ వైవు మొగ్గుచూవుతున్నారని పొలిటికల్ సర్కిల్స్ లో టాక్ నడుస్తోంది. బిఆర్ఎస్ పార్టీ జగన్ కు అనుకూలంగా పనిచేస్తుంది అని రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు బలంగా విశ్వసించడం దీనికి మరో కారణం. అలాగే కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచార సభలలో కాంగ్రెస్ పార్టీ జెండాలకూ తోడు టీడీపీ జెండాలు కూడా రెపరెపలాడడం ఈ ప్రచారానికి మరికొంత బలాన్ని చేకూరుస్తుంది. తెలంగాణలో చెల్లి షర్మిల పెట్టిన వైస్సార్ టీపీ జెండా, ఏపీలో జగనన్న వైసీపీ జెండాలతో అదే కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన ఎన్నికల బైక్ ర్యాలీలో పాల్గొన్న దృశ్యాలు ఇప్పుడు సోషల్ మీడియాలో దర్శనమిచ్చాయి అసలే బాబు అరెస్టుతో జగన్ ప్రభుత్వం పైన వ్యతిరేకంగా ఉన్న ఉన్న సెటిలర్స్ కు బిఆర్ఎస్ వైసీపీ మధ్య ఉన్న అక్రమ సంబంధం ఏమిటో సంగతి సెటిలర్స్ చూసుకుంటారులే అంటున్నారు టీడీపీ శ్రేణులు.

తెలంగాణలో రాజకీయం రాజకీయంలా సాగుతోంది. దాడులు, దౌర్జన్యాలు, ఓటర్లజాబితాలో అవకతవకలు వంటి వివాదాలు లేవు. అయినా రాజకీయం హై వోల్టేజ్ పద్దతిలో సాగుతోంది. అదే ఏపీలో ఎన్నికలు ఎలా జరుగుతా యన్నది మాత్రం ఊహించడం కష్టం. ఎందుకంటే అక్కడ ఉన్న పరిస్థితుల్ని చూస్తే దాడులు, దౌర్జన్యాలు చాలా కామన్. తెలంగాణ శాసనసభ ఎన్నికలను చూస్తున్నప్పుడు, రేవు ఆంధ్ర శాసనసభ, లోక్సభ ఎన్నికలు ఏవిధంగా జరుగుతాయో అనిపించక మానదు. జరుగబోయేది కురుక్షేత్ర మహా సంగ్రామమే అని జగన్మోహన్ రెడ్డి స్వయంగా డిక్లేర్ చేశారు. అది నిజం కూడా. నాలుగున్నరేళ్ళుగా టిడిపి, జనసేనలను వైసిపి ప్రభుత్వం వేధిస్తున్నందుకు వారు ఇంతకింతా ప్రతీకారం తీర్చుకొంటామని శపధాలు చేస్తున్నారు. కనుక ఈ ఎన్నికలలో వైసిపి గెలవకపోతే జగన్మోహన్ రెడ్డితో సహా ఆ పార్టీ నేతల జీవితాలు దుర్భరంగా మారిపోతాయి.ఈ ఎన్నికలలో టిడిపి, జనసేనలు గెలవలేకపోతే మరో ఐదేళ్ళ వరకు వైసీపిని తట్టుకొని మనుగడ సాగించడం కష్టం. కనుక వాటికీ రాబోయే ఎన్నికలు జీవన్మరణ సమస్య వంటివే అని చెప్పొచ్చు. ఏపీలో కాంగ్రెస్, బీజేపీలు బలహీనంగా ఉండటం జగన్ అదృ ష్టమే అనుకోవాలి. ఒకవేళ అవి కూడా బలంగా ఉండి ఉంటే జగన్మోహన్ రెడ్డి అప్పుడు టిడిపి, జనసేనలతో పాటు వాటితో కూడా పోరాడవలసి వచ్చేది. అప్పుడు ఆయన చెప్పుకొంటున్న తోడేళ్ళ గుంపు ఇంకా పెద్దదయ్యేది. తెలంగాణలో తాజా రాజకీయ సమీకరణాలతో ఏపీలో సమీకరణాలు కూడా మారవచ్చు. తెలంగాణలో బీజేపీకి మద్దతుగా జనసేన ముందుకు వస్తే, కాంగ్రెస్కు మద్దతుగా టిడిపి వెనక్కు తగ్గింది. కాంగ్రెస్ పార్టీని టిడిపి, జనసేనలకు దూరంగా ఉంచేందుకైనా బీజేపీ వాటితో కలవవచ్చు. ఒకవేళ ఈ మూడూ కలిస్తే వాటిని ఎదుర్కోవడం వైసీపికి కష్టమవుతుంది.

ఇక పోలీసు వ్యవస్థ పనితీరుపై తీవ్ర విమర్శలు ఉన్నాయి. ఓటర్ల జాబితాలో అవకతవకలపై వస్తున్న ఆరోపణలు అన్నీ ఇన్నీ కావు. ఎలాగైనా రెండో సాగి గెలవాలని వైసీపీ.. అధికారం దక్కించుకోవాలని టీడీపీ, జనసేన కూటమి ప్రయత్నాలు చేస్తాయి. డూ అర్ డై అన్నట్లుగా తలపడతాయని చెప్పాల్సిన పనిలేదు. తెలంగాణలో ఉన్న పరిస్థితి రెండు, మూడింతలు ఎక్కువ ఉద్రిక్త పరిస్థితి.. అంతకు మించి ఖర్చులు కూడా ఉంటాయనడంతో సందేహం లేదు. ఒకవేళ టిడిపితో కలిసేందుకు బీజేపీ ఇష్టపడకపోతే కాంగ్రెస్ వచ్చి కలవవచ్చు లేదా పరోక్షంగా టిడిపికి సహకరించవచ్చు. అప్పుడు బీజేపీ వైసీపికి పరోక్షంగా సహకరించవచ్చు. కనుక జనసేనతో పాటు బీజేపీ వచ్చి టిడిపితో కలుస్తుందా లేక కాంగ్రెస్ వచ్చి కలుస్తుందా? అనేది డిసెంబర్ 3 తర్వాత తెలుస్తుంది.

తెలంగాణ ఎన్నికల ఫలితాలు ఆంధ్రా రాజకీయాలు, శాసనసభ, లోక్సభ ఎన్నికలపై కూడా తీవ్ర ప్రభావం చూపనున్నాయి. కేసీఆర్ మళ్ళీ ముఖ్యమంత్రి అయితే ఏపీలో జగన్ ముఖ్యమంత్రి అయ్యేందుకు అన్నివిదాల తోడ్పడటం ఖాయమే. కనుక బిఆర్ఎస్ గెలువు వైసీపికి చాలా అవసరమే. ఒకవేళ తెలంగాణలో బిఆర్ఎస్ గెలిస్తే, దాని చేతిలో ఓడిపోయిన బీజేపీ అప్పుడు ఏపీలో టిడిపి, జనసేనలతో పొత్తుకి సిద్దపడవచ్చు. కానీ బీజేపీతో పొత్తు ద్వారా టిడిపి, జనసేనలు ఆశిస్తున్న కేంద్ర సహకారం లభించకపోయినా, బీజేపీకి కూడా అవి సీట్లలో వాటా పంచి ఇవ్వాల్సి ఉంటుంది. కనుక ఆవిదంగా అవి నష్టపోయే అవకాశం ఉంటుంది. ఒకవేళ తెలంగాణలో కాంగ్రెస్ గెలిస్తే, టిడిపి, జనసేనలకు ప్రత్యక్షంగానో, పరోక్షంగానో సహకరిస్తుంది. కానీ వాటితో బీజేపీ చేరితే, కాంగ్రెస్ వాటికి దూరంగా ఉండిపోక తప్పదు. కనుక ఏపీలో బీజేపీ వైఖరి ఏమిటనేది చాలా కీలకం కానుంది.

అందుకే.. తెలంగాణ ఎన్నికల పరిస్థితిని చూస్తున్న వారికి.. ఏపీలో ఎన్నికలు ఎలా ఉంటాయోనన్న ఆసక్తి ఏర్పడుతోంది.

# ఉద్యమాల కీర్తి-దీక్షా దివస్ స్ఫూర్తి

● ఎగసిపడ్డ పోరు -కేసీఆర్ హెూరు ● పిడుగులు కురిపించిన తెలంగాణ ఉద్యమం ● పోరాడి గెలిచినం ● తిరిగి తెలంగాణను నిలుపుకున్న చరిత్ర లిఖితం ● కొట్టుకుపోయిన మూడు తరాల కాలం

రమేష్ హజారి
9390919090



స్వంతంగా తెలంగాణ వొక రాష్ట్రమైతే అందరోతిగె మందిల కలిసి తమ బతుకులను బాగుచేసుకోవచ్చని తెలంగాణ బిడ్డలు ఆరు దశాబ్దాల పాటు ఆశపడ్డరు. ఆశను సావనీయకుంట అలుపులేని పోరాటాలను నడిపించిన్రు. రాజ్యాంగబద్ధమైన వొక ప్రజాస్వామిక ఆకాంక్షను సాకారం చేసుకునేందుకు తరాలకు తరాలే, జీవితాలకు జీవితాలే త్యాగాలు చేయవలసి వచ్చింది.

రాచరిక పాలన నుంచి ప్రజాస్వామిక పాలన దిశగా పయనిస్తున్న దేశ స్వాతంత్ర్య తొలిదశలోనే స్వయం పాలనను చేపట్టవలసిన తెలంగాణకు 66 ఏండ్ల తర్వాత కేసీఆర్ నాయకత్వంలో స్వరాష్ట్రమయ్యే అవకాశం వచ్చింది. అట్లా నదుల నీల్లు కొట్టుకపోయినట్టు మూడు తరాల కాలం కొట్టుకపోయింది తెలంగాణ ప్రజా జీవితాల్లోంచి.

నిరాశా నిస్పృహలు అలుముకున్న 21 వ శతాబ్దం ప్రారంభంలో చీకట్లో చిరుదీపమై ఎడారిలో వొయాసిస్సై ఎండమావుల నడుమ వాన చినుకై కురిసింది కేసీఆర్ అనే భరోసా. తెలంగాణ ఎందుకు రాదో చూస్తనని జలదృ శ్యంలో మొదటి దీక్ష పట్టి అదే మొదలుగా పద్నాలుగేండ్లు వనవాసం పోయినట్టు ఉద్యమ జనవాసాన్ని కొనసాగించిండు. తన అలుపెరగని ఉద్యమ ప్రస్థానంలో భాగంగా తెలంగాణ ను ఐక్యం చేసిండు.

వచ్చిన తెలంగాణను 1956 లో మల్ల మంది రాష్ట్రంల కలిపి మన జీవితాలను వో అరవయేండ్లు ఆగమాగం చేసిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణ నిస్తనని నమ్మబలికి 2004 లో మరనోసారి ఇత్తేసి తెలంగాణతో పొత్తుగూడింది. అటు దేశంల ఇటు ఉమ్మడి రాష్ట్రంల అధికారంలకు వచ్చింది. అయినాకూడా ఇచ్చిన మాట నిలబెట్టుకుందానికి పానం దరియ్యలేదాపార్టీకి. ఎప్పటికప్పుడు బొలపరిచ్చుడు మాటలు చెప్పి తెలంగాణ జనాల ఆకాంక్షలతోని కాంగ్రెస్ పార్టీ ఆడుకున్నది. ఆశపెట్టుడు వాటిని తానే మల్ల సావగొట్టుడు. ఇస్తననుడు ఇయ్యకపోవుడు...ఇట్లా ఇరవయేండ్ల కోసారి అబద్దాలాడుకుంట అరవయేండ్ల సంది తెలంగాణ సమాజంతోని వోట్లేయించుకునుడు అక్కర తీరంగనే తప్పించుకునుడు. ఇట్లాంటి కాంగ్రెస్ ద్రోహపూరిత పరిస్థితుల్లో ప్రజలు కేసీఆర్ నాయకత్వంలో ఉద్యమ కెరటాలై ఎగిసిపడుతున్న సందర్భంలో ఉద్యమ రథసారథి మదిలో వో మెరువు మెరిసింది. ఇగ ఇట్లగాదు...కెసిఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో అనే రణ నినాదం పిడుగులా వినిపిస్తూ స్వరాష్ట్ర సాధన కోసం 2009 నవంబర్ 29 నాడు కేసీఆర్ ఆమరణ దీక్ష పట్టిండు.

యెట్లయితె గట్లాయని పట్టుబట్టి మొదలు పెట్టిన దీక్ష తెలంగాణను భూకంపం వచ్చినట్టు వురికించింది. కాంగ్రెస్ గుండెలను వణికించింది. యావత్ తెలంగాణ సమాజం తమ ఇండ్లు వొదిలిపెట్టి ఉద్యమ నినాదాలతో బజాట్లెకెక్కింద్రు. సబ్బండ వర్గాలు జెవసిలు పెట్టుకోని తమలో తాము ఐక్యమౌతూ అందరూ కలిసి సంఘటితమైంద్రు.ఉద్యమ సారథి కేసీఆర్ దీక్షకు మద్దతుగా యావత్ తెలంగాణ పిడికిలి బిగించింది. మేధావులు సామాన్యులు సర్వ వృత్తులు సకల జనులు ఎక్కడివాల్లక్కడ ఉద్యమ నిప్పురవ్వలయింద్రు. వారు పెట్టిన ఉద్యమ మంట తెలంగాణ ఎల్లున అంటుకుంది. పల్లె పట్నం తేడాలేకుండా పోరాట దివిటీలను ఎలిగించి తెలంగాణ జైత్రయాత్రను సాగించినయి. సమరానికి సై అంటూ ఊర్లకు, ఊర్లకు ఏకమైనయి. తెలంగాణ గటకుడికినట్టు కుత కుత ఉడికింది. ఎవ్వల్నీ మెసలనీయకుంట తనంతటతానే అష్టదిగ్బంధమై కేసీఆర్ కు అండగా నిలిచింది తెలంగాణ. కేసీఆర్ నాయకత్వంలో పిడుగులు కురిపించిన తెలంగాణ ఉద్యమానికి ఢిల్లీ పెద్దలు తలవంచక తప్పలేదు. డిసెంబరు 9న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇస్తున్నట్లుగా కేంద్రం ప్రకటన చేసింది. కేంద్రం నుంచి ప్రకటన వచ్చిన తర్వాతనే కేసీఆర్ తన 11 రోజుల తన దీక్షను తమ చేతుల మీదుగా తెలంగాణ సమాజం విరమింప చేసింది. అటు తర్వాత కృత్రిమ ఉద్యమాన్ని సృష్టించిన సమైక్యవాదులు ఎన్నో కుట్రలు చేసింద్రు. వారి కుయుక్తులేవీ కేసీఆర్ పట్టుదల పోరాట పటిమ ముందు దీక్షాదక్షత ముందు నిలబడలేకపోయాయి. చావునోట్లో తలపెట్టి, ప్రాణాలకు తెగించి కేసీఆర్ చేసిన పోరాటం చివరకు అంతిమ లక్ష్యాన్ని ముద్దాడి తెలంగాణ ప్రజల 60 ఏండ్ల స్వరాష్ట్ర కాంక్షను 2 జూన్ 2014 నాటికి సాకారం చేసింది. మహోజ్వలమై ప్రజారాసులను కదిలించిన దీక్షా దివస్ స్ఫూర్తిని నాటి మహోన్నత లక్ష్యాన్ని నేటి కీలక సందర్భంలో మనం స్మరించుకోవాల్సి ఉన్నది.

తెలంగాణది నిరంతర తన్లాట. వొక్కనాటితోని వొడిసిపోని వలపోత. తెలంగాణ వచ్చేదాక ఈ తన్లాట జనాలది అయితే....ఉద్యమ కాలంనుండి నేటిదాకా...ఆ తన్లాట కేసీఆర్ దయింది. నాడు తెలంగాణను బతికిచ్చుకుం దానికి తిరిగి పదిమందిల గెలిపచ్చుకుందానికి సిఎం కేసీఆర్ తన్లాట అక్షరాలల్ల చెప్పడానికి అందనిది. కుటుంబాన్ని సక్కదిద్దాలంటెనే అపసోపాలు పడుతున్ననేటి కాలంలో రాష్ట్ర సాధనకోసం పూనుకోవడం మామలూది కాదు. కొట్లాడే ఇంటోనితోని కాల్లు గుంజె బయటోనితోని తట్టుకోని నిలబడడం ఎంత కష్టం. వచ్చిన తెలంగాణను సదిరి కుదురుకున్న దాకా కాపాడడం ఇంకెంత కష్టం. అది కేసీఆర్ తోని తప్ప సామాన్యులతో అయ్యే పనికాదు. త్యాగాల వునాదుల మీద తెచ్చుకున్న తెలంగాణ ప్రగతి ప్రస్థానం పదేండ్లు నిండకముందే ఎంత గొప్పగా వెలుగులను విరజిమ్ముతున్నదంటే అల్లటప్పా వ్యవహారం కాదు. అది దీక్షాదక్షుడు, తెలంగాణ ఏకాత్మ కేసీఆర్ వల్లనే సాధ్య మైం ది. అటువంటి తెలంగాణ నేడు అనివార్యమైన ప్రజాస్వామిక పరిస్థితుల్లో మూడోసారి ఎన్నికలకు పోతూ.. నాలుగు బజాట్లకాడ నిలబడ్డది. మడమ తిప్పని సుదూర ప్రయాణంలో ఎన్నో మైలురాల్లు మూలమలువులు వస్తుంట యి. నాలుగే కాదు ఆరు బజార్లు అడ్డమొచ్చినా చేరుకోవాల్సిన గమ్యం స్పష్టం గా వుండాలి. అట్లా లక్ష్యం పట్ల స్పష్టత వున్న కార్యసాధకునికి తాను ప్రయాణించాల్సిన బాట పట్ల కూడా అంతే స్పష్టత వుంటది. ఇప్పుడు ఆ కార్యసాధకుడు తెలంగాణ వోటరు అని చెప్పక తప్పదు. తమ జీవితాలను తమ పిల్లల భవిష్యత్తును బాగు చేసుకోవాలనుకునే దార్శనికత, ఇగురం నేటి అవసరం. అట్లాంటి వాడు తమ దృష్టిని మల్లించే కుట్రలకు లొంగడు. తన ఆత్మ విశ్వాసాన్ని పెల్లగిచ్చే దుష్ట శక్తులకులొంగడు. తన ప్రస్థానంలో అడ్డమొచ్చే తప్పుదారి పట్టించే మరో దారిదిక్కు మల్లడు. ఎన్నికష్టాలొచ్చినా తాను ఎంచుకున్న దారిలోనే ముందుకు సాగుతూ ప్రగతి దిశగా ప్రస్థానాన్ని కొనసాగిస్తడు.నవంబర్ 30 ఎన్నికల రోజుకు వొక రోజు ముందు మన ముందుగాల దీక్షా దివస్ వస్తున్నది. అదే స్ఫూర్తితో మరోసారి దీక్షాదక్షులుగా మరో పోరాటానికి సిద్ధం కావాల్సిన అవసరం తెలంగాణ సమాజానికి ఉంది. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో కలలు నిజమయ్యే కాలాన కాంగ్రెస్ గాలానికి చిక్కుకుంటా తప్పుదారి మల్లించే చేతులను మనం పసిగట్టాల్సి వుంది. అట్లా జాగ్రత్తగా ప్రతి వొక్క తెలంగాణ బిడ్డ ముందడుగు వేయాల్సిన కష్టకాలం క్లిష్ట సమయమిది.. ఎన్నికల పేరుతో ఐదేండ్లకోపాలి మన గడ్డమీదికొచ్చి మనలను రెచ్చగొట్టి మనలో ద్వేషాన్ని నింపిపోతున్న పరాయి రాష్ట్రాల టూరిస్టుల పట్ల వాల్ల ఇక్కడి తొత్తుల పట్ల తెలంగాణ సమాజం అప్రమత్తంగా వుండాల్సి వున్న ది.అరవై ఏండ్ల సంది మంది మాటలు నమ్మి మల్ల మల్ల ఆగమైన తెలంగాణ ఇప్పుడిప్పుడే కేసీఆర్ బాటల నడుస్తూ వొక దరికిచేరుకుంటున్నది. కుదురు కుంటున్న తెలంగాణను మల్లోపాలి చెదరగొట్టాలని చూడబోతున్న ద్రోహులను తరిమికొట్టాల్సిన స్ఫూర్తిని మనం దీక్షా దివస్ నుండి అందుకోవాల్సి వున్నది.

తెలంగాణను బతికించిన నాటి కేసీఆర్ దీక్ష స్ఫూర్తితో నేడు తెలంగాణను గెలిపించేందుకు తెలంగాణ సమాజం తిరిగి పట్టుబట్టవలసివున్నది. నాడు తెలంగాణ కోసం ఉద్యమ రథసారథి తన ప్రాణత్యాగానికి సిద్ధపడ్డాడు కానీ నేడు.. మనం చిన్న చిన్న త్యాగాలు చేస్తే చాలు. మన ఓటు అనే ఆయుధాన్ని తెలంగాణ ప్రస్థాన పురోగమనానికి ఉపయోగిస్తే చాలు.పోరాడి గెలిచినం. తిరిగి తెలంగాణను నిలవుకున్నం. అందుకు కేసీఆర్ ప్రభుత్వాన్ని ఎన్నుకున్నం. కలిసి పదేండ్ల పాటు నడిచినం. ఈ కలిసి పనిచేసే క్రమంలో ఉత్పన్నమయ్యే చిన్నచిన్న మనస్పర్థలు, భావోద్వేగాలు, అపార్థాలు, అసంతృప్తులను మనసుమీదికి తెచ్చుకోవద్దు. అడిగిందియ్యలేదని మన కుటుంబంల వున్నట్టే అలుగుడు గులుగుడు వుంటయి. అయితే అవి మన తలరాతను ప్రభావితం చేయరాదు. కాసే చెట్టుకే రాల్లు అన్నట్టు.. ఏమి చేయనోనితో మనకు పంచాతే వుండదు..చేసేటోనితోనే వుంటది. ఘర్షణ ఐక్యత దిశగా సాగాలె. బంధం బలపడేదిక్కుపోవాలి తప్ప బలహీన పడేందుకు కాదు. మనం ఇప్పుడు మన బలాలను పంచుకునే సందర్భంలో వున్నాం మన భావోద్వేగ బలహీనతలను కాదు. మన స్వీయ మానసిక ధోరణులను దూరం పెట్టి రేపటి మన పిల్లల భవిష్యత్తు పట్ల సామాజిక తాత్విక చింతనతో ఉండాలి. స్థిత ప్రజ్ఞతతో కూడిన దార్శనికతతో అందరం ఎప్పటోలిగనే ముందుకు సాగాలి. 60 ఏళ్ల నుంచి కొనసాగుతున్న బిడ్డల ప్రాణ త్యాగాలు ఆ తర్వాత తెలంగాణ తేవడానికి కేసీఆర్ చేస్తున్న త్యాగాలు స్వరాష్ట్రంలో తెలంగాణను నిలబెట్టడానికి తాను పడుతున్న బాధలు.. మట్టి అంటకుండా ప్రగతి ప్రస్థానం లో మనలను ముందుకు నడిపిస్తున్న మొత్తం పరిణామ క్రమాన్ని శాంతమైన హృదయంతో స్మరించుకోవాలి అప్పుడే మనకు కెసిఆర్ విలువ తెలుస్తది. గతాన్ని తలుచుకొని తెలంగాణను మల్ల ఒకసారి గెలిపించుకోని మన జీవితంలో ఎదురైన కీలక మలువును దాటాల్సి ఉన్నది. నాడు తెలంగాణ ఉద్యమంపై సమైక్యవాదులు ఎన్ని కుట్రలు, కుతంత్రలు చేసినా కేసీఆర్ నాయకత్వాన్ని విశ్వసించిన తెలంగాణ సమాజం గతంలో జరిగిన ఎన్నో ఉప ఎన్నికల్లో, రెండు సాదారణ ఎన్నికల్లో ఓటు అనే ఆయుధంతో సరైత తీర్పునిచ్చి ఉద్యమాన్ని, ప్రగతిని మరింత ముందుకు తీసుకెల్లిన చారిత్రక సందర్భాలు ఎన్నో ఉన్నాయి. ఇప్పుడు అదే స్ఫూర్తిని చాటాలి. నాడు వోటు ఎట్లయితే ఆయుధంగా మారిందో ఆ ఆయుధాన్ని వుపయోగించాల్సిన చారిత్రక సందర్భం మరోసారి మన ముందు నిలిచింది. మన జీవితాలను బాగుచేసిన ఇంకా చేయగలిగే వొక వొక నాయకుడు కేసీఆర్. తనను మూడోసారి ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాల్సి వున్నది. తద్వారా తెలంగాణ తెచ్చిన పార్టీని నిలబెట్టిన ఆపార్టీ ప్రభుత్వానికే మల్లా పగ్గాలు అప్పజెప్పాలె. అభివృద్ధి అనే ఏనుగెల్లింది తోక చిక్కింది,. ఆయా రంగాల్లో మిగిలిన కొరవలను రాబోయే ఐదేండ్లలో పూర్తి చేసుకోని మన త్యాగాలకు వో అర్థం తెచ్చుకోవాలంటే దీక్షా దివస్ స్ఫూర్తితో కేసీఆర్ ను తిరిగి గెలిపించుకోవాలి. కేసీఆర్ నాయకత్వమే తెలంగాణకు శ్రీరామరక్ష. అందుకే 2009 నవంబర్ 29 దీక్షా దివస్ స్ఫూర్తిగా, ఈ నవంబర్ 30వ తేదీన కారు గుర్తుకు ఓటేసి అభివృద్ధి కొనసాగింపులో భాగస్వామ్యులమౌదాం.

# తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు 2023లో ప్రధాన పాత్ర పాటది

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు లో ప్రధాన పాత్ర పాటదేనని నిర్మొహమాటంగా అందరూ ఒప్పుకోవాల్సిన నగ్న సత్యం. ఏదైనా ఒక అంశంపై గంటల తరబడి ఉపన్యాసం ఇస్తే అర్థం కాని వారికి పాట రూపంలో చెప్తే సులభంగా అర్థం అవుతుంది. మన దేశానికి స్వాతంత్ర్య పోరాటం జరిగే సమయంలో, తెలం గాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో, ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక,కర్షక ఉద్యమాల లోనూ, పోరాటాలలోనూ పాట ప్రధానమైన పాత్ర పోషించింది.తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత పాటలు పాడే కళాకారులకు, పాటలు రాసే రచయితలకు, కవులకు మంచి అవకాశాలు వచ్చాయి. శాసనసభ సభ్యులుగా, శాసన మండలి సభ్యులుగా, తెలంగాణ భాష,సాంస్కృతిక శాఖ అధ్యక్షులు గా, తెలుగు విశ్వవిద్యాలయం ఉపకులపతి గా, ఇంకా అనేక అవకాశాలు వచ్చా యి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాటలు పాడే పేద,మధ్య తరగతి కళాకారు లకు 511 మంది కళాకారులకు సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ఎంపిక చేసి నెల నెలా వేతనాలు చెలాయిస్తున్నారు. కళాకారులకు రచయితలకు తెలంగాణ రాష్ట్ర శాసనసభకు ఎన్నికల సందర్భంగా మంచి అవకాశాలు లభిస్తున్నాయి. అధికార, ప్రతిపక్ష, స్వతంత్ర అభ్యర్థులు ప్రతి ఒక్కరూ ఇప్పుడు పాటలపై ఆధారపడి తమ ప్రచారాన్ని చేస్తున్నారు.అధికార పార్టీ ఏదైనా పాట కట్టి పాడితే ప్రతిపక్ష పార్టీలు దానికి పేరడీ గా విమర్శిస్తూ ప్రచారం చేస్తున్నారు.గతంలో వామపక్షాలు కార్మిక, కర్షక,మహిళ, విద్యార్థి,యువజన, ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలను ప్రతిబింబిస్తూ పాటలు పాడుతూ ఆటలు ఆడేవారు.కళాజాతరలు నిర్వహించేవారు.తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో పాట ఒక ఆయుధంగా ఉపయోకపడింది. సమైక్యాంధ్ర లో తెలంగాణ కు నీరు, నియామకాలు, నిధుల విషయంలో జరిగిన అన్యాయాన్ని కళ్ళకు కట్టినట్లు ఆడి, పాడి ప్రజలలో చైతన్యం తీసుకొని వచ్చారు.తెలంగాణ ధూం ధాం పేరిట ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో జరిగిన సమావేశాలలో,నిరసన కార్యక్రమాలలో పాట కు ప్రత్యేక స్థానం ఉంది.ఎలక్షన్ కమిషన్ గా టి.ఎన్. శేషన్ ఉన్నప్పుడు ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు బ్యానర్ లు కట్టరాదని, గోడలపై రాయడం గాని, వాల్ పోస్టర్స్ అతికించరదని,నియమ నిబంధనలను రూపొందించారు.

ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు ప్రజలకు తెలియడానికి,ప్రజల దగ్గరకు చేరుకొనుటకు 'పాటనే' ఆయుధంగా భావిస్తున్నారు.కళాకారులను,ఆటోలలో, వ్యాన్ లలో, ఓపెన్ టాప్ జీపులలో, పాదయాత్రల ద్వారా పాటలను పాడుతూ ప్రచారం పెద్ద యెత్తున నిర్వహిస్తున్నారు.ప్రజా సమస్యలపై, గెలిచిన తరువాత ఏమీ చేస్తారో తెలియజేస్తూ పాటలను పాడుతూ ఆటలను ఆడుతూ ప్రజలను ఆకర్షించడానికి ప్రయత్నిస్తున్నారు.గోసి, గొంగళి,డప్పు, గజ్జెలు కట్టుకొని నగరంలోనూ,పల్లెలలనూ, బస్తీ లలో పాటలు పాడుతూ ప్రచారాన్ని ఉధృ తంగా ప్రచారాన్ని చేస్తున్నారు.తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో పాట కు, పాటలను పాడే కళాకారులకు మంచి ఆదరణ లభిస్తోంది.పాట ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ప్రధానమైన ప్రచార అస్త్రంగా చెప్పవచ్చును

డాక్టర్. ఎస్. విజయ భాస్కర్., 9290826988

# భారీ లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**అదరగొట్టిన అదానీ స్టాక్స్**
**సెన్సెక్స్ 204 పాయింట్లు లాభం**
**నిఫ్టీ 95 పాయింట్లు వృద్ధి**

ముంబయి : మంగళవారం ఉదయం స్వల్ప లాభాలతో మొదలైన దేశీయ స్టాక్ మార్కెట్లు సమయం గడిచేకొద్ది లాభాల బాట పట్టాయి. అదానీ గ్రూప్ షేర్ల విజృంభణతో సూచీలు సూపర్ ర్యాలీని కొనసాగించాయి. మార్కెట్లు ముగిసే సమయంలో బెంచ్ మార్క్ సూచీ సెన్సెక్స్ 204 పాయింట్ల, మరొక కీలక సూచీ నిఫ్టీ 95 పాయింట్ల లాభంలో నిలిచాయి. ఇదే క్రమంలో నిఫ్టీ బ్యాంక్ సూచీ 112 పాయింట్లు, నిఫ్టీ మిడ్ క్యాప్ సూచీ 228 పాయింట్ల లాభంతో తమ ప్రయాణాన్ని ముగించాయి. మార్కెట్లో మంగళవారం ప్రధానంగా పవర్, ఆయిల్ అండ్ గ్యాస్ కంపెనీల షేర్లు ర్యాలీని నమోదు చేశాయి. అదానీ గ్రూప్ లిస్టెడ్ కంపెనీలు సుప్రీం కోర్టు ప్రకటన తరువాత భారీ ర్యాలీ నమోదు చేశాయి. దీంతో ఒక్క రోజులోనే అదానీ గ్రూప్ మార్కెట్ క్యాప్ దాదాపు 15 బిలియన్ డాలర్ల మేర పెరిగింది. ఇదే సమయంలో రాజీవ్ జైన్ జీక్యూజీ పార్ట్నర్స్ కొన్ని గంటల్లోనే రూ. 3,000 కోట్ల లాభాన్ని పొందింది. డేటా ప్రకారం అదానీ 10 లిస్టెడ్ కంపెనీల్లో ఆరింటిలో వాటాను కలిగి ఉందని వెల్లడైంది. ఎన్ఎస్ఈలో అదానీ ఎంటర్‌ప్రైజెస్, అదానీ పోర్ట్స్, టాటా మోటార్స్, బీపీసీఎల్, కోల్ ఇండియా, ఓఎన్జీసీ, బజాజ్ ఫిన్‌సర్వ్, హీరో మోటార్స్, అల్ట్రాటెక్ సిమెంట్స్, గ్రాసిమ్, హిందాల్కో, బజాజ్ ఆటో, బ్రిటానియా, ఎయిర్‌టెల్, ఎన్టీపీసీ, టైటాన్, బజాజ్ ఫైనాన్స్, యాక్సిస్ బ్యాంక్, హెచ్డీఎఫ్సీ లైఫ్, టెక్ గెయినర్లుగా తమ ప్రయాణం ముగించాయి.

## ఆర్థికాభివృద్ధిలో ప్రైవేట్ సెక్యూరిటీ
# పరిశ్రమ కీలక పాత్ర :గుజరాత్ సీఎం



అహ్మదాబాద్ కాప్సి సెక్యూరిటీ లీడర్ షిప్ సమ్మిట్ 2023ను గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్రభాయ్ పటేల్ గాంధీనగర్ లో ప్రారంభించారు. రెండు రోజుల పాటు జరిగే ఈ సదస్సులో కీలక అంశాలను పరిష్కరించడం, భారత్ లో అభివృద్ధి చెందుతున్న భద్రతను అన్వేషించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ కార్యక్రమానికి కాప్సి అండ్ ఏపిడిఐ చైర్మన్ కున్వర్ విక్రమ్ సింగ్ రాష్ట్రీయ రక్షా యూనివర్సిటీ వైస్ చాన్స్ లర్ ప్రొఫెసర్ (డాక్టర్) బిమల్ ఎన్ పటేల్, గుజరాత్ శాసన సభ సభ్యుడు ప్రకాశ్ వెర్మోరా, కాప్సి అండ్ ఏపిడిఐ సెక్రటరీ జనరల్ మహేశ్ శర్మ, గుజరాత్ రాష్ట్ర డీజీపీ డాక్టర్ షంషేర్ సింగ్ (డీజీ ఆఫ్ పోలీస్ (లా అండ్ ఆర్డర్) డాక్టర్ షంషేర్ సింగ్, డీజీపీ అనిల్ ప్రథమ్ ఐపీఎస్, బరోడాకు చెందిన హెచ్ హెచ్ హెచ్ మహారాణి రాధికా రాజే తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ప్రకాశ్ వెర్మోరా, గుజరాత్ శాసనసభ సభ్యుడు కాంతి భాయ్ పటేల్, ఫెడరేషన్ ఆఫ్ ఇండస్ట్రీస్ అండ్ అసోసియేషన్, గుజరాత్ తదితరులు పాల్గొన్నారు. కాప్సి సెక్యూరిటీ లీడర్షిప్ సమ్మిట్ 2023లో, సెక్యూరిటీ గార్డుల కోసం రెండు సంక్షేమ చర్యలు ప్రకటించబడ్డాయి. 1 కోటి మంది సెక్యూరిటీ గార్డుల వారి కుటుంబ సభ్యులకు టిక్కెట్ బుకింగ్లో రాయితీలు ఇచ్చేందుకు కాప్సి తో యాత్ర . కాంతో చేతులు కలిపింది. పిమే కింద సెక్యూరిటీ గార్డుల కోసం 500 గృహాలను నిర్మించేందుకు కాప్సి ఉత్తరప్రదేశ్ ఆధారిత ఆర్సి ఇన్ఫ్రాతో చేతులు కలిపింది. ఇది భారతదేశంలోని మిగిలిన ప్రాంతాల్లో ద్వారా ప్రతిరూపం పొందుతుంది.

## మై11 సర్కిల్‌కు కొత్త బ్రాండ్
# అంబాసిడర్‌గా పవన్ సెహ్రావత్



దేశంలోని ప్రముఖ ఆన్లైన్ స్కిల్ గేమింగ్ కంపెనీ గేమ్స్ 247, భారతదేశపు కబడ్డీ సంచలనం అయిన పవన్ సెహ్రావత్ను దాని ప్రసిద్ధ ఫాంటసీ స్పోర్ట్స్ ప్లాట్ఫారమ్ అయిన మై 11 సర్కిల్ కి కొత్త బ్రాండ్ అంబాసిడర్గా చేర్చుకుంది. హాయ్-ఫ్లైయర్, పవన్ సెహ్రావత్, రాబోయే ప్రో కబడ్డీ లీగ్ సీజన్ 10 కోసం ఉత్సాహం మరియు నిరీక్షణను పెంపొందిస్తూ 'ఏడ్ మై 11 సర్కిల్ బనేగా కబడ్డీ కా నయా మైదాన్' పేరుతో బ్రాండ్ యొక్క రాబోయే ప్రచారంలో ప్రధాన స్థానాన్ని ఆక్రమించనున్నారు. ప్రో కబడ్డీ లీగ్ సీజన్ 10 డిసెంబర్ 2, 2023న ప్రారంభమవుతుంది మరియు ఫిబ్రవరి 21, 2024 వరకు కొనసాగుతుంది. అనూహ్యంగా ప్రతిభావంతులైన మరియు నైపుణ్యం కలిగిన పవన్ షెరావత్తో గేమ్స్ 247 అనుబంధం కబడ్డీ ఔత్సాహికులతో దాని అనుబంధాన్ని మరింత పెంచుతుంది. ఏడ్ మై 11 సర్కిల్ బనేగా క కబడ్డీ కా నయా మైదాన్' ప్రచారం, దాని ప్రసిద్ధ అంబాసిడర్ మరియు ఆకర్షణీయమైన కార్యక్రమాల ద్వారా, వినోదం మాత్రమే కాకుండా విస్తృత ప్రజలకు చేరువవ్వాలని మరియు దేశవ్యాప్తంగా క్రీడా ప్రేమికుల విభిన్న ఆసక్తులతో ప్రతిధ్వనించే వేదికను రూపొందించాలని ఆకాంక్షించింది. ఈ ప్రచారం అభిమానులకు ఎస్యువి ని గెలుచుకోవడానికి రోజువారీ అవకాశాన్ని అందిస్తుంది, వారి గేమింగ్ అనుభవానికి అదనపు థ్రిల్ను జోడిస్తుంది. ఈ భాగస్వామ్యం గురించి పవన్ సెహ్రావత్ మాట్లాడుతూ, అభిమానులు క్రీడలతో ఎలా నిమగ్నమవ్వాలో మార్చడంలో అగ్రగామిగా ఉన్న మై11సర్కిల్ ప్లాట్ఫారమ్తో అనుబంధం కలిగి ఉన్నందుకు నేను సంతోషిస్తున్నాను. కబడ్డీ మిలియన్ల మంది భారతీయుల హృదయాలలో ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉంది మరియు కలిసి, మేము దీన్ని మరింత ప్రాప్యత మరియు ఉత్తేజకరమైనదిగా చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.

## లైఫ్ రిస్క్ మేనేజ్‌మెంట్ పద్ధతులను
# ఆవిష్కరించిన ఎడెల్విస్ టోక్యో

వ్యాపార నాణ్యతను బలోపేతం చేయాలనే నిరంతర దృష్టితో, ఎడెల్విస్ టోక్యో లైఫ్ మోసపూరిత పద్ధతులను ముందుగానే కనుగొనడము మరియు నివారించటానికి సంస్థలో ప్రమాద-చేతన సంస్కృతిని నడిపించడముతో సహా నూతన రిస్క్ మేనేజ్మెంట్ పద్ధతులను ప్రవేశపెట్టింది. ఎడెల్విస్ టోక్యో లైఫ్ ఇన్సూరెన్స్ ఎక్సిక్యూటివ్ డైరెక్టర్ సుబ్రజీత్ ముఖోపాధ్యాయ్, మాట్లాడుతూ మోసపూరిత సంఘటనలు కేవలం వ్యాపారానికి మాత్రమే కాకుండా వినియోగదారుడికి కూడా హానికరమైనవే. ఇవి ఉత్పత్తి ధరలు, బోనస్ పేఅవుట్స్, క్లెయిమ్ సెటిల్మెంట్ మరియు మరెన్నో అంశాలపై ప్రభావం చూపుతాయి. ఒక సంస్థగా, మేము మోసాలను ఎదుర్కొనే ప్రయత్నాలలో ముందుగానే క్రియాశీలకంగా ఉండాలని అనుకుంటున్నాము. ఒక ఆటోమేషన్ లేదా రిస్క్ చేతన సంస్కృతి, ఏదైనా కావచ్చు, మేము సంస్థ యొక్క లాభాలను సురక్షితం చేయడమే కాకుండా మన వినియోగదారులకు నూతన ఉత్తమమైన ఉత్పత్తులు మరియు సేవలను కూడా అందించుటకు చాలా చర్యలు చేపడుతున్నామన్నారు. ఎఫ్వై 2023 చివరికి, లైఫ్ ఇన్సూరర్ 99.20% క్లెయిమ్ సెటిల్మెంట్ నిష్పత్తిని, 13వ నెల 75% నిలకడ నిష్పత్తిని మరియు ఒక 54 ఎన్పిఎస్ (వినియోగదారు సంతృప్తి యొక్క ఒక చర్య) ను రిపోర్ట్ చేశారు. సంస్థ ఈ రంగములో నూతన ఉత్పత్తులను కూడా పెంచింది మరియు ఎడెల్విస్ టోక్యో లైఫ్ వెల్త్ అల్టిమా, ఎడెల్విస్ టోక్యో లైఫ్ జిందగీ ప్రొటెక్ట్, ఎడెల్విస్ టోక్యో లైఫ్ ఫ్లెక్సి-సేవింగ్స్ ప్లాన్ మరియు మరెన్నో ట్రెండ్ సెట్టింగ్ ఉత్పత్తులకు ప్రసిద్ధి చెందింది.

సంస్థ తన ముఖ్యమైన విక్రేతల కొరకు ప్రత్యేకమైన సర్టిఫైడ్ రిస్క్ అసెస్సర్ (సిఆర్ఏ) కార్యక్రమాన్ని ప్రవేశపెట్టింది. ఈ కార్యక్రమము వారికి రిస్క్ ను ప్రభావవంతంగా అంచనావేసే నైపుణ్యాలను అందిస్తుంది, తద్వారా వారు సూడో అండర్‌రైటర్స్ గా అవుతారు. ఇది వినియోగదారు ప్రయాణము యొక్క వివిధ అవధులలో, ముఖ్యంగా ఇస్యూయన్స్ మరియు క్లెయిమ్ సెటిల్మెంట్ సమయములో మోసాలను కనుగొనుటకు మరియు నివారించుటకు మెషీన్ లెర్నింగ్ మోడల్స్ ను నియోగిస్తుంది. ఇది కేసులను దర్యాప్తు చేయుటకు మరియు పరిష్కరించుటకు గణాంక నమూనాలను మరియు పరిశ్రమ మేధాశక్తిని కూడా ఉపయోగిస్తుంది. ఈ సంవత్సరము, లైఫ్ ఇన్స్యూరర్ కు గోల్డెన్ పీకాక్ అవార్డ్ ఫర్ రిస్క్ మేనేజ్మెంట్ అందించబడింది. ఫోరం కార్పొరేట్ పరిపాలన, సుస్థిరత, ఈఎస్జి, మరియు రిస్క్ మేనేజ్మెంట్ పద్ధతుల కొరకు 370 స్పందనలు అందుకుంది. కేవలం 10 సంస్థలు, ఎడెల్విస్ టోక్యో లైఫ్ తో సహా, గోల్డెన్ పీకాక్ అవార్డ్ ఫర్ రిస్క్ మేనేజ్మెంట్ అందించబడింది.

## క్లెయిమ్ సెటిల్‌మెంట్లలో
# ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ అగ్రస్థానం

ఆర్థిక సంవత్సరం 2024 రెండవ త్రైమాసికంలో, ప్రైవేట్ రంగ జీవిత బీమా సంస్థలలో క్లెయిమ్ సెటిల్మెంట్ నిష్పత్తిలో ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ అగ్రస్థానంలో ఉంది. 2024 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో కంపెనీ 97.9% అత్యుత్తమ క్లెయిమ్ సెటిల్మెంట్ నిష్పత్తిని కలిగి ఉంది. కస్టమర్లు మరియు వారి కుటుంబాలకు చేసిన వాగ్దానాలను నెరవేర్చడంలో దాని నిబద్ధతను ఇది వెల్లడి చేస్తుంది. గణాంకపరంగా, 2023 ఆర్థిక సంవత్సరంలో కంపెనీ క్లెయిమ్ సెటిల్మెంట్ నిష్పత్తి 98.7% మరియు నిజమైన డెత్ క్లెయిమ్ను సెటిల్ చేయడానికి సగటున 1.2 రోజులు పట్టింది. ఇది క్లెయిమెంట్ లు క్లెయిమ్ మొత్తాన్ని తక్షణమే పొందారన్న భరోసా కలిగించింది. క్యూ2- ఆర్థిక సంవత్సరం 2024లో ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ యొక్క క్లెయిమ్ సెటిల్మెంట్ నిష్పత్తి 98.14%. టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ 90.55%, హెచ్డిఎఫ్సి లైఫ్ 96.62%, బజాజ్ అలయన్జ్ లైఫ్ ఇన్సూరెన్స్ 91.79%, మ్యాక్స్ లైఫ్ ఇన్సూరెన్స్ 95.90% మరియు లైఫ్ ఇన్సూరెన్స్ 95.67%. ఈ సమాచారం ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ స్థిరత్వాన్ని చూపుతుంది. అందించిన డేటా కంపెనీ వెబ్సైట్లో పబ్లిక్గా అందుబాటులో ఉంది. కంపెనీ వినియోగదారుల లక్షితం గా ఉండటం తో పాటుగా దాని 'క్లెయిమ్ ఫర్ ష్యూర్' సర్వీస్ ఇనిషియేటివ్ అన్ని అర్హత గల డెత్ క్లెయిమ్లను అవసరమైన అన్ని పత్రాలను స్వీకరించిన తర్వాత 1 రోజులో పరిష్కరించబడుతుందని నిర్ధారిస్తుంది.

# ప్లాటినమ్ లవ్ బ్యాండ్లతో ప్రేమ పదిలం



హైదరాబాద్ : వివాహం అనేది జీవితంలో మరువురాని ఘట్టం. వివాహ బంధంతో ఒక్కటయ్యేందుకు యువతీ యువకులు ఉవ్విళ్లురుతుంటారు. ఈ అద్భుతమైన క్షణాలను అపురూపంగా మలుచుకునేందుకు 'పీజీఐ' ప్లాటినం లవ్ బ్యాండ్లు సిద్ధంగా ఉన్నాయి. ఈ శీతాకాలం వివాహాల కోసం ప్రత్యేక సేకరణ కలదు. ఈ అద్భుతమైన ప్లాటినమ్ బ్యాండ్లతో ఒకరికి ఒకరు సపోర్ట్ గా ఉండవచ్చు. జ్ఞాపకాలను పదిలపర్చుకోవచ్చు. అరుదైన ప్రేమను ప్లాటినమ్ తో మరింత బలపర్చుకోవచ్చు. నక్షత్రాల నుంచి వుట్టిన ప్లాటినం రెండు బిలియన్ సంవత్సరాల క్రితం ఉల్క క్రాష్ ద్వారా భూమిపైకి వచ్చింది. ఈ విలువైన లోహం ప్రపంచవ్యాప్తంగా కొన్ని ప్రదేశాలలో మాత్రమే ఉంది. ఇది బంగారం కంటే 30 రెట్లు అధికం. ఇది అద్భుత సమయాలలో మరింత ఆకర్షణ పెంచుతుంది. కపుల్స్ ప్రేమ తాలుకా బలానికి ప్రతిరూపంగా ఉంటుంది. సహజమైన తెల్లటి మెరుపు ఎప్పటికీ అలానే ఉంటుంది. జంటలు తమ జీవితంలో ఒకరికి ఒకరు మంచి సమయాల్లోనే కాకుండా కఠినమైన సమయాల్లో కూడా తమ మధ్య ఉన్న బంధాన్ని పదిలపర్చుకుంటారు. ప్లాటినం సహజసిద్ధమైన నాణ్యతను కలిగి ఉంటుంది. ఎందుకంటే, ఇది వజ్రాలు, ఇతర విలువైన రాళ్లతో ఉంటుంది. దాని సహజమైన తెలుపుతో ప్రకాశిస్తుంది. 95 శాతం స్వచ్ఛమైన, అరుదైన ప్లాటినమ్లో వేసిన ప్లాటినం లవ్ బ్యాండ్లు ప్రేమకు చిహ్నం. ఒకరి వ్యక్తిత్వాన్ని మరొకరు గౌరవించుకోవడం, ఒకరి విజయాలలో సంతోషించడం, బాధ్యతలను సమానంగా పంచుకోవడం చాలా ముఖం. రిలేషన్ షిప్ ఎప్పుడూ ప్రత్యేకమైనదే. ప్రత్యేక క్షణాలను, వార్షికోత్సవాలను ప్రత్యేకంగా జరుపుకోవాలి. రిలేషన్ షిప్ ప్రయాణంలో ప్రతి మైలురాయి విలువైనది, ప్రతిష్టాత్మకమైనది. సంవత్సరం ఎండ్ అవుతున్నప్పుడు ఈ బంధాన్ని మరింత బలపర్చులోవాలి. అందుకు ప్లాటినం లవ్ బ్యాండ్ల తాజా సేకరణ ఎంచుకోవడం ఉత్తమ ఎంపిక అవుతుంది. ప్లాటినం లవ్ బ్యాండ్లు ఎదుటి వారి లోపాలలో గల అందాన్ని వెతికే మీ సామర్థ్యాన్ని ప్రతిబింబిస్తాయి. అందరూ పరిపూర్ణంగా ఉండాలని అనుకోవడం అత్యాశే అవుతుంది. అయినా ఒకరిని ఒకరు ప్రేమించుకోవాలని, అంగీకరించాలని తెలియజేసినట్లు అవుతుంది. ప్లాటినమ్.. వజ్రాలపై సురక్షితమైన పట్టుతో విలువైన లోహం. ప్లాటినం లవ్ బ్యాండ్లతో అరుదైన ప్రేమను గుర్తించండి. జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొనేందుకు ప్రేమ ఒక శక్తిగా నిలుస్తుందని గ్రహించండి. మీరు గ్రహించిన క్షణంలో ఇక అన్ని ఆనంద క్షణాలే. మీ ప్రేమ మీ ప్రపంచాన్ని ఎలా ప్రకాశవంతం చేస్తుందో సూచించడానికి ఈ లవ్ బ్యాండ్లు ఒక సూచిక. ప్లాటినం లవ్ బ్యాండ్లు మీ ప్రేమ తాలుకా తిరుగులేని శక్తికి ప్రతీకగా ఉండనుంది.

## పండుగ సీజన్‌లో వాహన విక్రయాల జోరు

న్యూఢిల్లీ : భారత్‌లో దసరా, దీపావళి పండుగలకు కొత్త వస్తువులు, వాహనాలు, బంగారం కొనడం సంప్రదాయం. ఇటీవలే భారత్‌లో పండుగ సీజన్ ముగిసింది. ఈసారి పండుగ సీజన్‌లో వాహన విక్రయాల్లో పెరుగుదల కనిపించింది. గత సంవత్సనం ఇదే సీజన్‌తో పోలిస్తే ఈసారి 19 శాతం అధికంగా వాహనాల కొనుగోళ్లు నమోదు అయ్యాయి.

# హెల్త్ సూపర్‌చార్జ్‌ని ప్రారంభించిన టాటా ఏఐజి

ముంబై : సాధారణ బీమా ప్రొవైడర్ల టాటా ఏఐజి జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్, ఆరోగ్య అనిశ్చితి యొక్క అభివృద్ధి చెందుతున్న ప్రకృతి దృశ్యాన్ని పరిష్కరించడానికి ఆరోగ్య బీమా కవరేజ్ రక్షణలో 5 ఎక్స్ బూస్ట్ అందించడానికి హెల్త్ సూపర్ఛార్జ్ని ప్రారంభించింది. టాటా ఏఐజి హెల్త్ సూపర్ఛార్జ్ అనేది టైర్ 1 నుండి టైర్4 లొకేషన్లలోని కుటుంబాల యొక్క విభిన్న ఆరోగ్య సంరక్షణ అవసరాలను తీర్చడానికి ఖచ్చితంగా రూపొందించబడింది. రూ 5 లక్షల నుండి రూ 20 లక్షల వరకు బీమా చేయబడిన మొత్తంతో, టాటా ఏఐజి హెల్త్ సూపర్ఛార్జ్ అనేది కుటుంబం యొక్క శ్రేయస్సును కాపాడేందుకు ఒక సమగ్ర విధానం. కస్టమర్లు తమ భౌగోళిక స్థానం ఆధారంగా రెండు ప్లాన్ వేరియంట్ల (వాల్యూ ప్లాన్ జియో ప్లాన్) ఎంపికలను ఎంచుకోవచ్చు మరియు ఒకరి అవసరానికి అనుగుణంగా ఉత్పత్తి కింద అందించే ఇతర ఐచ్ఛిక ప్రయోజనాలను ఎంచుకోవచ్చు. టాటా ఏఐజిదేశవ్యాప్తంగా 10,000+ ఆసుపత్రుల నెట్వర్క్తో నాణ్యమైన ఆరోగ్య సంరక్షణకు విస్తృతమైన ప్రాప్యతను నిర్ధారిస్తుంది, పాలసీదారులకు వారి వైద్య అవసరాల కోసం విభిన్న ఎంపికలను అందిస్తోంది.

ఈ కొత్త ఆరోగ్య బీమా పాలసీ గురించి టాటా ఏఐజిహెల్త్ సూపర్ఛార్జ్, డాక్టర్ సంతోష్ పూరి, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ హెల్త్ ప్రొడక్ట్ ప్రాసెస్, టాటా ఏఐజిజనరల్ ఇన్సూరెన్స్ కో. లిమిటెడ్, మాట్లాఉడుతూ మా కస్టమర్ల ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వడంపై దృష్టి పెడుతున్నాము మరియు వారి కుటుంబం యొక్క శ్రేయస్సు, ఎటువంటి రాజీ లేకుండా మరియు మా కస్టమర్ల కోసం వినూత్నమైన ఆరోగ్య ప్రమాద పరిష్కారాన్ని రూపొందించడానికి నిరంతరం కృషి చేస్తుంది. హెల్త్ సూపర్ఛార్జ్ ప్రారంభించడంతో, మేము పాలసీదారులకు వారి శ్రేయస్సు కోసం 5 రెట్లు ఎక్కువ కవరేజీని అందించగలుగుతాము. జీవనశైలి వ్యాధుల సంభవం పెరుగుతున్న ప్రపంచంలో, ఈ విధానం మా వినియోగదారులకు నాణ్యమైన ఆరోగ్య సంరక్షణను అందించడంలో మా అంకితభావానికి నిదర్శనంగా నిలుస్తుంది. మా ఆరోగ్యం 5 రెట్లు ఎక్కువ కవరేజీకి అర్హమైనది కావున, మేము అనుకూలీకరించదగిన, సరసమైన మరియు వెల్నెస్ అలాగే నివారణ ఆరోగ్య సంరక్షణపై దృష్టి సారించే ఉత్పత్తిని రూపొందించామని వివరించారు.

# వాట్సాప్ చెక్ ది ఫ్యాక్ట్స్ ప్రచారం




ఢిల్లీ : వాట్సాప్ యొక్క భద్రతా ఫీచర్ల గురించి వినియోగదారు- అవగాహనను పెంచడానికి మరియు ప్లాట్ఫాంమ్లో తప్పుడు సమాచారం వ్యాప్తి చెందకుండా నిరోధించడంలో సహాయపడే డిజిటల్ బెస్ట్ ప్రాక్టీస్లను ప్రోత్సహించే ప్రయత్నంలో వాట్సాప్ 'చెక్ ది ఫ్యాక్ట్స్' అనే ఇంటిగ్రేటెడ్ సేఫ్టీ క్యాంపెయిన్ను ప్రారంభించింది. వారి సందేశ అనుభవం. నెల రోజుల పాటు జరిగే ఈ ప్రచారం వాట్సాప్ ఇన్-బిల్ట్ ప్రోడక్ట్ ఫీచర్లు మరియు బ్లాక్ మరియు రిపోర్ట్ వంటి భద్రతా సాధనాలను హైలైట్ చేస్తుంది, తప్పుడు సమాచారాన్ని గుర్తించడానికి మరియు మరింత వ్యాప్తి చెందకుండా నిరోధించడానికి వినియోగదారులను సన్నద్ధం చేసే ఫార్వర్డ్ లేబుల్లు మరియు వాస్తవ తనిఖీ సంస్థల ద్వారా అనుమానాస్పదంగా లేదా సరికాని సమాచారాన్ని ధృవీకరించమని ప్రజలను ప్రోత్సహిస్తుంది. వాట్సాప్ ఛానెల్లలో. భద్రతా **ప్రచారానికి సంబంధించిన మరిన్ని వివరాలను చూడవచ్చు:**

ఆన్లైన్లో తప్పుడు సమాచారం మరియు ఫేక్ న్యూస్ వ్యాప్తిని నిరోధించడంలో సహాయపడే ఏ ఒక్క చర్య లేనప్పటికీ, వాట్సాప్ చెక్ ది ఫ్యాక్ట్స్ ప్రచారం తప్పుడు సమాచారంతో పోరాడటానికి సులభమైన భద్రతా మార్గదర్శిగా పనిచేస్తుంది.

## సామ్ కో మ్యూచువల్ ఫండ్ నుంచి
# డైనమిక్ అసెట్ అలోకేషన్ ఫండ్

హైదరాబాద్ - ప్రముఖ పెట్టుబడి నిర్వహణ సంస్థ, సామ్ కో అసెట్ మేనేజ్మెంట్ ప్రైవేట్ లిమిటెడ్, డైనమిక్ అసెట్ అలోకేషన్ ఫండ్ని విడుదల చేసింది . నేటి డైనమిక్ మార్కెట్ వాతావరణంలో పెట్టుబడిదారులకు అసమానమైన స్థిరత్వం, వృద్ధి సామర్థ్యం మరియు ప్రతికూల రక్షణను అందించడానికి ఈ ప్రత్యేకమైన ఫండ్ రూపొందించబడింది. భారతదేశంలో పెట్టుబడిదారులు ఎదుర్కొంటున్న ప్రధాన సవాళ్లలో మార్కెట్ అస్థిరత మరియు డ్రాడౌన్లతో సంబంధం ఉన్న భయం ఒకటి. సామ్ కో మ్యూచువల్ ఫండ్ ఈ ఆందోళనలను గుర్తించి , మరియు రాబడిని ఆప్టిమైజ్ చేసేటప్పుడు అస్థిరత మరియు డ్రాడౌన్లను తగ్గించడంపై దృష్టి సారించి డిఏఏఎఫ్ని అభివృద్ధి చేసింది. సామ్ కో అసెట్ మేనేజ్మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ చీఫ్ ఇన్వెస్ట్మెంట్ ఆఫీసర్ ఉమేష్కుమార్ మెహతా ఈ విషయంపై మాట్లాడుతూ, భారతదేశంలోని పెట్టుబడిదారుల ఆందోళనలు మరియు అవసరాలను పరిష్కరించడంలో మా నిబద్ధత ఫలితంగా సామ్ కో మ్యూచువల్ ఫండ్ డైనమిక్ అసెట్ అలోకేషన్ ఫండ్ వచ్చింది . డిఏఏఎఫ్ తో , మేము డ్రాడౌన్లను తగ్గించే ప్రయత్నంతో మంచి రాబడికి సంభావ్యతను మిళితం చేసే విప్లవాత్మక పరిష్కారాన్ని అందిస్తున్నాము. ట్రాన్స్ఫార్మర్ మోడల్ మద్దతుతో మా వినూత్న విధానం, పెట్టుబడిదారులు మార్కెట్ ఒడిదుడుకులను విశ్వాసంతో నావిగేట్ చేయగలరని నిర్ధారిస్తుంది. డిఏఏఎఫ్ పెట్టుబడిదారుల మార్గాన్ని పునర్నిర్వచించగలదని మేము నమ్ముతున్నాము. . అని అన్నారు.

## దక్షిణాసియా స్ట్రీమింగ్ ప్లాట్‌ఫారమ్‌లతో జీ 5 గ్లోబల్

దక్షిణాసియా కంటెంట్ కోసం ప్రపంచంలోనే అతిపెద్ద స్ట్రీమింగ్ సర్వీస్, జీ 5 గ్లోబల్,ఈరోజు లో యాడ్-ఆన్ల ప్రారంభంతో జీ5 గ్లోబల్ ప్లాట్ఫారమ్లో బహుళ దక్షిణాసియా స్ట్రీమింగ్ ప్లాట్ఫారమ్లను సమగ్రపరచడానికి వ్యూహాత్మక కార్యక్రమం ను ప్రకటించింది. జీ 5 గ్లోబల్ యాడ్-ఆన్ల లోని చందాదారులకు జీ 5 గ్లోబల్ ప్లాట్ఫారమ్లోనే వారి ఇష్టమైన దక్షిణాసియా వినోద ప్లాట్ఫారమ్లను యాక్సెస్ చేయడానికి సింగిల్-విండోను అందిస్తాయి, యాడ్-ఆన్ల ధర కేవలం 1.49 నుండి ప్రారంభమవుతుంది.

# 'ఆషి పఖారే ఏతి'కి బహు ఆదరణ




టివిఎఫ్ ట్రిప్లింగ్' మరియు 'డాలీ కిట్టి ఔర్ వో చమక్తే సితారే' వంటి ఓటిటిఆఫర్లలో మరియు షూజిత్ సిర్కార్ చిత్రం 'సర్దార్ ఉదమ్'లో దిగ్గజ విప్లవకారుడు భగత్ సింగ్ వంటి చిరస్మరణీయమైన పాత్రలను పోషించిన అమోల్ పరాశర్ అత్యంత ఆసక్తి కరమైన పాత్రలను చేయటం కోసం ఎప్పుడూ ఆసక్తి గా చూస్తుంటారు. అతని అభిమాన కథానాయకులలో ఒకరు అరుణ్. జీ థియేటర్ యొక్క టెలిప్లే 'పాంచి ఐసే ఆతే హై'లో స్వేచ్ఛాయుతమైన, తెలివైన మరియు రహస్యమైన పాత్ర అది. అతను శుక్లా ఇంట్లోకి ప్రవేశించి, ఆత్మవిశ్వాసం లేని యువతి సారుతో స్నేహం చేసి, జీవితం గురించి ఆమె దృక్పథాన్ని మారుస్తాడు. ఈ టెలిప్లే దిగ్గజ నాటక రచయిత విజయ్ టెండూల్కర్ యొక్క మరాఠీ నాటకం 'ఆషి పఖారే ఏతి'కి హిందీ అనుసరణ. విభిన్న ప్రేక్షకులను చేరుకోవడానికి ఇప్పుడు తెలుగు మరియు కన్నడ భాషలలో కూడా అందుబాటులో ఉంది. ఈ టెలిప్లే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మరియు కర్నాటకలోని ప్రేక్షకులను అలరిస్తుందని అమోల్ అభిప్రాయపడ్డారు. తన పాత్ర గురించి అమోల్ మాట్లాడుతూ , అరుణ్ బోహేమియన్ యాత్రి కుడు, అతను సారు జీవితంలో మార్పుకు ఉత్ప్రేరకంగా మారాడు. షారుఖ్ ఖాన్ చాలా చిత్రాలలో నటించిన మనోహరమైన వ్యక్తిని అతను నాకు గుర్తు చేశాడు అని అన్నారు.

## సోనీ ఇండియా నుంచి ఇన్‌జోన్ హెచ్ 5 వైర్‌లెస్ గేమింగ్ హెడ్‌సెట్



న్యూఢిల్లీ : సోనీ ఇండియా ఇన్జోన్ హెచ్ 5 వైర్లెస్ గేమింగ్ హెడ్సెట్ను ప్రకటించింది, ఇది 28 గంటల నిరంతరాయ గేమ్లను అందిస్తుంది, పొడిగించిన పిసి గేమ్లో సెషన్లలో సౌకర్యాన్ని అందిస్తుంది. ప్రఖ్యాత ఎస్పోర్ట్స్ టీమ్ ఫెనాటిక్తో సన్నిహిత సహకారంతో అభివృద్ధి చేయబడింది, ఇన్జోన్ హెచ్ 5 వైర్లెస్ గేమింగ్ హెడ్సెట్ రూపొందించబడింది. ఇన్జోన్ హెచ్ 5 వైర్లెస్ గేమింగ్ హెడ్సెట్లో , ధ్వని మీకు ఎడ్జ్ని ఇవ్వనివ్వండి మరియు ఖచ్చితమైన-ఇంజనీరింగ్ ఆడియోతో మీ గేమ్లను ఎలివేట్ చేయండి ఖచ్చితమైన-ఇంజనీరింగ్ 360 స్పేషియల్ సౌండ్ ద్వారా ఆధారితం, ఇన్జోన్ హెచ్ 5 వైర్లెస్ గేమింగ్ హెడ్సెట్ 3డి సౌండ్ పొజిషనింగ్తో పోటీ ప్రయోజనాన్ని అందిస్తుంది. గేమ్లో ఒక అడుగు ముందుకు వేయడానికి లీనమయ్యే ఆడియో రియలిజం మరియు ఖచ్చితమైన ధ్వని ఖచ్చితత్వాన్ని అనుభవించండి.

ఇన్జోన్ హెచ్ 5 వైర్లెస్ గేమింగ్ హెడ్సెట్ తేలికైనది, సౌకర్యవంతమైనది మరియు మన్నికైనది కాబట్టి మారథాన్ గేమింగ్ సెషన్ల కోసం సౌకర్యం మరియు మన్నిక యొక్క ఖచ్చితమైన సమ్మేళనాన్ని అనుభవించండికేవలం 260 బరువు, సాఫ్ట్-ఫిట్ ఇయర్ ప్యాడ్లు మరియు తక్కువ పీడన డిజైన్తోఇన్జోన్ హెచ్ 5 వైర్లెస్ గేమింగ్ హెడ్సెట్పొడిగించిన గేమింగ్ సెషన్లలో అంతులేని సౌకర్యాన్ని అందిస్తుంది.


**MUTHOOT FINCORP LTD. | బంగారం వేలం ప్రకటన**

Regd. Office: Muthoot Centre, TC No 27/3022, Punnen Road, Thiruvananthapuram, Kerala, India - 695001.
CIN : U65929KL1997PLC011518, Ph: +91 471 4911400, 2331427

దిగువ శాఖలనుండి 31.12.2022 & MSGL, SPL-16, One plus, Guide Prepaid, Super value, ADGL and all other 6 months tenure Gold loans up to 31.03.2023 and MSGB, SME Suvarna & EMI due up to 30.09.2023 వరకు బంగారు నగలపై రుణం తీసుకున్నవారందరికీ ఈ నోటీసు మూలంగా తెలియజేయునది ఏమనగా తాకట్టు పెట్టిన నగలు విడిపించుకునే గడువు ముగిసినందువలన మరియు పలుసార్లు నోటీసులు పంపబడినా విడిపించుకోనందువలన తాకట్టు పెట్టబడిన ఆభరణాలు 08.12.2023 ఉ.10.00 గంటల నుండి వేలం వెయ్యబడతాయి.

**ADILABAD DISTRICT - ADILABAD-NEW BUS STAND ROAD:** F15332, F15348, F15366, F15407, F15453, F15520, F15688, F15700, F15754, F15775, F17597, F18619, F18638, F18647, F18648, F18691, F18953, F18978, F19118, F19137. **BHAINSA-ADILABAD:** F12431, F12532, F12586, F12649, F12653, F12694, F12752, F12761, F12767, F12768, F12801, F12890, F12948, F12961, F13801. **ECHODA:** F11645, F11793, F11852, F11890. **JANNARAM-PONKAL:** F6899, F6921, F6956, F6965, F6998, F7042, F7100, F7203, F7220. **KHANAPUR:** F13098, F13159, F13160, F13169, F13268, F13390, F13393, F13452, F13483, F13506, F13557, F13583, F13590, F13594, F13641, F3179. **NETAJI CHOWK-ADILABAD:** F10295, F10436, F10662, F12351, F12422, F12657, F6005, F6135. **NIRMAL-ANDHRAPRADESH:** F28728, F28729, F28736, F28785, F28790, F28819, F28820, F28823, F28849, F28875, F28957, F28960, F28994, F29012, F29014, F29032, F29071, F29073, F29098, F29262, F29367, F29424, F30894. **NIRMAL-RTC BUS STAND:** F10936, F10981, F11048, F11100, F11160, F11226, F11230, F11463, F8649. **UTNOOR:** F1893, F1899, F1935, F2022, F7578, F7590, F7591, F7628, F7666, F7774, F7829, F7851, F7861. **KAMAREDDY DISTRICT - BANSWADA-NIZAMABAD:** F10047, F6681, F9556, F9595, F9603, F9616, F9748, F9751, F9755, F9813, F9866, F9875, F9989. **BICHKUNDA-NIZAMABAD:** F23668, F23759, F23770, F23840, F23878, F24012, F24056, F24115, F24117, F24118, F24120, F24130, F24179, F24469. **KAMAREDDY:** F20496, F20548, F20586, F20640, F20823, F20878, F20901, F20922, F20932, F20936, F21032, F21142, F22954, F22955, F22957, F22977, F22978, KMRD#690-MG. **PITLAM:** F6775, F6793, F6944, F7013, F7039, F7080, F7179. **YELLAREDDY-NIZAMABAD:** F20961, F21203. **NIZAMABAD DISTRICT - ARMOOR:** F13857, F13865, F13907, F13959, F13996, F14005, F14077, F14078, F14116, F14297, F14341, F14379, F14420, F14422, F14488, F14613, F14616, F14631, F14637, F14681, F14686, F14747, F14765, F14770, F14773, F14774, F14775, F14777, F14843, F14853, F14880, F14913. **ARMUR-NIZAMABAD:** F11282, F11303, F11316, F11346, F11358, F11672, F11713, F11744, F11752, F11753, F11775, F11828, F11896, F11962, F11986, F12036, F12037, F12049, F12063, F12064, F12092, F12102, F12143, F12186, F12208, F12216, F12242, F12245, F12246, F13249, F13255. **BHEEMGAL:** F12321, F12362, F12438, F12601, F12705, F12709, F12822, F13024, F13095, F13106, F13119. **BODHAN-ANDHRA PRADESH:** BODN#60/T-MG, F19582, F19820, F19918, F20217, F20255, F20273, F20304, F20372, F20442, F20456, F20459, F20516, F20524, F20545, F20560, F20563, F20583, F20585, F20586, F20603, F20608, F20655, F20768, F20839, F20856, F20861, F20876, F20878, F20922, F20946, F20994, F21096. **KANTESHWAR-NIZAMABAD:** F12408, F12463, F12779, F12783, F12812, F12913, F13034, F13119, F13255, F13287, F13370. **NIZAMABAD-BODHAN ROAD:** F11134, F12549, F13713, F16497, F17415, F17691, F17964, F17980, F17982, F18065, F18066, F18082, F18092, F18145, F18456, F18511, F18584, F18616, F18619, F18620, F18671, F18686, F18704, F18774, F18798, F18822, F18868, F18934, F18936, F19027, F19032, F19097, F19144, F19151, F19152, F19188, F19208, F19211, F19213, F19248, F19262, F19286, F19288, F19318, F19329, F19363, F19375, F19384, F19436, F19513, F19548, F19557, F19576, F19594, F19635, F19646, F21661, NZBR#360/T-MG, NZBR#760-MG. **NIZAMABAD-GODOWN ROAD:** F10646, F10684, F10785, F10961, F11026, F11184, F11292, F11307, F11314, F11421, F11500, F11629, F11631, F11636. **NIZAMABAD-VINAYAK NAGAR:** F10444, F10639, F10684, F10792, F10804, F10869, F10893, F10918, F10967, F11038. **NIZAMABAD:** F12060, F12153, F12445, F12539, F12596, F12607, F12714, F12720, F12743, F12782, F9266.

వేలం సంబంధిత శాఖలలో నిర్వహించబడుతుంది. ఒకవేళ ఏదైనా కారణాల వలన ఆరోజు వేలం ముగియనట్లయితే, 20.12.2023 ఉ.10.00 గం.లకు **ADILABAD-NEW BUS STAND ROAD:** Muthoot FinCorp Ltd., Ground Floor, Murad Residency, H. No-7-1-8/8/3, New Bus Stand Road, Near Bus Stand Road-Hanuman Temple, Adilabad, Telangana - 504001. **NIZAMABAD-GODOWN ROAD:** Muthoot FinCorp Ltd., Door No: 7-8-86, First Floor, Old D. No-7-8-756/4 and Part of 7-8-756/3, (1968), Old D. No-7-8-756/4, 4A,(1999), Godown Road, G C Mansion, Nizamabad - 503001. **KAMAREDDY:** Muthoot FinCorp Ltd., First Floor, G Srinivas, Door.No:5-5-42, W. No:5, B.No:3, N.H-7, Opposite Job Bank, Kamareddy, Telangana - 503111. లో వేలం వెయ్యబడతాయి. వేలంలో పాల్గొనే వేలందారులు తమ ఫోటో ఐడి కార్డు, ప్యాన్ కార్డుని చూపించాలి. వేలంపాట పాడినవారు నగదు మొత్తాన్ని RTGS ద్వారా కంపెనీ ఖాతాకు బదిలీ చెయ్యాలి. ముథూట్ ఫిన్‌కార్ప్ లిమిటెడ్




# బీజేపీని గెలిపించాలి

## కుటుంబ పాలనకు స్వస్తి పలకాలి

### తెలంగాణ ప్రజలకు కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డి బహిరంగ లేఖ

తెలంగాణ బ్యూరో/ప్రతినిధి: దశాబ్దాల పోరాటం, నీళ్లు – నిధులు – నియామకాల కోసం ఆరాటం, లాఠీ దెబ్బలు, రబ్బరు బుల్లెట్ల గాయాలు, టియర్ గ్యాస్‌తో కళ్ల మంటలు.. ఇవి సరిపోవడం లేదని 1969లో కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా పోలీసుల కాల్పుల్లో 369 మంది విద్యార్థుల బలిదానం, మలిదశ ఉద్యమంలో మనకళ్లముందే 1200 మంది ఆత్మబలిదానం, చిన్న నుంచి పెద్ద వరకు, సకల జనులంతా ఏకమై.. గొర్ల, బర్ల కాసే వాళ్ల దగ్గరన్నుంచి వర్సిటీ ప్రొఫెసర్ల వరకు, వివిధ రంగాల నిపుణులు, మహిళలు, యువత వరకు.. ఇలా ఒకరిద్దరు కాదు.. నాలుగుకోట్ల తెలంగాణ గొంతుకలు ఏకమై నినదిస్తే, ఎన్నో త్యాగాలు చేస్తే మన తెలంగాణ సాధ్యమైంది. ఇది ఏ ఒక్క వ్యక్తి ద్వారానో.. లేక ఒక కుటుంబ త్యాగం వల్ల రాలేదనే విషయం మనందరికీ తెలుసు. ఇంతటి సుదీర్ఘ పోరాటం తర్వాత సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం.. ఉద్యమ ఆకాంక్షలను చేరుకుందా? ఈ ప్రశ్నకు సమాధానాన్ని తెలంగాణ ప్రజలు తమ గుండెమీద చేయివేసుకుని చెప్పుకోవాలి. ఉద్యమ నినాదమైన నీళ్లు, నిధులు, నియామకాల లక్ష్యాలను చేరుకోవడంలో.. కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం సంపూర్తిగా విఫలమైంది. మిగులు బడ్జెట్, వుష్కలమైన వనరులతో ఆర్థికంగా పరివుష్టంగా ఉన్న రాష్ట్రం.. పదేళ్లలో ఆర్థిక నిర్వహణ సరిగ్గా లేక.. తీవ్ర ఇబ్బందుల పాలైంది. పదేళ్లుగా అధికారంలో ఉన్న కేసీఆర్ పాలనాపరమైన అసమర్థత కళ్లకు కొట్టొచ్చినట్లు కనబడుతోంది. గ్రామ పంచాయతీల నుంచి రాష్ట్ర రాజధాని వరకు ఎక్కడికక్కడ సమస్యలు తిష్టవేసుకుని కూర్చున్నాయి. తెలంగాణ రాష్ట్ర సాధనలో నీటి కేటాయింవులో తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని గొంతెత్తి నినదించాం. కానీ రాష్ట్రం వచ్చాక ఈ నీళ్ల పేరుతో.. కేసీఆర్ ప్రభుత్వం బహిరంగంగానే దోపిడీకి పాల్పడింది. మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ.. ఆ తర్వాత భారీ సాగునీటి ప్రాజెక్టుల పేరుతో అంచనాలు పెంచి.. అడ్డగోలు దోపిడీకి కేసీఆర్ బాటలు వేయడం నిజం కాదా?, ఇటు గోదావరి జలాలు, అటు కృాఎష్ణ జలాలను అందించే విషయంలో రాష్ట్ర ప్రభుత్వ తీరుతో తీవ్ర అన్యాయం జరిగింది. ఇది ఎవరూ కాదనలేని సత్యం. రాష్ట్రం ఏర్పడి తర్వాత కూడా ఇదే పరిస్థితి ఉంటే.. ఉద్యమం సందర్భంగా తీసుకున్న నీళ్ల నినాదానికి ఏం న్యాయం జరిగినట్లు. నిధుల విషయంలోనూ ఇదే తంతు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడేనాటికి ఉన్న మిగులు బడ్జెట్ కాస్త పదేళ్లలో 7 లక్షల కోట్ల అప్పుగా మారింది. నిధుల సద్వినియోగం విషయంలో సరైన అవగాహన లేకపోవడం, ఆర్థిక క్రమశిక్షణ కట్టుబాటు తప్పడం వంటివి.. తెలంగాణలో నిధుల సంపూర్ణ దుర్వినియోగానికి కారణమయ్యాయి. ఈనాడు అప్పుల కుప్పయిన తెలంగాణలో ప్రతి వ్యక్తి మీద దాదావు లక్షా 25వేల అప్పు ఉందన్నది ఓ అంచనా. నియామకాల విషయంలో.. ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం తీవ్ర ఆక్షేపణీయం. ఉద్యమంలో యువత లాఠీ దెబ్బలు, రబ్బరు బుల్లెట్ల గాయాలు, టియర్ గ్యాస్‌ను లెక్కచేయకుండా పోరాడితే.. రాష్ట్రం వచ్చాక వారికి ఒరిగిందేమీ లేదు.

ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసేందుకు కారణమైన నిరుద్యోగ యువత.. ఇవాళ ఉద్యోగాలు రాక ఆత్మహత్యలకు పాల్పడుతున్న దుస్థితికి చేరుకోవడానికి కారణం కేసీఆర్ అసమర్థ పాలన కాదా? పరిస్థితి మూడు లీకేజీలు, ఆరు రద్దులుగా మారింది. రాష్ట్రంలోని 39 లక్షల మంది నిరుద్యోగుల్లో ఒక్కశాతానికైనా ఉద్యోగాలు అందాయా? రూ.3,106ల నిరుద్యోగ భృాఎతి ఇస్తామన్న హామీ ఎందరికి అందింది? విద్యార్థుల ఆత్మహత్యలను అవహేళన చేసేలా కేసీఆర్ కుటుంబసభ్యులు మాట్లాడం.. తెలంగాణలోని నా నిరుద్యోగ తమ్ముళ్లు, చెల్లెళ్ల ఆవేదనను, ఆక్రందనను శంకించడమే అవుతుంది. ఇలా నీళ్లు, నిధులు, నియామకాలకోసం, సామాజిక తెలంగాణ సాధన కోసం ఆత్మబలిదానం చేసుకున్న ఘనమైన చరిత్ర మనది. కానీ పదేళ్లలోనే ఇవన్నీ పటాపంచలు చేస్తూ కేసీఆర్.. కేవలం కుటుంబాన్ని బంగారు మయం చేసుకుని.. మన తెలంగాణను బందీఖానాగా మార్చాడు. విద్యా, వైద్య వ్యవస్థలు కుంటుబడ్డాయి. పరిపాలన పడకేసింది. వేలకోట్లు దుర్వినియోగం అయినా.. ఎక్కడా ఫలితం కనిపించడం లేదు.

ఇదేనా మనం కోరుకున్న తెలంగాణ? దీనిపై తెలంగాణ ప్రజలు ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన తరుణమిది. అసలు ఈ పదేళ్లలో రాష్ట్రంలో సంతృాప్తి చెందిన వర్గం ఒక్కటంటే ఒక్కటైనా ఉందా? అసలు రాష్ట్రంలో ప్రజాస్వామ్యానికి ఏమైనా అర్థం ఉందా? దళితులకు మూడెకరాలు, ముఖ్యమంత్రి పదవి అని చెప్పి కేసీఆర్ మోసం చేస్తే.. వారిని అక్కున చేర్చుకున్న మహనీయుడు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ. దశాబ్దాలుగా వర్గీకరణ కోసం వారు చేస్తున్న డిమాండ్లను గుర్తించి.. ప్రధానమంత్రి హోదాలో వారి సభకు హాజరై భరోసా ఇచ్చారు. ఇచ్చిన మాటకు కట్టుబడి.. సమస్యను పరిష్కరించేందుకు నడుంబిగించారు. ఆరేడు దశాబ్దాలుగా రాజ్యాధికార కాంక్షతో ఉన్న బీసీల ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు.. తెలంగాణలో తొలి బీజేపీ ముఖ్యమంత్రి వెనుకబడిన వర్గాలకు చెందినవారేనని ప్రకటించారు. ఇదంతా.. తెలంగాణ ప్రాంతంలోని వివిధ సామాజిక వర్గాల ఆకాంక్షలకు సరైన గౌరవాన్ని ఇవ్వడమే కాకుండా.. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ లక్ష్యాల్లో ఒకటైన సామాజిక తెలంగాణ సాధన దిశగా బీజేపీకి ఉన్న కమిట్‌మెంట్‌కు నిదర్శనం. ఇది కాకుండా.. తొమ్మిదిన్నరేండ్లలో రూ.9లక్షల కోట్లు రాష్ట్రాభివృా ఎద్ధికి ఖర్చుచేశారు. అభివృాఎద్ధిని, సంక్షేమాన్ని జోడెడ్ల బండిగా ముందుకు తీసుకెళ్తున్న మోదీ ప్రభుత్వం.. మన రాష్ట్రానికి మరింత సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నా.. కేసీఆర్ ప్రభుత్వం సహకారం అందించడం లేదు. రాష్ట్రంలో పథకాలు సరిగ్గా అమలుకావు.. అదే సమయంలో.. కేంద్రం ఇచ్చే నిధులకు, సహకారానికి కూడా రాష్ట్ర ప్రభుత్వం సహాయ నిరాకరణతో మోకాలడ్డుతోంది. అదే సమయంలో.. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని మొదట్నుంచీ అవహేళన చేస్తున్న కాంగ్రెస్ పార్టీ.. ప్రతి నిర్ణయంలోనూ తన రాజకీయ లబ్ధి చూసుకోవడమే తప్ప.. ఈ



ప్రాంత అభివృాఎద్ధి గురించి ఆలోచించదు. ఉద్యమ సమయం నుంచి ఈ విషయం తెలంగాణ ప్రజలందరికీ తెలిసిందే. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు మజ్లిస్ పార్టీతో కలిసి తెలంగాణను ముంచడానికే సిద్ధమయ్యాయి. అయితే నువ్వు, లేదంటే నేను.. మనిద్దరిలో ఎవరైనా ఒకరు అధికారంలో ఉండాలనే లక్ష్యంతో కలిసి పనిచేస్తున్నాయి.

ఈ రెండు పార్టీల చరిత్ర, వర్తమానం, భవిష్యత్తు ఇదే. 2014, 2018లో కాంగ్రెస్ గుర్తుమీద గెలిచిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు రాజీనామా చేయకుండానే.. బీఆర్ఎస్లో చేరడం, మంత్రిపదవులు పొందడం మనందరికీ గుర్తుండే ఉంటుంది. నీటిపారుదల ప్రాజెక్టుల పేరుతో రాష్ట్ర ఖజానాను తమ ఏటీఎంగా మార్చుకున్న చరిత్ర వీరిద్దరిది కాదా? బీసీలు, ఎస్సీలు, ఎస్టీలను ఓటు బ్యాంకులుగా తప్ప ప్రజలుగా గుర్తించలేదు ఈ రెండు పార్టీలు. మైనారిటీ బుజ్జగింపు రాజకీయాలు చేయడంలో ఒకరికొకరు సాటి. అవినీతి, అక్రమాలు, బంధుప్రీతితో తెలంగాణకు ఒరిగేదేమిటి? ఇవాళ్టి పరిస్థితుల్లో తెలంగాణకు.. సుస్థిరమైన, సామర్థ్యం కలిగిన పాలన అత్యంత అవసరం. అది కేవలం ప్రధానమంత్రి మోదీగారి మార్గదర్శనంలో బీజేపీ మాత్రమే తెలంగాణ ప్రజలకు అందించగలదు. వీటన్నింటిపై ప్రతి ఇంట్లోనూ చర్చ జరగాలి. ఒక పొరపాటు చేసి పదేళ్లుగా ఇబ్బంది పడుతున్నాం. మరో పొరపాటుకు తావులేకుండా బీజేపీ నేతృాఎత్వంలో డబుల్ ఇంజన్ సర్కారుతో రాష్ట్రాభివృాఎద్ధికి బాటలు వేసుకుందాం. బీఆర్ఎస్, కాంగ్రెస్, మజ్లిస్ పార్టీలకు సరైన బుద్ధి చెబుదాం. ఎన్నికలకు మిగిలిన ఈ ఒక్క రోజు.. మద్యం, డబ్బు ద్వారా ప్రలోభాలకు గురిచేసేందుకు చాలా ప్రయత్నిస్తారు. దయచేసి వారి ఒత్తిళ్లకు లొంగకండి. మరో రెండజుల్లో మన రాష్ట్రంలో అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్న సందర్భంలో.. నేను మీకు చేతులెత్తి నమస్కరిస్తూ.. తెలంగాణ భవిష్యత్తు కోసం జరుగుతున్న ఈ ఎన్నికల్లో బీజేపీకి సంపూర్ణంగా మద్దతు తెలపాలని కోరుతున్నాను. మీ ఆశీర్వాదంతో బీసీ ముఖ్యమంత్రి నేతృాఎత్వంలో రాష్ట్రాభివృా ఎద్ధికి బాటలు వేసుకుందాం. అమరవీరులు కలలుగన్న సామాజిక, ప్రజాస్వామ్య, ప్రగతిశీల తెలంగాణ స్వప్నాన్ని సాకారం చేసుకుందాం. అని పిలువునిచ్చారు.

# బీసీ ముఖ్యమంత్రిపై బిజెపి ప్రచారం

- బిజెపి అభ్యర్థుల గెలుపు కోసం జాతీయ నాయకుల ప్రచారం
- బిజెపి గ్రాఫ్ పెంచేందుకు ప్రయత్నం
- ప్రధాని మోడీ, బిజెపి జాతీయ అధ్యక్షులు నడ్డా, కేంద్ర హెూం మంత్రి అమిత్ షా,
- కేంద్ర మంత్రులు రాజ్ నాథ్ సింగ్, దేశంలోని పలు బిజెపి పాలిత ముఖ్యమంత్రులు ప్రచారం
- మిత్రపక్ష అధినేత పవన్ కళ్యాణ్ ప్రచారం

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: భారతీయ జనతా పార్టీ ఎన్నికల ప్రచారాన్ని జాతీయ నేతలతో సహా మిత్రపక్ష మైన జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తో సహా ప్రచారాన్ని నిర్వహించారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా భారతీయ జనతా పార్టీ అభ్యర్థులకు మద్దతుగా జాతీయ నాయకులు విస్తృాఎత ప్రచారం చేశారు. భారతీయ జనతా పార్టీ తో పాటు జనసేన అభ్యర్థులను గెలిపించేందుకు సభలు సమావేశాలు రోడ్ షో లు బహిరంగ సభలు విలేకరుల సమావేశాలు



ఏర్పాటు చేసి అభ్యర్థులు గెలువు కోసం నిరంతరం శ్రమించారు. భారత ప్రధాని నరేంద్ర మోడీతో సహా బిజెపి జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా కేంద్ర మంత్రి రాజ్నాథ్ సింగ్ తో సహా మాజీ కేంద్రమంత్రి ప్రకాష్ జవడేకర్ లు ప్రచారంలో పాల్గొన్నారు. అప్పుడప్పుడు హనుమకొండ బిజెపి అభ్యర్థి రావు పద్మ కు మద్దతుగా కేంద్రమంత్రి సాధ్వి నిరంజన్ జ్యోతి విస్తృాఎత ప్రచారం నిర్వహించనున్నారు. నిజామాబాద్ అర్బన్ అభ్యర్థి ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా కు మద్దతుగా తమిళనాడు రాష్ట్ర బిజెపి అధ్యక్షులు అన్నామలై ప్రచారం నిర్వహించనున్నారు. నవంబరు 28వ తేదీన బిజెపి జాతీయ నాయకులు కేంద్రమంత్రి భగవత్ ఖరద్ జీ సంగారెడ్డి నియోజకవర్గ అభ్యర్థి వులిమామిడి రాజు కు మద్దతుగా



ప్రచారంలో పాల్గొననున్నారు.

నవంబరు 28వ తేదీ దేవరకొండ బిజెపి అభ్యర్థి కేతావత్ లాలునాయక్ కు మద్దతుగా మహారాష్ట్ర డివ్యూటీ సీఎం దేవేంద్ర ఫడ్నవిస్ కు విస్తృాఎత ప్రచారం చేయనున్నారు. అనంతరం పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థి లేగ రామ్మోహన్ రెడ్డి గారికి మద్దతుగా ఎన్నికల ప్రచారం చేయనున్నారు. సాయంత్రం నర్సంపేట బిజెపి అభ్యర్థి కె.వుల్లారావు కు మద్దతుగా ప్రచారంలో పాల్గొనున్నారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్ నాథ్ షిండే గారు ఆదిలాబాద్ బిజెపి అభ్యర్థి పాయల శంకర్ మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. అనంతరం బేల మండలంలోనూ ప్రచారం చేయనున్నారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏకనాథ్ షిండే ధర్మపురి నియోజకవర్గ అభ్యర్థి ఎస్.కుమార్ మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. భారతీయ జనతా పార్టీ నేతలు ప్రచారం సందర్భంగా తెలంగాణ రాష్ట్రం తమ సహకారంతోనే ఏర్పడిందని జాతీయ నేతలు ప్రతి సమావేశంలో ప్రకటించారు. మరోవైపు తెలంగాణ రాష్ట్రంలో కుటుంబ పాలన కొనసాగుతుందని, అవినీతిని తగ్గించాలంటే తెలంగాణ రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ రావాల్సిందేనని నొక్కి చెప్పారు. తెలంగాణ రాష్ట్రం ఉద్యమం నీళ్లు, నిధులు, నియామకాలు అనే ట్యాగ్ తో ఉద్యమం ప్రారంభమైతే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత నీళ్లు కేసీఆర్ ఫామ్ హౌస్ కు మళ్లీ పయాయని నిధులు కేసీఆర్ ఇంటికి వెళ్లాయని నియామకాలు రాజకీయాల్లో భాగంగా కేసీఆర్ కుటుంబానికి వచ్చాయని విమర్శించారు. మరోవైపు భారతీయ జనతా పార్టీ వ్యూహాత్మకంగా తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వస్తే బీసీ ముఖ్యమంత్రి చేస్తామని ప్రకటించారు. బీసీ ఓటర్లను ఆకట్టుకునే విధంగా ప్రకటించిన బీసీ ముఖ్యమంత్రి హామీని ప్రజల్లోకి వెళ్లేందకు విశ్వ ప్రయత్నం చేశారు. అదేవిధంగా ఎంతోకాలంగా పెండింగ్ లో ఉన్న మాదిగ రిజర్వేషన్ సమస్యను పరిష్కరిస్తామని ఈ సమస్య పరిష్కారానికి ఓ కమిటీ వేస్తున్నామని భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఎమ్మార్పీఎస్ విశ్వరూప సభలో ప్రకటించారు.

మాదిగ రిజర్వేషన్ల కోసం నిరంతరం పోరాటం చేస్తున్న మందకృాఎష్ణ మాదిగ సైతం ఈ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీని గెలిపించాలని మాదిగ రిజర్వేషన్ కోరుకుంటున్న వర్గాలను విజ్ఞప్తి చేశారు. ఒకవైపు బీసీ ముఖ్యమంత్రి ప్రకటన మరోవైపు మాదిగ రిజర్వేషన్ల అంశాలు తమవైపు ఓటర్లను తిప్పుకునేందుకు భారతీయ జనతా పార్టీ నేతలు చేసిన ప్రయత్నం ఏ మేరకు ఉపయోగపడుతుందో చూడాలంటే మరికొద్ది రోజులు ఆగాల్సిందే!

# అమెరికాపై ఉపగ్రహ నిఘా పెట్టిన కిమ్

- కిందటి వారం అంతరిక్షంలోకి నార్త్ కొరియా స్పై శాటిలైట్
- వైట్ హౌస్, పెంటగాన్ ఫోటోలు తీసిందని వెల్లడి
- ఉపగ్రహం, అది తీసిన ఫోటోలపై కొరవడిన స్పష్టత

ప్యాంగ్‌యాంగ్ : ఉత్తర కొరియా సుప్రీం లీడర్ కిమ్ తాజాగా సంచలన ప్రకటన చేశారు. తాము అంతరిక్షంలోకి పంపిన నిఘా ఉపగ్రహం అమెరికా అధ్యక్ష భవనాన్ని ఫోటోలు తీసిందని కిమ్ చెప్పారు. వైట్ హౌస్‌తో పాటు పెంటగాన్, అక్కడికి దగ్గర్లోని నావల్ బేస్‌ల ఫోటోలను మంచి క్లారిటీతో తీసిందని ఆయన తెలిపారు. గ్వామ్, పెరల్ హార్బర్ సహా పలు కీలక ప్రాంతాలకు సంబంధించిన ఫోటోలు తీసి పంపించిందని కిమ్ చెప్పారు. సుప్రీం లీడర్ కిమ్‌ను కోట్ చేస్తూ ఉత్తర కొరియా ప్రభుత్వ మీడియా ఈ వివరాలు వెల్లడించింది. కిందటి వారం ఉత్తర కొరియా ఒక నిఘా ఉపగ్రహాన్ని అంతరిక్షంలోకి పంపించింది. ఆ శాటిలైట్ విజయవంతంగా కక్ష్యలోకి చేరిందని, ఇప్పటికే తన పని మొదలు పెట్టిందని కిమ్ సోమవారం వెల్లడించారు.

ఆ ఉపగ్రహంతో ఉత్తర కొరియా శత్రువులపై నిరంతరం నిఘా పెడతామని ఆయన తెలిపారు. ప్రస్తుతం ఆ ఉపగ్రహ పని తీరును పరిశీలిస్తున్నామని, డిసెంబర్ 1 నుంచి పూర్తి స్థాయిలో నిఘా పెడతామని కిమ్ చెప్పారు. అయితే, ఉత్తర కొరియా పంపించిన ఉపగ్రహం గురించి కానీ, దాని పని తీరు గురించి కానీ బయటి ప్రపంచానికి ఎటువంటి వివరాలూ తెలియవు. వాటితో పాటు ప్రస్తుతం ఆ శాటిలైట్ తీసినట్లు చెబుతున్న ఫోటోల వివరాలపైనా ప్రపంచ దేశాలకు ఎటువంటి స్పష్టతా లేదు. శాటిలైట్ వివరాలు కానీ, అది తీసిన ఫోటోలు కానీ ఉత్తర కొరియా ఇప్పటి వరకు బయట పెట్టలేదు.



# బ్లాక్ మెయిల్‌తో ఓట్లు రావు : ఈటల



తెలంగాణ బ్యూరో/ప్రతినిధి: బీఆర్ఎస్ నేతలు బ్లాక్ మెయిల్ చేస్తే ఓట్లు రావని హుజురాబాద్ బీజేపీ అభ్యర్థి, మాజీమంత్రి ఈటల రాజేందర్ అన్నారు. మంగళవారం నాడు బీజేపీ కార్యాలయంలో ఈటల రాజేందర్ మాట్లాడుతూ... నన్ను గెలిపించుకుంటే కుటుంబంతో సహా ఆత్మహత్య చేసుకుంటానని ఒకడు బ్లాక్ మెయిల్ చేస్తుండు. బ్లాక్ మెయిల్ చేస్తే ఓట్లు రావు బిడ్డా. ప్రశాంతంగా ఉన్న హుజూరాబాద్ గడ్డను బ్లాక్ మెయిల్‌కు వాడటం మంచిది కాదు. రాజకీయాలను ఇంతగా దిగజార్చడం చూస్తే బాధగా ఉంది. కేసీఆర్ రెండేళ్లు నన్ను రాసి రంపాన పెట్టాడు. కేసీఆర్‌ను బొంద పెట్టడమే అంతిమ లక్ష్యం అని ఈటల రాజేందర్ చెప్పారు.

# బీజేపీతోనే బీసీ సీఎం సాధ్యం: రఘునందన్



తెలంగాణ బ్యూరో/ప్రతినిధి: బీజేపీని గెలిపిస్తే బీసీ ముఖ్యమంత్రి అవుతారని.. అదే బీఆర్ఎస్‌ని గెలిపిస్తే కేసీఆర్, కేటీఆర్ ముఖ్యమంత్రి అవుతారని దుబ్బాక బీజేపీ అభ్యర్థి, ఎమ్మెల్యే రఘునందన్‌రావు అన్నారు. దుబ్బాక పట్టణంలో రఘునందన్ రావు ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సీఎం కేసీఆర్ రెండు రోజుల క్రితం దుబ్బాకకు వచ్చి నన్ను తిట్టారు. కట్టిన ఇళ్లు పాడైపోతున్నాయని డబుల్ బెడ్రూమ్ ఇండ్లు ఇప్పిచ్చినందుకా?, దుబ్బాక మీద కేసీఆర్‌కు ప్రేమ ఉంటే వెంకటేశ్వర గుడి, కేసీఆర్ బడి, డబుల్ బెడ్రూమ్ ఇండ్ల ఓపెన్‌కు ఎందుకు రాలేదు. దుబ్బాకకు లైబ్రరీ ఇస్తానని ఇవ్వలేదు కానీ.. రెండు వైన్స్ దుకాణాలు ఇచ్చారు. యువతను చెడగొట్టడాని పబ్బు కావాలని బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి అడుగుతున్నారు. దుబ్బాక చేనేతకు రూ.25 లక్షలు ఇస్తామని ఇంతవరకు ఇవ్వలేదు. రఘునందన్‌వి జూటా మాటలని కేటీఆర్ అంటున్నారు. కానీ కేసీఆర్‌ను మించిన జూటా మాటలు ఎవరికి రావు. అసెంబ్లీలో కేసీఆర్‌ను నిలదీస్తే.. సమస్యలపై ప్రశ్నిస్తే భయమై నన్ను తిడుతున్నారు. దుబ్బాకకు ఏం కావాలో రఘునందన్ రావు చూస్తాడు.. సిద్దిపేటోడు అవసరమా?, రఘునందన్ కొట్లాట పేద ప్రజల కొట్లాట. దుబ్బాక నిధులన్ని సిద్దిపేటకు హరీష్ రావు ఎత్తుకపోయారు. అని విమర్శించారు.

## దొరల తెలంగాణ కావాలా..

# ప్రజల తెలంగాణ కావాలా

- ఫాం హౌజ్‌లో ఉండే ఏకైక సీఎం కేసీఆర్
- బీఆర్ఎస్, ఎంఐఎం ఒక్కటే
- మార్పు కావాలంటే కాంగ్రెస్‌కు ఓటెయ్యాలి
- ప్రియాంక గాంధీ



తెలంగాణ బ్యూరో/ప్రతినిధి: జిల్లాలోని జహీరాబాద్‌లో నిర్వహించిన కాంగ్రెస్ రోడ్ షోలో అగ్రనేత ప్రియాంక గాంధీ, పార్టీ అభ్యర్థి చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఈ రోడ్‌షోకు భారీగా కార్యకర్తలు తరలివచ్చారు. జహీరాబాద్‌లో కార్నర్ మీటింగ్‌లో ప్రియాంక ప్రసంగించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి పాటకు ప్రియాంక గాంధీ స్టెప్పులేసి అందరినీ ఉత్సాహపరిచారు. దొరల తెలంగాణ కావాలో... ప్రజల తెలంగాణ కావాలో తేల్చుకోవాల్సిన సమయం వచ్చిందని ప్రియాంక అన్నారు. దేశంలో ఫామ్ హౌస్‌లో ఉండి పాలించే ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అని విమర్శించారు. దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా ఓవైసీ పోటీ చేస్తారని.. తెలంగాణలో అన్నిచోట్ల ఎందుకు పోటీ చేయరని ప్రశ్నించారు. అక్రమాలతో దేశంలో బీజేపీ (), రాష్ట్రంలో బీఆర్ఎస్ () ధనిక పార్టీలుగా మారాయన్నారు. రూ.16 వేల కోట్లతో విమానాలు, అదాని రుణాలు మాఫీ చేసే మోడీకి పేదల రుణాల మాఫీ గుర్తుకు రాదని విమర్శించారు. కరోనా సమయంలో దేశ ప్రజలు అల్లాడితే మోడీ ఆదుకోవడంలో విఫలం అయ్యారన్నారు. తెలంగాణలో అధికారంలోకి వస్తే 6 గ్యారంటీలు అమలు చేస్తామని అన్నారు. రెండు లక్షల వరకు ఏకకాలంలో రైతుల రుణాలు మాఫీ చేస్తామని హామీ ఇచ్చారు. పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ 24 గంటలు పనిచేస్తుందన్నారు. సీఎం కేసీఆర్‌కు బై బై చెప్పే సమయం ఆసన్నం అయిందని ప్రియాంక గాంధీ వ్యాఖ్యలు చేశారు.

# తెలంగాణలో కాంగ్రెస్ గెలుస్తుంది

### బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటయ్యాయి

### రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్

తెలంగాణ బ్యూరో/ప్రతినిధి: ఐదు రాష్ట్రాలలో ఎన్నికల ప్రచారం ఉంటే మిజోరం ఎందుకు వెళ్ళలేదని బీజేపీ అగ్రనేతలను ఉద్దేశించి రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ అన్నారు. నేడు గాంధీ భవన్‌లో ఆయన మాట్లాడుతూ.. ఢిల్లీలో సర్కార్ ఆటోమోడ్‌లో నడుస్తోందన్నారు. తెలంగాణలో ఆరు గ్యారెంటీలు బాగున్నాయని.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతోందని తెలిసి బీఆర్ఎస్, బీజేపీలు కలిసి పోయాయన్నారు. రాజస్థాన్ లో పేపర్ లీకు కేసులో బాధ్యులపై కఠినంగా వ్యవహరించామన్నారు. ఎన్నికల్లో గెలవడానికి ఈడీని బీజేపీ ప్రయోగిస్తోందన్నారు. అవినీతిలో తెలంగాణ నంబర్ వన్ స్థానంలో ఉందని అశోక్ గెహ్లాట్ పేర్కొన్నారు.

# సోషల్ మీడియాలోనూ పొలిటికల్ యాడ్స్ నో పర్మిషన్

### ఎన్నికల కమిషనర్ వికాస్ రాజ్

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణలో ఎన్నికల ప్రచారం ముగిసిన వెంటనే రాష్ట్ర ఎన్నికల కమిషనర్ వికాస్ రాజ్ కీలక సూచనలు చేశారు. ఇక నుంచి సైలెంట్ టైం ఉంటుందని, ఎవరూ ప్రచార కార్యక్రమాలు నిర్వహించకూడదని తెలిపారు. కనీసం సోషల్ మీడియాలో కూడా ఎలాంటి ప్రచారాలు చేయకూడదని అన్నారు. హైదరాబాద్ లోని ఎన్నికల సంఘం కార్యాలయంలో వికాస్ రాజ్ ప్రెస్ మీట్ నిర్వహించారు. కేవలం అనుమతి పొందిన ప్రకటనలకు ప్రింట్ మీడియాలో మాత్రమే అవకాశం ఉందని స్పష్టం చేశారు. టీవీలు, రేడియోలు, కేబుల్ నెట్వర్కుల్లో ప్రచారం పూర్తిగా నిషేధమని అన్నారు. ఓటరుకు ఇచ్చే స్లిప్పులపై పార్టీల గుర్తులు ఉండకూడదని.. పోలింగ్ ముగిసిన అరగంట తర్వాత వరకు ఎగ్జిట్ పోల్స్ నిషేధం ఉంటాయని ఎన్నికల కమిషనర్ చెప్పారు. ఎన్నికల విధుల్లో ఉన్న 1.48 లక్షల మంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేశారని వివరించారు. రానున్న 48 గంటలు ఎలాంటి ప్రచారాలు చేయకూడదు.

ఎలాంటి ఒపీనియన్ పోల్స్ ఇవ్వకూడదు. పోలింగ్ బూత్ ల వద్ద ఎలాంటి ప్రచారాలు చేయకూడదు. రేపు ఉదయం పోలింగ్ సిబ్బందికి అలెర్ట్ చేస్తున్నాం.. పోలింగ్ మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ చేస్తాం. మనీ, లిక్కర్ పంపిణీ జరగకుండా సీసీటీవీ కెమెరాలతో మానిటరింగ్ చేస్తున్నాం. మాక్ పోలింగ్ కోసం 90 నిమిషాల ముందు ఏజెంట్స్ పోలింగ్ స్టేషన్స్ కి రావాలి. 27,178 మంది ఇంటి దగ్గర నుండే ఓటు వేశారు. 1.48 లక్షల మంది ఎన్నికల సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్స్ ఇచ్చాం. పోలింగ్ స్టేషన్ లోపల 27,094 వెబ్ కాస్టింగ్ చేస్తున్నాం. పోలింగ్ స్టేషన్ 7,500 వెబ్ కాస్టింగ్ చేస్తున్నాం. 35,655 పోలింగ్ స్టేషన్స్ ఏర్పాటు చేశాం. డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుండి పోలింగ్ స్టేషన్ కు అదే విధంగా రిటర్న్ లో ఎక్కడా ఆగకుండా సూచించిన దారిలోనే సిబ్బంది రావాలి. ఓటు వేయడానికి వెళ్లే వారు ఏదైనా కచ్చితంగా గుర్తింపు కార్డు తీసుకుని వెళ్ళాలి. ఇప్పటిదాకా రూ.770 కోట్లు నగదు సీజ్ చేశాం అని ఎన్నికల కమిషనర్ వికాస్ రాజ్ తెలిపారు.

# ఈవీఎంల తరలింపునకు రూట్ మ్యాప్

పోలింగ్ సిబ్బంది ఉదయం 5.30 నిమిషాలకు వాళ్ల వాళ్ల కేంద్రాల దగ్గర ఉండాలి. ఈవీఎంలను పోలింగ్ ఏజెంట్ లు ముట్టుకోవద్దు. హోం ఓటింగ్ 27,178 మంది ఓటు వేస్తే దాంట్లో 15,990 మంది సీనియర్ సిటిజన్ ఉన్నారు. 1.48 లక్షల మంది బ్యాలెట్ ఓట్లు వేశారు. ఆ ఓటింగ్ ఇవ్వాళ కూడా జరుగుతుంది. 35 వేల పోలింగ్ కేంద్రాలు, 3300 సెక్టార్ లో ఏర్పాటు చేశాం, ప్రతి సెక్టార్ కు ఒక ఇంచార్జి ఉన్నారు. ఈవీఎంలు ల తరలింపు కోసం ప్రత్యేకంగా రూట్ మ్యాప్ తయారు చేశాం. ఎక్కడా ఆగకుండా వెళ్ళాలి. ఓటర్ 12 గుర్తింపు కార్డులలో ఏదైనా చూపించి ఓటు వేయొచ్చు. పోలింగ్ కేంద్రాల వద్దకు మొబైల్ ఫోన్ అనుమతి లేదు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి మూమెంట్, వెహికిల్ ను మానిటరింగ్ చేయాలని డీఈవోలకు ఆదేశాలు ఇచ్చాం. 2018లో పోస్టల్ బ్యాలెట్ 1 లక్ష మంది వేస్తే, ఈసారి 1.5 లక్షలు వేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 144 సెక్షన్ అమలులో ఉంటుంది. ఎక్కడైనా ఐదుగురి కంటే ఎక్కువ గుమిగూడితే కఠినమైన చర్యలు తీసుకుంటాం అని వికాస్ రాజ్ తెలిపారు.



# తెలంగాణ ఎన్నికల పర్వం

# ఆశీర్వాద సభలు సక్సెస్

- ఉత్తేజం నింపిన సీఎం సుడిగాలి పర్యటనలు
- బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రసంగాలకు జేజేలు పలికిన ప్రజలు ● విజయవంతంగా 96 సభలు పూర్తి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా బీఆర్ఎస్ అధినేత సీఎం కేసీఆర్ నియోజక వర్గాల వారీగా నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలు జన ప్రభంజనంతో విజయవంతమయ్యాయి.ఏ సభ చూసినా తండోపతండాలుగా తరలివచ్చిన ప్రజలు,బీఆర్ఎస్ జిందాబాద్, కేసీఆర్ జిందాబాద్, కారుగుర్తుకే మనఓటు అంటూ నినదించారు.ప్రజల హర్షాతిరేకాల నడుమ బీఆర్ఎస్ అధినేత , సీఎం కేసీఆర్ రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించి 96 ప్రజా ఆశీర్వాద సభలను పూర్తిచేశారు. ప్రతి సభలో కళాకారుల ఆటపాటలు ఉర్రూతలూగించాయి. ఉత్తేజాన్ని నింపే ప్రసంగంతో ప్రజలను నిజానిజాలు తెలుసుకుని చర్చకు పెట్టాలని కేసీఆర్ ప్రతీ సభలోనూ సూచించారు.ప్రజాస్వామ్యంలో మరింత పరిణతి అవసరమని , ఎన్నికలొస్తే ఆగమాగం కావద్దని కేసీఆర్ పదేపదే చెబుతూ ప్రజలను సరైన దిశగా ఓటు హక్కు వినియోగించుకోవడంలో చైతన్యం చేస్తూ వచ్చారు. ఒక పక్క బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, అమలు పరుస్తున్న పథకాలను ప్రజలకు వివరిస్తూనే ప్రతిపక్షపార్టీ కాంగ్రెస్ అధికారంలో ఉన్న రోజుల్లో తెలంగాణ దుర్భర పరిస్థితిని వివరించారు. తెలంగాణకు నష్టం తెచ్చిందే కాంగ్రెస్ అంటూ ప్రజలకు మరోసారి గుర్తుచేస్తూనే ఇందిరమ్మ రాజ్యంలో తెలంగాణ ఉద్యమకారులను చంపిన విషయాన్ని ప్రజల ముందుంచారు. అదేవిధంగా తెలంగాణ కోసం ఉద్యమిస్తున్న సమయంలో కాంగ్రెస్ మోసం చేసిన తీరును వివరించారు. దీనివల్ల జరిగిన బలిదానాలను చెప్పారు. కేసీఆర్ చచ్చుడో, తెలంగాణ వచ్చుడో అంటూ దీక్షకు దిగిన సందర్భాన్ని గుర్తు చేశారు. పాలమూరు -రంగారెడ్డి ప్రాజెక్టు విషయం, పాలమూరు ప్రజలకు జరిగిన నష్టాలను ప్రజలకు ప్రజా ఆశీర్వాద సభల్లో కేసీఆర్ మరోసారి గుర్తు చేశారు.కాంగ్రెస్ వస్తే 24 గంటలు కరెంటు ఉండదని, మూడు గంటలు కరెంటు చాలని పీసీసీ అధ్యక్షుడు చేసిన వ్యాఖ్యలను ప్రజలకు ప్రతి సభలో కేసీఆర్ వివరించారు. ధరణి ని బంగాళాఖాతంలో కలువుతామని భట్టి విక్రమార్కతో పాటు రాహుల్ గాంధీ అన్న మాటలను పదేపదే ప్రజా ఆశీర్వాద సభల్లో ప్రస్తావించారు. 24 గంటలు కరెంటు ఉండాలా? ధరణిని బంగాళాఖాతంలో కలుపాలా? అని ప్రజలను ప్రశ్నిస్తే సభలో ఉన్న ప్రతి ఒక్కరూ ఉండాలని చెప్పడం గమనార్హం. అదేవిధంగా రైతుబంధు వేస్ట్ అని మాజీ పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నాడని చెబుతూనే రైతుబంధు ఉండాలా? వద్దా? అని ప్రజలను ప్రశ్నించిన కేసీఆర్ ప్రజల నుండి ఉండాలనే సమాధానం రాబట్టారు. సంక్షేమ పథకాలపై ముఖ్యంగా పెన్షన్లపై ప్రజల నుంచి ఆమోదం పొందారు. ఈ రకంగా ప్రజలకు కాంగ్రెస్ అధికారంలోకి వస్తే వచ్చే కష్టాలను వివరించారు. 32 రోజుల్లో 96 ప్రజా ఆశీర్వాద సభల్లో పాల్గొన్న సీఎం కేసీఆర్

ఎన్నికల ప్రక్రియలో భాగంగా ప్రజల్లో చైతన్యం వచ్చేలా రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ గారు ప్రజా ఆశీర్వాద సభలు ఏర్పాటు చేసి అందులో పాల్గొని తమ అభ్యర్థిని, తమ పార్టీనీ గెలిపించాలని కోరారు. ముందుగా గత ఎ న్నికల మాదిరిగానే హుస్నాబాద్ నియోజకవర్గంలో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో అక్టోబర్ 15, 2023న పాల్గొని వరుసగా ఒక్కో రోజు రెండు నుంచి నాలుగు సభల్లో పాల్గొని ప్రజలకు అర్థమయ్యేలా ప్రసంగించారు.

అక్టోబర్ 15న హుస్నాబాద్ మొదటిది కాగా వరుసగా 16న జనగాం, భువనగిరి 17న సిరిసిల్ల, సిద్ధిపేట 18న జడ్చర్ల, మేడ్చల్ 26న అచ్చంపేట, వనపర్తి. మునుగోడు 27న పాలేరు, మహబూబాబాద్, వర్ధన్నపేట 29న కోదాడ, తుంగతుర్తి, ఆలేరు 30న జుక్కల్, బాన్సువాడ, నారాయణఖేడ్ 31న హుజూర్ నగర్, మిర్యాలగూడ, దేవరకొండ నవంబర్ 1న సత్తుపల్లి, ఇల్లెందు 2న నిర్మల్, బాల్కొండ, ధర్మపురి 3న భైంసా(ముధోల్), ఆర్మూర్, కోరుట్ల 5న కొత్తగూడెం, ఖమ్మం. 6న దేవరకొండ, గద్వాల, మక్తల్, నారాయణపేట, 7న చెన్నూర్, మంథని, పెద్దపల్లి. 8న సిర్పూర్, ఆసిఫాబాద్, బెల్లంపల్లి నియోజకవర్గాల్లో ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద సభల్లో పాల్గొన్నారు.

నవంబర్ 9న గజ్వేల్ తోపాటు కామారెడ్డిలో తన నామినేషన్ వేసిన కేసీఆర్ కామారెడ్డిలో ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాదసభలో పాల్గొని ప్రసంగించారు.నవంబర్ 13న దమ్మపేట(అశ్వారావుపేట) ప్రజా ఆశీర్వాదసభలలో పాల్గొని అదేరోజు బూర్గంపాడు (భద్రాచలం, పినపాక నియోజకవర్గాలు) ప్రజా ఆశీర్వాద సభతోపాటు నర్సంపేట జరిగిన సభలో పాల్గొన్నారు. మరసటి రోజు పాలకుర్తి, హాలియా(నాగార్జునసాగర్), ఇబ్రహీంపట్నం, 15న బోధన్, నిజామాబాద్, ఎల్లరెడ్డి, మెదక్, నవంబర్ 16న ఆదిలాబాద్, బోథ్, నిజామాబాద్ రూరల్, నర్సాపూర్ , 17న కరీంనగర్, చొప్పదండి, హుజురాబాద్, పరకాల, 18న చేర్యాల(జనగాం), 19న అలంపూర్, కొల్లాపూర్, నాగర్ కర్నూల్, కల్వకుర్తి, 20న మానకొండూర్, స్టేషన్ ఘన్ పూర్, నకిరేకల్, నల్గొండ, 21న మధిర, వైరా, డోర్నకల్, సూర్యపేట, 22న తాండూరు, కొడంగల్, మహబూబ్ నగర్,పరిగి 23న మహేశ్వరం, వికారాబాద్, జహీరాబాద్, పటాన్ చెరు, 24న మంచిర్యాల, రామగుండం, ములుగు, భూపాలపల్లి, 26న ఖానాపూర్, జగిత్యాల, వేములవాడ, దుబ్బాక, 27న షాద్ నగర్, చేవేళ్ల, అంథోల్, సంగారెడ్డి చివరి రోజైన నవంబర్ 28న వరంగల్(ఈస్ట్ అండ్ వెస్ట్) చివరిగా గజ్వేల్ ప్రజా ఆశీర్వాద సభతో ముఖ్యమంత్రి ప్రజా ఆశీర్వాద సభలు 96 విజయవంతంగా ముగిసాయి. ప్రతి సభ జనసంద్రాన్ని తలపించింది.

# అలుపెరగని ట్రబుల్ షూటర్

- తెలంగాణ జనంపై చెరగని ముద్ర ● 60 రోజుల్లో హరీశ్ రావు సుడిగాలి పర్యటనల జోరు ● విస్తృతంగా నియోజకవర్గాల్లో పర్యటనలు
- 80 పైగా ప్రచార సభలు, రోడ్ షోల నిర్వహణ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్ : భారత రాష్ట్ర సమితి పార్టీలో ట్రబుల్ షూటర్ గా పేరు సంపాదించిన తెలంగాణ రాష్ట్ర ఆర్థిక ,వైద్య ,ఆరోగ్య శాఖల మంత్రి తన్నీరు హరీష్ రావు ఎన్నికల ప్రచారంలో తనదైన ముద్రను చాటుకున్నారు. పార్టీ తరఫున ప్రచారంలో, ఓటర్లను ఆకట్టుకోవడంలో విజయం సాధించారు. హరీష్ రావు అంటే ఒక బ్రాండ్ అని, కేసీఆర్ కు అత్యంత విశ్వసనీయమైన నేత అని మరోసారి చాటుకున్నారు. తక్కువ సమయంలో హరీష్ రావు మధ్య మధ్యలో తన నియోజకవర్గమైన సిద్దిపేటలో ప్రచారం చేస్తూనే , మరోవైపు రాష్ట్ర వ్యాప్తంగా సుడిగాలి పర్యటనలు జరిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మంత్రి కేటీఆర్ లతోపాటు భారత రాష్ట్ర సమితి పార్టీకి స్టార్ క్యాంపెనర్లలో ఒకరిగా నిలిచారు.

సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు, ఎన్నికల ప్రచారంలో భాగంగా మంత్రి హరీష్ రావు అక్టోబర్, నవంబర్ నెలలో నియోజకవర్గాల్లో పర్యటించారు. ప్రజా ఆశీర్వాద సభలు, రోడ్ షో లలో పాల్గొని ఆయా జిల్లాల క్యాడర్ లో ఉత్తేజాన్ని నింపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పాలన గురించి, ప్రభుత్వం అందిస్తున్న పథకాల గురించి, మూడోసారి ఎన్నికైతే అమలు చేసే మేనిఫెస్టో గురించి ప్రజలకు వివరించడంలో మంత్రి హరీష్ రావు సఫలీకృతులయ్యారు. ఎన్నికల్లో గెలిస్తే సన్న బియ్యం, రైతు బంధు, 400 రూపాయలకే సిలిండర్ వంటి హామీలను ప్రజలకు వివరించారు. ఆయా నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించాల్సిందిగా కోరారు. రిస్కు వద్దు కారుకే ఓటు గుద్దు అంటూ హరీష్ రావు ఇచ్చిన నినాదాలు ప్రజల్లో మార్మోగుతున్నాయి. కారు, హెలికాప్టర్ ద్వారా ఆయా జిల్లాల్లో జరిపిన హరీష్ రావు పర్యటనలు బిఆర్ఎస్ గెలుపును మరింత దగ్గర చేశాయి. రెండు నెలల పాటు కాలుకు బలపం కట్టుకొని తిరిగిన మంత్రి హరీశ్ రావు, సమయం వృథా కాకుండా ఆయా జిల్లాల కేడర్ తో కారు ప్రయాణాల్లో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రచారం ఒకవైపు నిర్వహిస్తూనే మరోవైపు ప్రతిపక్షాల అసత్య ప్రచారాలు, ఆరోపణలు ఎదుర్కొనేలా తెలంగాణ భవన్, ఇతర జిల్లాల్లో ఎన్నో ప్రెస్ మీట్లు నిర్వహించారు. టీవీ ఛానల్ లో నిర్వహించే డిబేట్లలో పాల్గొని మూడోసారి తెలంగాణ లో బిఆర్ఎస్ సర్కారు ఏర్పాటు అవశ్యత గురించి వివరించారు. ఇదే సమయంలో కాంగ్రెస్ బిజెపి పార్టీలు చేసే తప్పుడు ప్రచారాన్ని అదే వేదికగా తిప్పి కొట్టారు. బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన మీట్ ద ప్రెస్ కార్యక్రమంలో సీఎం కేసీఆర్ విజయం గురించి వివరించారు. జర్నలిస్టులు అడిగిన అనేక ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు.

పలు సంఘాలతో సమావేశాలు నిర్వహించడం జరిగింది. ఉద్యోగ, ప్రైవేటు ఉద్యోగుల, కుల, మత సంఘాలతో మంత్రి హరీశ్ రావు సమావేశం అయ్యారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలు, సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు. మరోసారి తెలంగాణ ప్రభుత్వం వస్తే చేసే కార్యక్రమాల గురించి వివరించారు. బి .ఆర్. ఎస్ కు మద్దతు ఇవ్వాలని, సీఎం కేసీఆర్ ను హ్యాట్రిక్ సీఎం చేయాలని కోరారు. తెలంగాణ భవన్ సహా వివిధ జిల్లాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో మంత్రి హరీష్ రావు సమక్షంలో వేల సంఖ్యలో బిజెపి ,కాంగ్రెస్ కు చెందిన ప్రముఖ నేతలు కార్యకర్తలు పార్టీలో చేరారు. అక్టోబర్ నెలలో పర్యటనలు విస్తృతంగా జరిపారు. మెదక్, తాండూర్, ములుగు, నర్సంపేట, డోర్నకల్, నకిరేకల్, తుంగతుర్తి, మహేశ్వరం, కల్వకుర్తి, దుబ్బాక, గజ్వేల్, మక్తల్, కొడంగల్, దేవరకద్ర, జుక్కల్, నిజామాబాద్ రూరల్, కోరుట్ల, మానకొండూర్, సిద్దిపేట, మంచిర్యాల, చెన్నూరు, జహీరాబాద్, సంగారెడ్డి, ఇబ్రహీంపట్నం, ఖానాపూర్, అదిలాబాద్, స్టేషన్ ఘనపూర్ నియోజక వర్గాల్లో నిర్వహించిన సభల్లో పాల్గొన్నారు.నవంబర్ నెలలో దుబ్బాక, గజ్వేల్, హుస్నాబాద్, మెదక్, ఆందోల్, జహీరాబాద్, సంగారెడ్డి, నర్సాపూర్, పటాన్ చెరు, సిద్దిపేట, మల్కాజ్ గిరి, కూకట్ పల్లి, ఉప్పల్, హుజురాబాద్, ములుగు, బోధన్, ఆర్మూర్, సభలు, రోడ్ షోల్లో పాల్గొన్నారు.

# దటీజ్ కేటీఆర్

- అసెంబ్లీ ఎన్నికల్లో ఆల్‌రౌండర్ పాత్ర ● 60 రోజులు ప్రచారం ● 70 రోడ్ షోలు ● 30 పబ్లిక్ మీటింగ్స్, వివిధ వర్గాలతో సమావేశాలు ● 30 పైగా ప్రత్యేక ఇంటర్వ్యూలు ● 150 పైగా టెలికాన్ఫరెన్స్‌లు ● వేలాది మందితో ప్రత్యేకంగా ముఖాముఖీ కార్యక్రమాలు ● అటు ప్రచారపర్వం, ఇటు పార్టీ వ్యూహరచన ● హైదరాబాద్‌లో పార్టీ గెలుపు కోసం బహుముఖ వ్యూహంతో ముందడుగు ● ప్రచార పర్వంలో సరికొత్త ట్రెండ్‌కు శ్రీకారం ● కామన్ మ్యాన్ నుంచి కార్పొరేట్ దిగ్గజాల వరకు బస్తీవాసుల నుంచి బంజారాహిల్స్ వరకు ప్రతి ఒక్కరి మనసు గెలుచుకుని పవర్‌ఫుల్ లీడర్‌గా ప్రత్యేక గుర్తింపు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: అత్యంత ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర మంత్రి, భారత రాష్ట్ర సమితి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఎన్నికల ప్రచారంలో తనదైన శైలిని ప్రదర్శించారు. వ్యూహాత్మక వైఖరితో ముందుకు సాగుతూ బహిరంగ సభలు, రోడ్ షో లు, ప్రెస్ మీట్ లతో ప్రచారాన్ని రక్తి కట్టించారు.గత 60 రోజులుగా సాగుతున్న ఎన్నికల ప్రచారంలో భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కే .తారక రామారావు పార్టీ తరఫున అన్నీ తానై ముందుకు నడిపించారు. ఒకవైపు ముఖ్యమంత్రి, పార్టీ అధ్యక్షులు కేసీఆర్ తర్వాత అత్యధిక సభలు, రోడ్ షోలు, ర్యాలీలో పాల్గొన్నారు. మరోవైపు పార్టీ ప్రచార ప్రణాళికల నుంచి మొదలుకొని క్షేత్రస్థాయి సమన్వయం వరకు విస్తృతంగా పనిచేశారు.ఎన్నికల షెడ్యూల్ కి ముందే మంత్రి హోదాలో దాదాపు 30 నియోజకవర్గాలు విస్తృతంగా పర్యటించి గత పది సంవత్సరాల్లో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించిన మంత్రి కేటీఆర్, ఎన్నికల షెడ్యూల్ విడుదలైన తర్వాత భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ హోదాలో అటువైపు ప్రభుత్వ పనితీరు, పదేళ్ల అభివృద్ధి ప్రస్థానాన్ని సమర్థంగా వివరిస్తూనే, ప్రత్యర్థి పార్టీలైన కాంగ్రెస్, బిజెపిల పైన తనదైన శైలిలో విరుచుకుపడ్డారు. గత 60 రోజుల నుంచి మరింత విస్తృతంగా పర్యటించి రాష్ట్రం నలుమూలలా జరిగిన భారీ బహిరంగ సభల్లో పాల్గొన్నారు. తన పదునైన ప్రసంగాలతో ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నారు. ముఖ్యంగా మహిళలు, యువత, విద్యావంతులను ఆలోచింపజేసేలా సాగిన కేటిఆర్ ప్రసంగాలు సోషల్ మీడియాలోనూ పెద్దఎత్తున వైరల్ అయ్యాయి.అలాగే అత్యంత కీలకమైన గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న అన్ని నియోజకవర్గాల్లో ప్రచార బాధ్యతను తన భుజాలపై మోసి, ప్రతి నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించారు. ఒక్కొక్క నియోజకవర్గంలో కనీసం రెండు రోడ్ షోలతో పాటు ఎల్బీనగర్ , శేర్లింగంపల్లి , మల్కాజ్ గిరి వంటి పెద్ద నియోజకవర్గాల్లో ఒకే రోజు నాలుగు నుంచి ఐదు రోడ్ షోలలో పాల్గొన్నారు.ఉదయం నుంచి సాయంత్రం వరకు జిల్లాల్లో వివిధ నియోజకవర్గాల్లో రోడ్ షోలు నిర్వహించి ఆ తర్వాత సాయంత్రం నుంచి రాత్రి 10 గంటల వరకు హైదరాబాదులో తన ప్రచార కార్యక్రమాలను కొనసాగించారు. ఒకవైపు జయప్రకాష్ నారాయణ (జేపీ), గోరేటి వెంకన్న, ప్రొఫెసర్ నాగేశ్వర్ వంటి వారితో ప్రత్యేక ఇంటర్వ్యూలు కొనసాగించిన కేటీఆర్ ఆ తర్వాత ప్రభుత్వ ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న యువకులతో ప్రత్యేకంగా ముచ్చటించారు. వారి అభిప్రాయాలు తెలుసుకోవడంతోపాటుప్రభుత్వ నియామక ప్రక్రియను శరవేగంగా పూర్తిచేసేందుకు చేపట్టిన పటిష్టమైన చర్యల గురించి వివరించారు. అలాగే ఓలా ఊబర్, జొమాటో వంటి వాటి ద్వారా సేవలు అందిస్తున్న గిగ్ వర్క్ చేస్తున్న యువకుల దాకా అన్ని వర్గాల వారిని కలువుకుంటూ వారితో సంభాషిస్తూ వారికి భరోసానిస్తూ ముందుకు సాగారు. దీంతో పాటు హైదరాబాదులో ఫస్ట్ టైం ఓటర్లు, ఐటీ ఉద్యోగులు, రియల్ ఎస్టేట్ ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు, దళిత గిరిజన పారిశ్రామికవేత్తలు వంటి వివిధ వర్గాల ప్రముఖులు, ఉద్యోగులు, ప్రజలతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించారు. సమాజంలో సగభాగమైన మహిళలతో ప్రత్యేకంగా నిర్వహించిన సమావేశంలో తెలంగాణ రాష్ట్ర సమితి ప్రభుత్వం మరోసారి గెలిచిన తర్వాత మహిళల కోసం చేపట్టే అనేక కార్యక్రమాలపైన తన ఆలోచనలను పంచుకున్నారు. దీంతోపాటు అటు పలు కుల సంఘాల నాయకులు ప్రతినిధులతో మాట్లాడుతూనే మైనార్టీలతో ప్రత్యేకంగా సమావేశమై గత పది సంవత్సరాలలో ఆయా వర్గానికి జరిగిన లబ్ధిని, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ భవిష్యత్తు ప్రణాళికలను ఆవిష్కరిస్తూ.. వారిలో కొండంత భరోసాను నింపారు.మొత్తం 60 రోజుల పార్టీ ప్రచారంలో అత్యంత హుందాగా పార్టీ ప్రచారాన్ని చేపట్టారు. కేవలం పాజిటివ్ అంశాలే ఈ ఎన్నికల ఎజెండా కావాలన్న సానుకూల ఆలోచనతో పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేయడంతో,ఆ మేరకు మొత్తం క్షేత్రస్థాయి నుంచి కేంద్ర పార్టీ కార్యాలయం వరకు పూర్తి సమన్వయంతో ప్రచారపర్వంలో ప్రత్యర్థులకు అందనంత వేగంగా బీఆర్ఎస్ దూసుకెళ్లింది.దీంతోపాటు ప్రతిరోజు వేలాది మందితో టెలి కాన్ఫరెన్స్ ద్వారా కేటిఆర్ మాట్లాడారు. ఒకవైపు పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థులు, పార్టీ నియమించిన ఇన్చార్జిలు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఏర్పాటు చేసిన వార్ రూమ్ ప్రతినిధులు, పార్టీ సీనియర్ నాయకులు , కార్యకర్తలతో ఎప్పటికప్పుడు టెలి కాన్ఫరెన్స్ ద్వారా దిశా నిర్దేశం చేశారు. వీరితోపాటు పథకాల ద్వారా లబ్ధి పొందిన ప్రజలతో, ఆయా నియోజకవర్గాల్లో ఉన్న ఒపీనియన్ మేకర్లు, ముఖ్యమైన వ్యక్తులతోనూ టెలికాన్ఫరెన్స్ ద్వారా సంభాషించి పార్టీ కోసం వారి మద్దతును కూడగట్టారు. తెలంగాణ ఎవరి చేతిలో ఉంటే పదిలంగా ఉంటుందో ఆలోచించి ఓటువేయాలని కేటిఆర్ ఇచ్చిన పిలుపు ప్రతిఒక్కరిని ఆకట్టుకుంది.

ఒకవైపు తెలంగాణ భవిష్యత్తుకు భరోసా ఇచ్చే ఏకైక పార్టీ భారత రాష్ట్ర సమితి మాత్రమే అని ప్రజలకు గణాంకాలతో సహా వివరించారు. కాంగ్రెస్ పార్టీ మూడు గంటల కరెంటు చాలని, వ్యవసాయానికి 10 హెచ్.పీ, మోటర్లను బిగించాలని రైతు నడ్డివిరిచే చర్యలపై విరుచుకుపడ్డారు.కర్ణాటకలో అడ్డగోలు హామీలిచ్చి ఏవిధంగా అక్కడి ప్రజల్ని కాంగ్రెస్ వంచించిందో ఉదాహరణలతో సహా వివరించారు. కాంగ్రెస్ పార్టీ 60 సంవత్సరాల వైఫల్యాలు, తెలంగాణ రాష్ట్రానికి చేసిన తీవ్ర అన్యాయాలను ప్రజలకు మరోసారి గుర్తుచేశారు. నిన్న అయినా, నేడు అయినా, రేపు అయినా తెలంగాణకు నంబర్ వన్ విలన్ కాంగ్రెస్ మాత్రమేనని, దశాబ్దాల పాటు దగాచేసిన ఆ పార్టీకి ఈ ఎన్నికల్లో మరోసారి గుణపాఠం చెప్పాలని ప్రజలకు పిలువునిచ్చారు.సమైక్యరాష్ట్రంలో 60 ఏళ్లలో జరగని అభివృద్ధిని తెలంగాణ కేవలం పదేళ్ల కాలంలోనే సాధించిందని, ఇది విజన్ ఉన్న నాయకత్వం ఉండటం వల్లే సాధ్యమైందని కేటిఆర్ అడుగడుగునా గుర్తుచేశారు. బుడిబుడి అడుగుల వయసులోనే బుల్లెట్ వేగంతో దూసుకెళ్లిన తెలంగాణ ప్రస్థానం మరింత ముందుకు సాగాలంటే,బీఆర్ఎస్ తోనే సాధ్యమని వివరించారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలందరిపైనా ఉంది కాబట్టి, సంక్షేమాన్ని దీవించి,అభివృద్ధికి పట్టం కట్టాలని ప్రజలకు పిలువునిచ్చారు. తెలంగాణ ఆత్మ తెలిసిన కేసిఆర్ కి మూడోసారి విజయాన్ని అందించి దక్షిణ భారతదేశంలోని హ్యాట్రిక్ సాధించిన తొలి ముఖ్యమంత్రిగా సరికొత్త రికార్డు సాధించేందుకు నడుం కట్టాలని పిలువునిచ్చారు. 60 రోజులపాటు తెలంగాణ ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ పార్టీకి అన్నీ తానై, స్టార్ క్యాంపెయినర్ గా, వర్కింగ్ ప్రెసిడెంట్ గా అన్ని బాధ్యతలు తన భుజాలపైకి ఎత్తుకొని రోజుకి దాదావు 15-18 గంటల వరకు కేటిఆర్ చేశారు. ముఖ్యంగా ప్రజల నుంచి లభించిన అపూర్వ స్పందనే తనను ముందుకు నడిపించిందని, ప్రజలకు మంచి చేస్తే, వారు అండగా ఉంటారన్న బలమైన నమ్మకంతో తన క్యాంపెయిన్ సాగిందని, భారత రాష్ట్ర సమితిని మరోసారి ప్రజలు గెలిపిస్తారన్న పూర్తి విశ్వాసం తనకుందని కేటీఆర్ అన్నారు. 14 ఏళ్ల ఉద్యమ ప్రస్థానంలో, 10 ఏళ్ల ప్రగతి ప్రస్థానంలో తమ వెంట నడిచిన తెలంగాణ సమాజం వచ్చే ఎన్నికల్లోనూ బీఆర్ఎస్ పార్టీని గుండెల నిండా ఆశీర్వదించాలని కేటిఆర్ విజ్ఞప్తిచేశారు.



# తెలంగాణ ఎన్నికలు

## విద్యాసంస్థలకు 2 రోజులు సెలవులు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ శాసనసభ ఎన్నికల నేపథ్యంలో బుధ, గురువారాల్లో విద్యాసంస్థలకు రాష్ట్ర ప్రభుత్వం సెలవు ప్రకటించింది. ఈ మేరకు హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ ఉత్తర్వులు జారీ చేశారు. గురువారం రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల పోలింగ్ జరగనుంది. నగరంలోని పలు విద్యాసంస్థల్లో పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. బుధవారం ఆయా పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల సామగ్రిని తరలించనున్నారు. ఈ నేపథ్యంలో విద్యాసంస్థలకు రెండు రోజుల పాటు సెలవు ప్రకటించారు.

# తెలంగాణలో ముగిసిన ప్రచారం

- 144వ సెక్షన్ అమల్లోకి ● 30వ తేదీ సాయంత్రం ఐదు గంటల వరకు అమలులో ఉంటుందని వెల్లడి
- కల్లు, మద్యం దుకాణాలు మూసివేయాలన్న సందీప్ శాండిల్య ● ఎక్కడా ఐదుగురికి మించి గుమికూడదని స్పష్టీకరణ

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ప్రచారం మంగళవారం సాయంత్రం ఐదు గంటలకు ముగిసిన నేపథ్యంలో హైదరాబాద్లో 144వ సెక్షన్ అమలులోకి వచ్చినట్లు సీపీ సందీప్ శాండిల్య చెప్పారు. నేటి సాయంత్రం నుంచి పోలింగ్ జరిగే 30వ తేదీ సాయంత్రం ఐదు గంటల వరకు ఇది అమల్లో ఉంటుందని వెల్లడించారు. కల్లు, మద్యం దుకాణాలు మూసివేయాలని తెలిపారు. ఎక్కడా ఐదుగురికి మించి గుమికూడవద్దన్నారు. పోలింగ్ ముగిసేవరకు 144వ సెక్షన్ అమల్లో ఉంటుందని తెలిపారు. ఈ మేరకు మూడు కమిషనరేట్ల కమిషనర్లు ఆదేశాలు జారీ చేశారు.




MUTHOOT FINCORP LTD. | బంగారం వేలం ప్రకటన

Regd. Office: Muthoot Centre, TC No 27/3022, Punnen Road, Thiruvananthapuram, Kerala, India - 695001. CIN : U65929KL1997PLC011518, Ph: +91 471 4911400, 2331427

దిగువ శాఖలనుండి 31.12.2022 & MSGL, SPL-16, One plus, Guide Prepaid, Super value, ADGL and all other 6 months tenure Gold loans up to 31.03.2023 and MSGB, SME Suvarna & EMI due up to 30.09.2023 వరకు బంగారు నగలపై రుణం తీసుకున్నవారందరికీ ఈ నోటీసు మూలంగా తెలియజేయునది ఏమనగా తాకట్టు పెట్టిన నగలు విడిపించుకునే గడువు ముగిసినందువలన మరియు పలుసార్లు నోటీసులు పంపబడినా విడిపించుకోనందువలన తాకట్టు పెట్టబడిన ఆభరణాలు 07.12.2023 ఉ.10.00 గంటల నుండి వేలం వెయ్యబడతాయి.

**ASIFABAD DISTRICT - ASIFABAD:** F6733, F6735, F6756, F6852, F6916, F6967, F7064, F7118. **SIRPUR KHAGAZNAGAR:** F4132, F4229, F4342. **PEDDAPALLY DISTRICT - DHARMARAM-KARIM NAGAR:** F13591, F13643, F13661, F13718, F13746, F13797, F13831, F13846, F13910, F13918, F13921, F13936, F13945, F13961, F13989, F14129, F14144, F14189, F14204.**GODAVARIKHANI:** F19588, F19682, F22812, F23644, F24231, F24626, F25900, F26035, F26063, F26146, F26149, F26168, F26199, F26218, F26299, F26319, F26332, F26425, F27482. **MANTHANI-KARIM NAGAR:** F16554, F16561, F16710, F16864, F16893, F17108. **PEDDAPALLY:** F17019, F18587, F19467, F23343, F23355, F23372, F23449, F23474, F23515, F23528, F23636, F23639, F23665, F23690, F23701, F23708, F23730, F23759, F23776, F23834, F24025, 24061. **RAJANNA SIRISILLA DISTRICT - KARIMNAGAR - VEMULAVADA:** F16032, F16168, F16274. **SIRISILLA:** F19896, F20144.

వేలం సంబంధిత శాఖలలో నిర్వహించబడుతుంది. ఒకవేళ ఏదైనా కారణాల వలన ఆరోజు వేలం ముగియనట్లయితే, 19.12.2023 ఉ.10.00 గం.లకు **PEDDAPALLY:** Muthoot FinCorp Ltd., First Floor, Kumar Yadav Complex, 25631, Kaman Road, Above Axis Bank, Peddapally, Telangana - 505172. **ASIFABAD:** Muthoot FinCorp Ltd., First Floor, Gandham Murali Mohan, Asifabad, Telangana - 504293. **SIRISILLA:** Muthoot FinCorp Ltd., First Floor, Bairi Vajaranarayana Complex, 12-9-22 To 24, Near Old Bustand, Near Id Bustand , Sirisilla, Telangana - 505301. లో వేలం వెయ్యబడతాయి. వేలంలో పాల్గొనే వేలందారులు తమ ఫోటో ఐడి కార్డు, ప్యాన్ కార్డుని చూపించాలి. వేలంపాట పాడినవారు నగదు మొత్తాన్ని RTGS ద్వారా కంపెనీ ఖాతాకు బదిలీ చెయ్యాలి. ముథూట్ ఫిన్‌కార్ప్ లిమిటెడ్

MUTHOOT FINCORP LTD. | బంగారం వేలం ప్రకటన

Regd. Office: Muthoot Centre, TC No 27/3022, Punnen Road, Thiruvananthapuram, Kerala, India - 695001. CIN : U65929KL1997PLC011518, Ph: +91 471 4911400, 2331427

దిగువ శాఖలనుండి 31.12.2022 & MSGL, SPL-16, One plus, Guide Prepaid, Super value, ADGL and all other 6 months tenure Gold loans up to 31.03.2023 and MSGB, SME Suvarna & EMI due up to 30.09.2023 వరకు బంగారు నగలపై రుణం తీసుకున్నవారందరికీ ఈ నోటీసు మూలంగా తెలియజేయునది ఏమనగా తాకట్టు పెట్టిన నగలు విడిపించుకునే గడువు ముగిసినందువలన మరియు పలుసార్లు నోటీసులు పంపబడినా విడిపించుకోనందువలన తాకట్టు పెట్టబడిన ఆభరణాలు 07.12.2023 ఉ.10.00 గంటల నుండి వేలం వెయ్యబడతాయి.

**CHOPPADANDI-KARIM NAGAR:** F18999, F19094, F19249, F19274, F19336, F19363, F19452, F19540, F19620. **HUZURABAD-WARANGAL ROAD:** F22976, F23147, F23276, F23366, F23445, F23516, F23561. **JAMMIKUNTA-KARIMNAGAR:** F6157, F6190, F6343, F6344. **KARIM NAGAR-CIVIL HOSPITAL ROAD:** F12561, F12635, F12636, F12691, F12751, F12958, F9554. **KARIM NAGAR-JAGITIAL ROAD:** F13135, F13169, F13202, F13203, F13228, F13229, F13248, F13252, F13303, F13305, F13306, F13333, F13338, F13366, F13388, F13443, F13448, F13462. **KARIM NAGAR-MANCHAIRAL ROAD:** F16903, F17093, F17107, F17119, F17199, F17204, F17239, F17269, F17301, F17303, F17354. **KARIMNAGAR-MANKAMMA THOTA:** F16941, F21180, F21206, F21249, F21270, F21332, F21372, F21474, F21653, F22615, F22616. **KARIMNAGER:** F50854, F56969, F57270, F57425, F57432, KMGR#131/T5-MG. **KOTHIRAMPUR-KARIM NAGAR:** F13037, F14387, F14471, F14621, F14653, F14662, F14672, F14677.

వేలం సంబంధిత శాఖలలో నిర్వహించబడుతుంది. ఒకవేళ ఏదైనా కారణాల వలన ఆరోజు వేలం ముగియనట్లయితే, 19.12.2023 ఉ.10.00 గం.లకు Muthoot FinCorp Ltd., Ground Floor, Y N Rao Complex, 3-1-856, CVRN Road, Opposite Mission Hospital, Karimnagar, Telangana - 505001. లో వేలం వెయ్యబడతాయి. వేలంలో పాల్గొనే వేలందారులు తమ ఫోటో ఐడి కార్డు, ప్యాన్ కార్డుని చూపించాలి. వేలంపాట పాడినవారు నగదు మొత్తాన్ని RTGS ద్వారా కంపెనీ ఖాతాకు బదిలీ చెయ్యాలి. ముథూట్ ఫిన్‌కార్ప్ లిమిటెడ్

# పరిగిలో పాగా వేసేదెవరో?





వికారాబాద్ జిల్లాలో జనరల్ రిజర్వ్‌డ్ నియోజకవర్గమైన పరిగి సెగ్మెంట్‌లో ఈ ఎన్నికల్లో ఎవరూ పాగ వేస్తారో అనే చర్చ నడుస్తుంది.గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి టిఆర్ఆర్‌పై బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల మహేష్ రెడ్డి గెలిచారు.మరి ఈ ఎన్నికల్లో పరిగి ప్రజల తీర్పు ఎలా ఉంటుందోనని చర్చ కొనసాగుతుంది.ఈ ఎన్నికల్లో ప్రధానంగా రెండూ ప్రధాన పార్టీల అభ్యర్థుల మద్యే పోటీ ఉండనుంది.ఇరూ పార్టీల నేతలు వలస ఓటర్లపైనే గెలుపు ఆశలు పెట్టుకున్నారు.పరిగి నియోజకవర్గానికి చెందిన ప్రజలు ఇతర రాష్ట్రల్లో ఉండటంతో వారి కోసం ప్రత్యేక వాహనాలు పంపించి మరి వలస ఓటర్లను తీసుకొచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.అంతేకాకుండా బస్సులు, ట్రైన్ లో వచ్చేవారి రాను పోను ఖర్చులు అభ్యర్థులే భరిస్తారు. వలస ఓటర్లకు కేరాఫ్ గా పరిగి సెగ్మెంట్ ఉంది. దీని పరిధిలో పూడూరు, కులకచర్ల, దోమ, చౌడాపూర్, మహ్మదాబాద్, గండీడ్, పరిగి మండలాలు ఉండగా ఇక్కడి ప్రజలు హైదరాబాద్, ముంబై, పుణె నగరాలతో పాటు సౌదీ, కువైట్ తదితర గల్ఫ్ దేశాలకు ఉపాధికి వలస పోతుంటారు.అయితే పరిగి సెగ్మెంట్ లో బీసీలు, ఎస్సీ ఓటర్లుకీలకంగా ఉండగా 60శాతానికి పైగా వీరే ఉంటారు. బీసీల్లో అధికంగా ముదిరాజ్ సామాజికవర్గానికి చెందిన ఓట్లు దాదాపు 65 వేలు, ఎస్సీలవి 40 నుంచి 50 వేలు ఉంటాయి. గెలుపు ఓటములను డిసైడ్ చేసేది వీరే. ఆయావర్గాల ఓటర్లపైనే అన్ని పార్టీలు ఎక్కువగా ఫోకస్ చేస్తాయి. వీరి ఓట్లు నిర్ణయాత్మకంగా ఉండగా అభ్యర్థులు ఎవరైనా తమకు వారి ఓట్లు పడితే చాలు గెలుపు తమదే అనే ధీమాతో ఉంటారు.ఈ ఎన్నికల్లో పరిగి సెగ్మెంట్ నుంచి బీఆర్ఎస్ అభ్యర్థి,ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి రాంమోహన్ రెడ్డి, బీజేపీ అభ్యర్థి మారుతి కిరణ్ పోటీలో నిలిచారు. అయితే బీఆర్ఎస్, కాంగ్రెస్ మద్యే గట్టి పోటీ ఉంది.ఆయా పార్టీల క్యాండిడేట్లు ముమ్మరంగా ప్రచారం కొనసాగిస్తున్నారు. అయితేఅధికార బీఆర్ ఎస్ నుంచి పెద్ద లీడర్లు పార్టీని వీడటం ఆ పార్టీకి పెద్ద మైనస్ అయింది. పరిగి, కులకచర్ల, దోమ మండలాల్లో దాదాపు బీఆర్ఎస్ఇ ఖాళీ అయింది. గతంలో ఇక్కడి నుంచి మంత్రిగా ప్రాతినిథ్యం వహించిన దివంగత నేత కమతం రాంరెడ్డి కొడుకు మొన్నటివరకు బీఆర్ ఎస్ లో ఉండి, కాంగ్రెస్ లో చేరారు. దోమ ఎంపీపీ, కులకచర్ల ఎంపీపీ, పరిగి వైస్ ఎంపీపీ,పలువురు సర్పంచులు బీఆర్ఎస్ ను వీడి హస్తం గూటికి చేరారు.ఇరూ పార్టీల మధ్యే ప్రధాన పోటీ కనిపిస్తుంది.మరి పరిగి ప్రజలు ఎవరి వైపు మద్దతు ఇస్తారో చూడాలి.

ఎమ్మెల్యే మహేష్ రెడ్డిపై భూ కబ్జా,ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఇష్టానుసరంగా ఇచ్చారనే ఆరోపణాలు....

ఎమ్మెల్యే మహేష్ రెడ్డిపై భూ కబ్జా,ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇష్టానుసరంగా ఇచ్చారనే ఆరోపణలు ఉన్నాయి. వాటిపై సొంత పార్టీ నేతలు కూడా విమర్శిస్తున్నారు. అయితే మహేశ్ రెడ్డి ప్రభుత్వ పథకాలపై పూర్తి నమ్మకం పెట్టుకొని ప్రచారం చేస్తున్నారు. తన తండ్రి హరీశ్వర్ రెడ్డి మరణం కూడా ఈ ఎన్నికల్లో మహేశ్ రెడ్డిపై ప్రభావం చూపనుంది. 2018 ఎన్నికల్లో మహేశ్ రెడ్డి తరఫున ఆయన తండ్రి హరీశ్వర్ రెడ్డి ప్రచారం చేసి గెలిపించారు.

కాంగ్రెస్ అభ్యర్థి టిఆర్ఆర్ ప్రజలకు అందూబాటులో ఉండరని అభియోగాలు .....

కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేస్తున్న టి.రాంమ్మోహన్ రెడ్డి ప్రజలకు అందుబాటులో ఉండరనే ఆరోపణాలు బలంగా వినిఫిస్తున్నాయి.అంతేకాకుండా ఏదైనా సమస్యలు తెలుపుకునేందుకు తన వద్దకు వచ్చే ప్రజలను గంటల తరబడి కూర్చోబెట్టి వెయిటింట్ చేయిస్తారనే ఆరోపణాలు బలంగా ఉన్నాయి.కాని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ జోష్ కనిఫిస్తుండటంతో కాంగ్రెస్ గ్యారంటీలతో జనంలోకి వెళ్తున్నారు.

బీజేపీ అభ్యర్థి మారుతి కిరణ్ బునేటి స్థానికేతరుడు కావడమే ప్రధాన సమస్య.....

బీజేపీ పార్టీ నుంచి పోటీ చేస్తున్న మారుతి కిరణ్ బూనేటి స్థానికేతరుడు కావడంతోనే బీజేపీ కి ఓట్లు రాకపోవడానికి ప్రధాన సమస్యగా కనిఫిస్తుంది.అంతేకాకుండా బీజేపీ అభ్యర్థికి స్థానిక నాయకులు కూడా సహకరించడం లేదని తెలుస్తుంది.ప్రచారంలో కూడా ఆయన వెనుకంజాలో ఉన్నట్లు తెలుస్తుంది.

# తాండూరు బాద్‌షా ఎవరో?





తాండూర్ సెగ్మెంట్ మొదటి నుంచి కాంగ్రెస్ క్కుకంచుకోటగా ఉంది. 1962 నుంచి ఆ పార్టీ వరుసగాగెలుస్తూ వస్తుంది. అయితే..1999లో తొలిసారిగెలిచి మంత్రి పట్నం మహేందర్రెడ్డి తన సత్తాచాటారు. అనంతరం టీడీపీ నుంచి వరుసగా మూడుసార్లు, 2014 లో బీఆర్ఎస్ నుంచి గెలిచిన ఆయనతాండూరును తన అడ్డాగా మార్చుకున్నారు. ఉమ్మడిరంగారెడ్డి జిల్లాలో కీలక నేతగా ఎదిగిన మహేందరెడ్డికి 2018లో మాత్రం చేదు ఫలితం ఎదురైంది. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన సిట్టింగ్ఎమ్మెల్యే పైలట్ రోహిత్రెడ్డి చేతిలో ఓటమి చెందారు.అనంతరం రోహిత్ రెడ్డి బీఆర్ఎస్లో చేరారు. పైలట్‌చేరికతో మహేందర్ రెడ్డికి ఇబ్బందిరా కుండా అధిష్టానం ఆయనను ఎమ్మెల్సీ చేసింది. కానీ ఇద్దరి మధ్యసయోధ్య కుదర్చలేకపోయింది. సిట్టింగ్ ఎమ్మెల్యేపార్టీలో చేరినప్పటి నుంచి తాండూరులో గ్రూపురాజకీయం మొదలైంది. చివరకు మహేందర్ రెడ్డికిమంత్రిగా సీఎం కేసీఆర్ అవకాశం కల్పించి పైలట్‌కు మరోసారి టికెట్ కు ఇచ్చారు. ప్రస్తుతం కాంగ్రెస్‌నుంచి మనోహర్ రెడ్డి పోటీలో ఉండగా, బీజేపీ,జనసేన పొత్తులో భాగంగా ఇక్కడ జనసేన అభ్యర్థిశంకర్ గౌడ్ బరిలో నిలిచారు.

వలస ఓటర్లపైనే..

సెగ్మెంట్ లో వలస ఓటర్లు ఎక్కువగా ఉన్నారు. వీరికి కొత్తగా వచ్చిన వలస ఓటర్లు చేరారు. గెలుపుఓటములను డిసైడ్ చేసేది కూడా వీరే. కర్నాటక,మహారాష్ట్రతదితర రాష్ట్రాలతో పాటు తెలంగాణలోని వికారాబాద్, రంగారెడ్డి, మహబూబ్ నగర్ జిల్లాలనుంచి వలస వచ్చి ఉంటున్న ఇక్కడ నివసిస్తున్నారు. అయితే వారు ఎవరికి పట్టం కడుతారనే ఈ సారి సస్పెన్స్ ఉంది.

వర్గపోరుతో అభ్యర్థికి సహకరించట్లే.

బీఆర్ఎస్ ఇద్దరు నేతల ఆధిపత్య పోరుపై ఎన్నోసార్లు అధిష్టానం పంచాయితీ పెట్టింది. ఎప్పటికప్పుడుసమస్యను పరిష్కరించినా.. విభేదాలకు ఫుల్స్టాప్‌మాత్రం పడలేదు. టికెట్ ఇచ్చేందుకు వీరిద్దరూ కలిసినట్లు చెబుతున్నప్పటికి గ్రౌండ్ లో అలాంటి పరిస్థితికనిపించడంలేదు. మంత్రిమహేందర్ రెడ్డి సైతంఇక్కడ కాకుండా పక్క సెగ్మెంట్లలోనే ప్రచారం చేస్తున్నారు. ఆయన సతీమణి, వికారాబాద్ జిల్లా జెడ్పీచైర్ పర్సన్ సునీతారెడ్డి కూడా వేరే ప్రాంతాలకే పరిమితమైనట్టు కనిపిస్తుంది. బీఆర్ఎస్అభ్యర్థి పైలట్‌పై వ్యతిరేకత బాగా ఉంది. దీనికితోడు మహేందర్‌రెడ్డి వర్గం పెద్దగా సహకరించకపోవడం ఆయనకుపెద్ద తలనొప్పిగా మారింది.

కాంగ్రెస్, టీడీపీల మధ్యే పోరు..

సెగ్మెంట్ ఏర్పాటైనప్పటి నుంచి కాంగ్రెస్ హవా కొనసాగించింది. టీడీపీ ఆవిర్భావం తర్వాత కూడాకొనసాగించింది. 1985, 1989 ఎన్నికల్లో ఎం. చంద్ర శేఖర్ వరుసగా కాంగ్రెస్ నుంచి ఎమ్మెల్యేగాగెలుపొందాడు. అంతకు ముందు వరకు అతడి సోదరుడు ఎం. మాణిక్ రావు గెలుస్తూ వస్తూ.. తనసోదరుడికి అప్పించాడు. ఎం. చంద్రశేఖర్ మరణం తర్వాత మరో సోదరుడు ఎం. నారాయణ రావుబరిలోకి దిగారు. అప్పట్లో 1994లో తొలిసారిగా టీడీపీకి విజయం లభించింది. 1999లో మళ్లీ మాజీమంత్రి అయిన ఎం. మాణిక్ రావు స్వయంగా రంగంలోకి దిగినా ఫలితం దక్కలేదు. 2004లో ఎం.నారాయణరావు విజయం సాధించాడు. దీంతో ఇక్కడ కాంగ్రెస్, టీడీపీ తప్ప మరో పార్టీ గెలవలేదు.మంత్రి మహేందర్ రెడ్డి వరుసగా టీడీపీ నుంచి గెలుపొందగా, 2014లో బీఆర్ఎస్నుంచి విజయంసాధించారు. 2018లో కాంగ్రెస్ చేతిలో ఓటమి చెందారు. ఆ తర్వాత కాంగ్రెస్ ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి బీఆర్ ఎస్ లో చేరారు. ఈసారి ఆయనే పోటీలో ఉన్నారు.

# కొడంగల్ పోరులో హోరాహోరి





కొడంగల్‌లో శాసన సభ ఎన్నికల ప్రక్రియ కీలకదశకు చేరుకుంది. అభ్యర్థుల నామినేషన్‌ల సమర్పణ, పరిశీలన, ఉప సంహరణ పూర్తి కాగా కొడంగల్‌లో బీఆర్ఎస్ తరపున పట్నం నరేందర్‌రెడ్డి, కాంగ్రెస్ తరపున రేవంత్‌రెడ్డి, బీజేపీ తరపున బంటు రమేశ్, బీఎస్పీ అభ్యర్థిగా నర్మదా కిష్టప్ప, ఇండిపెండెంట్ అభ్యర్థులుగా కూర వెంకటయ్య, ప్రభాకర్ ముదిరాజ్, వెంకట్రాములు కొండెటి, గొట్టి ముక్కుల అంజిలయ్య, యం.మధుసూదన్‌రెడ్డి, ప్యాట నరేందర్‌రెడ్డి, ధర్మ సమాజ్ పార్టీ తరపున క్రిష్ణనాయక్, బహుజన్ ముక్తి పార్టీ తరపున రాథోడ్ సూర్యనాయక్, తెలంగాణ రాజ్య సమితి తరపున రాము కొటికేలు బరిలో ఉన్నారు. మొత్తం 13 మంది అభ్యర్థులు బరిలో నిలవగా అందులో ప్రధానంగా బీఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్ పార్టీల మధ్య పోరు రసవత్తరంగా మారింది. ప్రధాన పార్టీల అభ్యర్థులు ముమ్మర ప్రచారంలో దూసుకువెళ్తున్నారు. విజయతీరాన్ని చేరేందుకు వ్యూహాలు పన్నుతున్నారు. ఎత్తులకు పై ఎత్తులు వేస్తూ ముందుకు వెళ్తున్నారు. ఎవరికి వారే గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో కొడంగల్ నియోజకవర్గంలో నెలకొన్న హోరాహోరి పోరుపై ప్రత్యేక కథనం.

నియోజకవర్గంలో 15 సార్లు ఎన్నికలు ....

కొడంగల్ నియోజకవర్గంలో ఇప్పటి వరకు 15 సార్లు ఎన్నికలు జరిగాయి. 1952 నుంచి ఇప్పటి వరకు అత్యధికంగా ఏడు సార్లు కాంగ్రెస్ పార్టీ గెలుపొందగా, ఐదు సార్లు తెలుగుదేశం పార్టీ, రెండు సార్లు స్వతంత్ర అభ్యర్థులు, ఒకసారి బీఆర్ఎస్ అభ్యర్థులు విజయం సాధించారు. గ్రామీణ ప్రాంతాలు ఎక్కువగా ఉన్న కొడంగల్ నియోజకవర్గంలో 12 పర్యాయాలు గుడి, గడి మధ్యనే రసవత్తర పోటీ జరిగింది. 1967లో జరిగిన ఎన్నికల్లో విజయం సాధించిన అచ్చుతారెడ్డి కాసు బ్రహ్మానందరెడ్డి మంత్రి వర్గంలో రెవెన్యూ శాఖ మంత్రిగా స్థానం దక్కించుకున్నారు. ఆ తర్వాత ఇప్పటి వరకు ఎవరికీ మంత్రి పదవులు దక్కలేదు. గుడి వర్గంగా పేరొందిన దివంగత నందారం వెంకటయ్య 4 పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఆయన చనిపోవడంతో జరిగిన ఉప ఎన్నికలో ఆయన కుమారుడు నందారం సూర్యనారాయణ టీడీపీ తరపున పోటీ చేసి గెలుపొందారు. గడి వర్గంగా పేరొందిన ఆర్.గురునాథ్‌రెడ్డి ఐదు పర్యాయాలు కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసి సత్తా చాటుకున్నారు. అనంతరం నందారం సూర్యనారాయణ రోడ్డు ప్రమాదంలో చనిపోవడంతో టీడీపీ నుంచి పోటీ చేసేందుకు ధీటైన అభ్యర్థులు లేకపోవడంతో అప్పట్లో ఎమ్మెల్సీగా కొనసాగిన ప్రస్తుత టీపీసీసీ అధ్యక్షుడు ఏ.రేవంత్‌రెడ్డి టీడీపీ తరపున పోటీ చేసి కాంగ్రెస్ అభ్యర్థి గురునాథ్‌రెడ్డిపై గెలుపొందడంతో కొడంగల్‌లో రాజకీయాలు మారిపోయాయి. ఆ తర్వాత 2014 ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున దివంగత విఠల్‌రావుకు అవకాశం దక్కగా గురునాథ్‌రెడ్డి బీఆర్ఎస్ తరపున పోటీ చేశారు. త్రిముఖ పోరులో రేవంత్‌రెడ్డి గెలుపొందారు. 2018 ఎన్నికల్లో బీఆర్ఎస్ తరపున ప్రస్తుత మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి సోదరుడు పట్నం నరేందర్‌రెడ్డికి స్థానిక మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి మద్దతు తెలపడంతో టికెట్ దక్కింది. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున బరిలో నిలిచిన రేవంత్‌రెడ్డి ఓడిపోయారు. పట్నం నరేందర్‌రెడ్డి విజయం సాధించారు.

5 సార్లు ఎమ్మెల్యేగా గురునాథ్‌రెడ్డి రికార్డు.....

కొడంగల్ మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి ఇటీవల తిరిగి సొంత గూటికి కాంగ్రెస్ పార్టీలో చేరారు. 5 పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలుపొంది రికార్డు సృష్టించారు. 25 ఏళ్లు ఎమ్మెల్యేగా కొనసాగి ఎదురులేని నేతగా పేరు తెచ్చుకున్నారు. మొదట కొడంగల్ పంచాయతీ సర్పంచ్‌గా రాజకీయ జీవితాన్ని ప్రారంభించిన గురునాథ్‌రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా అంచెలంచెలుగా ఎదుగుతూ ఎమ్మెల్యే స్థాయికి చేరారు. 1978లో స్వతంత్ర అభ్యర్థిగా గెలుపొందిన గురునాథ్‌రెడ్డి 1988 నుంచి 1989, 1999, 2004 ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున పోటీ చేసి విజయం సాధించారు. 1972లో స్వతంత్ర అభ్యర్థిగా గెలుపొందిన నందారం వెంకటయ్య టీడీపీ తరపున 1985, 1994లో ఆయన కుమారుడు దివంగత నందారం సూర్యనారాయణ గెలుపొందారు. 2009, 2014 ఎన్నికల్లో రేవంత్‌రెడ్డి టీడీపీ తరపున పోటీ చేసి గెలుపొందగా 2018లో బీఆర్ఎస్ అభ్యర్థి పట్నం నరేందర్‌రెడ్డి విజయం సాధించారు.

తెలంగాణ కర్నాటక సరిహద్దులో..

కొడంగల్ నియోజకవర్గం తెలంగాణ, కర్నాటక సరిహద్దులో ఉంది. గతంలో కర్నాటక రాష్ట్రం గుల్బర్గ జిల్లాలో ఉండేది. ఆ తర్వాత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో చేరింది. అప్పట్లో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా పరిధిలో ఉండే కొడంగల్ 6 మండలాలు కొడంగల్, కోస్గి, బొంరాస్‌పేట్, మద్దూర్, దౌల్తాబాద్, దామర్‌గిద్దలతో కలిపి తాలూకాగా ఉండేది. ఆ తర్వాత కొడంగల్ నియోజకవర్గం నుంచి దామర్‌గిద్ద గ్రామం నారాయణపేట తాలూకాలో విలీనమైంది. జిల్లాల పునర్విభజనలో భాగంగా నియోజకవర్గంలోని కోస్గి, మద్దూర్ మండలాలు నారాయణపేట జిల్లాలో చేరగా, కొడంగల్, బొంరాస్‌పేట్, దౌల్తాబాద్ ప్రాంతాలు వికారాబాద్ జిల్లాలో కొనసాగుతున్నాయి. ఇటీవల నూతన మండలాల ఏర్పాటులో భాగంగా నియోజకవర్గంలో మూడు కొత్త మండలాలు ఏర్పడ్డాయి. అందులో వికారాబాద్ జిల్లాలో దుద్యాల, నారాయణపేట జిల్లాలో కొత్తపల్లి, గుండుమాల్ మండలాలుగా ఏర్పడగా ప్రస్తుతం నియోజకవర్గంలో ఎనిమిది మండలాలు ఉన్నాయి. ఈ సారి ఎన్నికల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్య బలమైన పోటీ నెలకొంది. అవినీతి, అక్రమాలకు తావులేని నీతివంతమైన పాలన అందిస్తాననే వాగ్దానాలతో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి రేవంత్‌రెడ్డి ప్రచార దూకుడు పెంచారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 గ్యారంటీలను ప్రజల్లోకి తీసుకెళ్లి అధికారంలోకి వచ్చాక అమలు చేస్తామని పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రచారాన్ని ముమ్మరంగా కొనసాగిస్తున్నారు. ఇదీలా ఉండగా గత ఎన్నికల్లో మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి మద్దతుతో గెలుపొందిన పట్నం నరేందర్‌రెడ్డికి ఈ సారి ఎన్నికలు సవాల్‌గా మారిందని చెప్పవచ్చును. పట్నం నరేందర్‌రెడ్డి తరపున మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి నియోజకవర్గంలో ప్రచారం నిర్వహిస్తుండగా, రేవంత్‌రెడ్డి తరపున ఆయన సోదరుడు తిరుపతిరెడ్డితో పాటు మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి కుటుంబ సభ్యులు ప్రచారంలో దూసుకువెళ్తూ ఈ సారి కొడంగల్‌లో రేవంత్‌రెడ్డిని భారీ మెజారిటితో గెలిపిస్తామంటున్నారు. గెలుపే లక్ష్యంగా రాజకీయ, సామాజిక సమీకరణాలతో ధీటైన వ్యూహాలు పన్నుతున్నారు. ఓ వైపు పరస్పర విమర్శలు, జోరుగా ప్రచారం కొనసాగిస్తూ.. మరో వైపు ఓటర్లను ఆకర్షించే ప్రత్యేక కార్యచరణను అంతర్గతంగా అమలు చేస్తున్నారు. నియోజకవర్గంలో రెండు పార్టీల మధ్య బలమైన పోటీ నెలకోవడంతో కొడంగల్‌లో ఈ సారి విజయం ఎవరిని వరిస్తుందో ఈ నెల 30న పోలింగ్, డిసెంబర్ 3న ఫలితాల వెల్లడితో తెలియనుంది.

# మహేశ్వరం ఎవరికి దక్కేనో?





**బీఆర్ఎస్ : పటోళ్ల సబితా ఇంద్రారెడ్డి**

పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి.. దేశంలోనే తొలి మహిళా హోంశాఖ మంత్రిగా.. దివంగత మాజీ హోంశాఖ మంత్రి పట్లోళ్ల ఇంద్రారెడ్డి భార్యగా అందరికీ సుపరిచితమే. భర్త మరణానంతరం..అనూహ్య రీతిలో ఆమె రాజకీయాల్లోకి వచ్చారు.చేవెళ్ల, మహేశ్వరం నియోజకవర్గాల నుంచి సబితారెడ్డి వరుస విజయాలు సాధిస్తూ వచ్చారు, తన నియోజకవర్గాన్నీ అభివృఎద్ధి పథంవైపు నడిపించాలని బీఆర్ఎస్లో చేరారు. ఆమెను ముఖ్యమంత్రి కేసీఆర్ మంత్రివర్గంలోకి తీసుకున్నారు. విద్యాశాఖ బాధ్యతలు అప్పగించారు. ప్రజలకు అమ్మగా అన్నీతానై వ్యవహరిస్తున్నారు. బీఆర్ఎస్ తరపున పోటీలో ఉన్నారు. ఈనెల 30న ఓటేసే ముందు గ్యాస్ బండకు దండం పెట్టి.. కారు గుర్తుకు ఓటు వేయాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి, బీఆర్ఎస్ అభ్యర్థి సబితా ఇంద్రారెడ్డి ప్రచారం చేస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీ తిరిగి అధికారంలోకి వస్తే తుక్కుగూడ మరో మహానగరంగా మారనుందని తెలిపారు. ఫాక్స్కాన్ లాంటి పెద్ద పెద్ద కంపెనీలు ఈ ప్రాంతానికి రానుండటంతో మరో హైటెక్ సిటీగా మారనుందని.. వేలాది మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని చెప్పారు. కాంగ్రెస్, బీజేపీని నమ్మితే మోసపోతామని : బీఆర్ఎస్తోనే సమగ్రాభివృఎద్ధి సాధ్యమని రాష్ట్రంలో అభివృఎద్ధి, సంక్షేమ పథకాలు కొనసాగించేందుకు బీఆర్ఎస్ పార్టీని మరోమారు గెలిపించాలని కోరుతూ ప్రచారం చేస్తున్నారు.

**బీజేపీ : అందెల శ్రీరాములు యాదవ్**

మహేశ్వరంలో బీజేపీ గెలుపు ఖాయమైందని ఆ పార్టీ అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్ ధీమా వ్యక్తంచేశారు. . బీఆర్ఎస్, కాంగ్రెస్ కుటుంబ పార్టీలని ఆ రెండు పార్టీలకు అవినీతికి కేరాఫ్ అని ప్రచారం ముమ్మరం చేసారు.. ప్రజలు ఆ పార్టీలను బొంద పెడతారని,. బీజేపీతోనే సామాజిక తెలంగాణ సాధ్యమన్నారు. బీజేపీతోనే సుస్థిరమైన పాలన వస్తుందన్నారు. . అందెల కు మద్దతు గా యువత పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అందెల మాట్లాడుతూ.. పార్టీలు మారుతున్న వ్యక్తులకు ఓటు అనే ఆయుధం తోనే తగిన బుద్ధి చెప్పాలని ప్రజలకు పిలువునిచ్చారు. మహేశ్వరం నియోజకవర్గం లో బీజేపీ ని ప్రజలు అక్కున చేర్చుకుంటున్నారని, బీజేపీ అధికారంలోకి రాగానే మీర్ పేట్ కార్పొరేషన్ లో పెంచిన పన్నుల తగ్గింపు కు కృఎషి చేస్తానని స్థానికులకు హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో ప్రజలందరికీ నిరంతరం అందుబాటులో ఉంటానన్నారు

**కాంగ్రెస్ : కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి**

మహేశ్వరం నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి ప్రచారంలో దూసుకుపోతున్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 గ్యారంటీలని ప్రజలకు వివరిస్తూ బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన మోసాలను ఎండగడుతూ కాంగ్రెస్కు ఓటు వేసి గెలిపించాలని . అభివృఎద్ధి పేరుతో పార్టీ మారిన సబితా ఇంద్రారెడ్డి నియోజకవర్గంలో ఏం అభివృఎద్ధి చేసిందని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కిచ్చన గారి లక్ష్మారెడ్డి ప్రశ్నించారు. ముస్లిం మైనారిటీ సహోదరులు సమస్యలు తెలుసుకొని కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే మార్పు చేసి మీకు ఎలాంటి సమస్యలు లేకుండా చేస్తామని హామీ ఇచ్చారు రాష్ట్రంలో 10 సంవత్సరాలుగా దొరల పాలన సాగుతోందని, దొరల పాలనను అంతంచేసేందుకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాల్సిన సమయం అసన్నమైందని, తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకే ఓటేసి విజయం అందించాలని మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి ఓటర్లను కోరారు . గతంలో కాంగ్రెస్ పంచిన భూములను బీఆర్ఎస్ ప్రభుత్వం నయానో బయానో ఇచ్చి లాక్కున్నారని, పేదల వద్ద తీసుకున్న భూములన్నీ మళ్లీ పేదలకు పంచిపెడతామని తేల్చి చెవుతూ ప్రచారం చేస్తున్నారు.

# వికారాబాద్‌లో విజయం వరించేది ఏవరినో?

రాష్ట్రంలో 1952లో వికారాబాద్ద్విసభ్య నియోజకవర్గంగా ఉంది. జనరల్, ఎస్సీరిజర్వేషన్లు ఉండేవి. జనరల్లో స్వతంత్ర అభ్యర్థిగా దివంగత మాజీ సీఎం మర్రి చెన్నారెడ్డి, ఎస్సీఅభ్యర్థి అరిగె రామస్వామి ఇద్దరూ గెలిచారు. ఉమ్మడిరంగారెడ్డి జిల్లాలో 14 అసెంబ్లీ సెగ్మెంట్లలో ఇదిఒకటి. తెలంగాణ వచ్చాక 2016లో వికారాబాద్‌కేంద్రంగా కొత్త జిల్లా ఆవిర్భవించింది. ఇందులోవికారాబాద్, తాండూరు, పరిగి, కొడంగల్ అసెంబ్లీసెగ్మెంట్లు ఉన్నాయి. వికారాబాద్ సెగ్మెంట్ పరిధిలోవికారాబాద్, మోమిన్పేట, ధారూరు, బంట్వారం,మర్పల్లి, కోట్పల్లి మండలాలు ఉన్నాయి. ప్రస్తుతఅసెంబ్లీ ఎన్నికల్లో వికారాబాద్లో బీఆర్ఎస్ నుంచిసిట్టింగ్ అభ్యర్థి ఎమ్మెల్యే మెతుకు ఆనంద్, కాంగ్రెస్‌నుంచి గడ్డం ప్రసాద్కుమార్, బీజేపీ నుంచి నవీన్‌కుమార్ పోటీలో నిలిచారు. అయితే, కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్యనే పోటీ నెలకొంది.

వర్గపోరుతో బీఆర్ఎస్ సతమతం.....

ప్రస్తుత అభ్యర్థి ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ లీడర్లనుపెద్దగా పట్టించుకోవడం లేదని ఇటీవల చాలామంది నేతలు బీఆర్ఎస్ను వీడారు. ఇందులో మాజీమార్కెట్ కమిటీ చైర్మన్ నరోత్తం రెడ్డి, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ కొండల్ రెడ్డి, వికారాబాద్‌మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల, వైస్ చైర్మన్ షంషద్‌ముత్తాహర్ షరీఫ్, పలువురు కౌన్సిలర్లు, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీటీసీలు, సర్పంచ్ లు, కార్యకర్తలుకాంగ్రెస్లో చేరారు. అనంతగిరిని తెలంగాణ ఊటీచేస్తామని సీఎం కేసీఆర్ తో పాటు అందరు నేతలుప్రకటించారు. నేటికీ హామీని నెరవేర్చలేదు. అధికారపార్టీ అభ్యర్థికి వ్యతిరేకంగా ఉన్న అసంతృప్తులనుబుజ్జగించేందుకు మెతుకు ఆనంద్ను గెలిపించేబాధ్యతను అధిష్టానం చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డికి అప్పగించింది. దీంతో రంగంలోకి దిగిన ఆయనపార్టీలో అందరినీ సమన్వయం చేసుకుంటూ..అసమ్మతి నేతల ఇండ్లకు వెళ్లి పార్టీ అభ్యర్థి గెలుపు కోసం పనిచేసేలా ఒప్పిస్తున్నారు. కాగా.. ఆనంద్‌జిల్లా పార్టీ అధ్యక్షుడిగా అంతటా పర్యటించాల్సిఉండగా ప్రస్తుత పరిస్థితుల్లో సెగ్మెంట్ను దాటడంలేదు. మరోవైపు మంత్రి మహేందర్ రెడ్డి, మెతుకుఆనంద్ మధ్య ఎప్పటి నుంచో వర్గపోరు నడుస్తుంది.ప్రస్తుతం ఇద్దరూ ఒక్కటైనప్పటికీ మహేందర్ రెడ్డివర్గం ఎంతవరకు సహకరిస్తుందనేది చెప్పలేం.ప్రభుత్వ పథకాలు, సీఎం కేసీఆర్ పైనే బీఆర్ఎస్‌గెలుపు నమ్మకం పెట్టుకోగా.. ఎన్నికల ఫలితాలుతర్వాతే తెలుస్తుంది.





జిల్లాకు చెందిన నేత సీఎం అవుతాడని ప్రచారం....

ప్రస్తుత కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం ప్రసాద్ కుమారు2014,2018లో రెండుసార్లు ఓడిన సెంటిమెంట్ తో పాటు ప్రస్తుత ఎమ్మెల్యే మెతుకు ఆనంద్కువ్యతిరేక వర్గం నేతలు హస్తం గూటికి చేరడం కలిసొస్తుందనే చర్చ జరుగుతుంది. ప్రభుత్వ వ్యతిరేకతఓట్లు కూడా కాంగ్రెసు పడతాయని పార్టీ అభ్యర్థితోపాటు క్యాడర్ ధీమాగా ఉంది. మాజీమంత్రి చంద్రశేఖర్ వర్గం పూర్తిగా సపోర్టు చేస్తుండటం కూడాఆయనకు కలిసొస్తుందని పార్టీ నేతలు పేర్కొంటున్నారు. ఆరు గ్యారంటీలను ప్రచారం చేస్తుంది. పార్టీఅధికారంలోకి వస్తే వికారాబాద్ జిల్లా కొడంగల్‌నుంచి పోటీ చేస్తున్న పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి సీఎంఅవుతారని, అప్పుడు జిల్లా మరింత డెవలప్ అవుతుందని జోరుగా ప్రచారం చేస్తున్నారు. మొత్తానికిఈ ఎన్నికల్లో గెలుపుపై కాంగ్రెస్ ఆశలు పెట్టుకుంది.

బలమైన నేత బీజేపీని వీడగా...

ఇక్కడబీజేపీకి బలమైన నేత మాజీ మంత్రి ఎ. చంద్రశేఖర్ ఉండగా.. ఎన్నికల నోటిఫికేషన్కుముందు ఆయన కాంగ్రెస్లో చేరారు. ప్రస్తుతం జహీరాబాద్ నుంచి ఆ పార్టీ అభ్యర్థిగా పోటీచేస్తున్నారు. దీంతో ఆయనతో పాటు క్యాడర్ కూడా వెళ్లిపోయింది. ఇప్పుడు బీజేపీకి పెద్దగా పట్టుఅయితే లేదు. 2018లో కాంగ్రెస్ ఓటమికి ఆయనే ప్రధాన కారణమని చెప్పొచ్చు. అప్పట్లో కాంగ్రెస్‌టికెట్ ఆశించగా రాకపోవడంతో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నుంచి పోటీ చేసి 23వేల ఓట్లుసాధించాడు. కాంగ్రెస్ 3,092 ఓట్ల తేడాతో ఓటమి పాలైంది.

# చేవెళ్లలో చెల్లేదెవరో?







**బీఆర్ఎస్ : కాలె యాదయ్య :** 2014 కంటే ముందు తెలంగాణ రాష్ట్రం లో గ్రామాలు ఎలా ఉన్నాయో, ఇప్పుడేలా ఉన్నాయో ఒక్కసారి ఆత్మ విమర్శన చేసుకోవాలి అన్నారు. 14 సంవత్సరాలు పోరాడి రాష్ట్రాన్ని సాధించిన నాయకుడు ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రం సాధించిన తర్వాత ముఖ్యమంత్రి ప్రజల పక్షం, దళితుల పక్షాన అనేక సంక్షేమ, అభివృాద్ధి కార్యక్రమాలు చేసి ఈ రాష్ట్రాన్ని ముందుకు తీసుకుపోతున్న నాయకుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అని ప్రచారం హోరెత్తి స్తున్నారు. 60 సంవత్సరాల లో రైతులకు చేసింది ఏమీ లేదని రైతుబంధు ఇద్దమన్న ఆలోచన ఎందుకు రాలేదు? రైతు బీమా ఇస్తామన్న ఆలోచన ఎందుకు రాలేదు?ఆడ పిల్లలకు ఆర్థిక సాయం చేసే ఆలోచన కాంగ్రెస్, బీజేపీ నేతలకు పార్టీలకు ఎందుకు రాలేదు? అని తన ప్రచారాన్ని ముమ్మరం చేస్తు విపక్షాలపై విమర్శలు గుప్పిస్తున్నారు.

**బీజేపీ : కే సాయన్న (రత్నం) :** ఈ ఎన్నికల్లో సీఎం కేసీఆర్ను ఫాంహౌస్కే పరిమితం చేద్దామని, తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రాగానే బీసీని సీఎం చేస్తామని చేవెళ్ల ఎమ్మెల్యే అభ్యర్థి కేఎస్ రత్నం ప్రచారం చేస్తున్నారు. చేవెళ్ల ప్రజలు ఈసారి బీజేపీకి అవకాశమివ్వాలని, ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తుందని, ఓటర్లందరూ ఆలోచించి బీజేపీ ఒక్క అవకాశమిస్తే రాష్ట్రం అభివృాద్ధిలో మరింత పరుగులు పెడుతుందన్నారు. తెలంగాణలో కాషాయజెండా ఎగురవేయాలని అన్నారు. తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల మేరకు పని చేద్దాం. దేశంలో కుటుంబ పాలనకు చరమగీతం పాడాలి. కాంగ్రెస్ పార్టీకి భారాస బీ టీమ్గా ఉంది. కాంగ్రెస్, భారాస రెండు పార్టీలకు ఏ టీమ్ ఎంఐఎం. భాజపా తెలంగాణ ప్రజల టీమ్. అని ప్రధానంగా ప్రచారం సాగుతోంది.

**కాంగ్రెస్ : పామేన్ భీం భరత్**

ఉద్యోగాలు రావాలంటే బీఆర్ఎస్ను అధికారం నుంచి తప్పించాలని, తెలంగాణలో మార్పు రావాలన్నారు.

కాంగ్రెస్ వస్తేనే ఉద్యోగాలు వస్తాయంటూ ప్రచారం చేస్తున్నారాయన. దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డికి సెంటిమెంట్రాంతమైన చేవెళ్లలో కాంగ్రెస్కు ప్రజలు మరోసారి పట్టం కట్టాలని ఆ పార్టీ చేవెళ్ల అభ్యర్థి పామెన భీం భరత్ కోరారు.

రాష్ట్రంలో చేవెళ్ల సెంటిమెంట్తో అమలు చేసిన ప్రతి పథకం విజయవంతమైందని గుర్తుచేశారు. ఇకముందు కూడా చేవెళ్ల సెంటిమెంట్ను కొనసాగిద్దామని, అందుకు పార్టీని గెలిపిద్దామని పిలువునిచ్చారు.

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే 6 గ్యారంటీ పథకాలు కచ్చితంగా అందిస్తామని ప్రజలకు భరోసాఇచ్చారు

# షాద్ నగర్ షేర్‌ఖాన్ ఎవరో?

**బీఆర్ఎస్ : ఎల్గనమోని అంజయ్య**

నియోజకవర్గ ప్రజలు ఆప్యాయంగా అంజన్న అని పిలుచుకునే స్థాయిని సంపాదించుకున్న అంజయ్య యాదవ్. సౌమ్యుడు మంచి మనిషి హాని తలపెట్టని మంచి వ్యక్తి.పటేల్ పట్వారీ స్థాయి నుంచి ఎమ్మెల్యేగా బీసీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ పదవులు చేపట్టి రాజకీయాల్లో తనకంటూ చెరగని ముద్ర వేసుకున్న వ్యక్తి కావటంతో మరోమారు ఇక్కడి నుంచి పోటీ చేస్తున్నారు. షాద్ నగర్ నియోజకవర్గంలో ఎటువంటి కాంట్రవర్సీ వ్యాఖ్యలు లేకుండా తన పని తాను చేసుకుంటూ వెళ్తూ ప్రభుత్వం నిబంధనల ప్రకారం జరగాలని కోరుకునే వ్యక్తి బీసీ సామాజిక వర్గానికి చెందిన అంజయ్య యాదవ్ కే మళ్ళీ టికెట్టు కేటాయించడం ప్రజలు మళ్లీ పట్టం కట్టడం కాయం అని కార్యకర్తలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీ బలంగా ఉన్నప్పటికీ కార్యకర్తలను ప్రోత్సహించడానికి కొన్ని గ్రామాల్లో నాయకత్వ లోపం ఉందని విమర్శలున్నాయి. ఏది ఏమైనా అంజయ్య యాదవ్ కు మూడోసారి టికెట్ వచ్చింది. ఈసారి హ్యాట్రిక్ కన్ఫామ్ అని అధిష్టానం దృాఎష్టిలో ఉంది.

**బీజేపీ : అందె బాబయ్య**

భారతీయ జనతా పార్టీని గెలిపిస్తే తెలంగాణ ప్రజలకు బహుళ ప్రయోజనాలు చేకూరుతాయని రానున్నది మోడీ రాజ్యమని బిజేపీ అభ్యర్థిగా అందె బాబయ్య ప్రచారం సాగుతోంది. రాష్ట్రంలో బీఆర్ఎస్ ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయకుండా మరోసారి ప్రజలను మోసగించడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నదని అన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి అధికారంలో ఉండి కూడా కాంగ్రెస్ ఆశించిన అభివృాద్ధి చేయలేకపోయిందని విమర్శించారు. నేడు ప్రధాని మోదీ ప్రపంచ దేశాలు మెచ్చుకునేలా పారదర్శక పాలన అందిస్తున్నారని అన్నారు. తాను విజయం సాధించగానే పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మాణాన్ని చేపడతానని తెలిపారు. ప్రతీ మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, 30 పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. పరిశ్రమల్లో స్థానిక నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పిస్తానని వెల్లడించారు

**కాంగ్రెస్ : వీర్లపల్లి శంకర్**

కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేస్తామని షాద్నగర్ అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి వీర్లపల్లి శంకర్ హామీ ఇచ్చారు. షాద్నగర్ సెగ్మెంట్లో ఎలాంటి అభివృాద్ధి చేయని బీఆర్ఎస్ కు ఓటేయొద్దని, చిత్తుగా ఓడించాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే అన్ని సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఒకసారి ఓడినా ప్రజల మధ్యే ఉన్నానని వీర్లపల్లి శంకర్ తెలిపారు. ఆరు గ్యారంటీ పథకాలతో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని, నియోజక వర్గం అభివృా ఎద్ధి కోసం అవినీతి, అక్రమాలకు తావులేకుండా నీతి, నిజాయితీతో పనిచేస్తానని అవినీతి, అక్రమాలకు పాలపడుతూ, ఇచ్చిన హామీలను అమలు చేయని బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని సాగనంపాలను వీర్లపల్లి శంకర్ పిలువునిచ్చారు.







# సీరీస్ మధ్యలోనే ఆస్ట్రేలియా ఆటగాళ్లు ఇంటికి

- ఏకంగా ఆరుగురు
- టీ20 స్క్వాడ్‌లో ఆస్ట్రేలియా మార్పులు
- స్వదేశానికి ఆరుగురు ఆసీస్ క్రికెటర్లు
- వారి స్థానంలో కొత్తగా నలుగురికి చోటు



గువాహటి : ఇండియాతో జరుగుతున్న టీ20 సిరీస్ కోసం ఆస్ట్రేలియా తమ జట్టులో మార్పులు చేసింది. రెండు జట్ల మధ్య ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ నడుస్తోంది. ఇప్పటికే రెండు మ్యాచ్‌లు పూర్తి కాగా, రెండింటిలోనూ టీమిండియానే విజయం సాధించింది. ఇక కీలకమైన మూడవ మ్యాచ్ మంగళవారం జరిగింది. అయితే, మిగతా సిరీస్ కోసం ఆస్ట్రేలియా తమ జట్టులో భారీగా మార్పులు చేసింది. జట్టులోని ఆరుగురు కీలక ఆటగాళ్లకు విశ్రాంతి ఇచ్చింది. ప్రపంచ కప్ టోర్నమెంట్‌లో ఆడిన ఆరుగురు ఆటగాళ్లకు రెస్ట్ ఇచ్చిన క్రికెట్ ఆస్ట్రేలియా వారి స్థానంలో కొత్తవారికి అవకాశం కల్పించింది. స్పిన్నర్ ఆడమ్ జంపాతో పాటు, స్టీవ్ స్మిత్ ఇప్పటికే వెళ్లిపోయారు. గువాహటి వేదికగా జరిగిన మూడవ టీ20 మ్యాచ్ అనంతరం ఆస్ట్రేలియా క్రికెటర్లు గ్లెన్ మ్యాక్స్‌వెల్, మార్కస్ స్టయినిస్, జోస్ ఇంగ్లిస్, సీన్ అబాట్ స్వదేశానికి బయలుదేరనున్నారు. ప్రపంచ కప్ టోర్నమెంట్ ఆడిన జట్టులో ఉన్న ట్రావిస్ హెడ్ మాత్రమే ఇండియాతో టీ20 సిరీస్‌లో కొనసాగనున్నాడు. గాయం కారణంగా వరల్డ్ కప్ టోర్నమెంట్ లో సగం మ్యాచ్‌లకు దూరమైన ట్రావిస్ హెడ్ తిరిగి వచ్చి ఆసీస్‌కు ప్రపంచ కప్ అందించాడు. సెమీఫైనల్, ఫైనల్‌లలో అద్భుత ఆట తీరుతో ఆస్ట్రేలియాను ఆరవ సారి చాంపియన్‌గా నిలిపాడు. మరొక వైపు స్టీవ్ స్మిత్, గ్లెన్ మ్యాక్స్‌వెల్, ఆడమ్ జంపా, జోస్ ఇంగ్లిస్, సీన్ అబాట్, మార్కస్ స్టయినిస్ స్థానంలో బెన్ మెక్‌డెర్మోట్, జోస్ ఫిలిప్, బెన్ ద్వార్‌షుయిస్, క్రిస్ గ్రీన్ ఆస్ట్రేలియా టీ20 జట్టుతో కలుస్తారు. ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో టీమిండియా ఇప్పటికే 2-0 ఆధిక్యంలో కొనసాగుతోంది. వైజాగ్ వేదికగా జరిగిన తొలి టీ20 మ్యాచ్‌లో రెండు వికెట్ల తేడాతో టీమిండియా గెలిచింది. ఆస్ట్రేలియా విధించిన 209 భారీ లక్ష్యాన్ని 8 వికెట్లు కోల్పోయి ఛేదించింది టీమిండియా. పొట్టి ఫార్మాట్‌లో టీమిండియాకు అదే అత్యధిక లక్ష్య ఛేదన కావడం విశేషం. ఇక తిరువనంతపురంలో జరిగిన రెండవ మ్యాచ్‌లో టీమిండియా యువ బ్యాటర్లు చెలరేగి ఆడారు. టాప్ త్రీ బ్యాటర్లు హాఫ్ సెంచరీలతో విరుచుకుపడడంతో 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి టీమిండియా 235 పరుగులు చేసింది. అనంతరం రవి బిష్ణోయ్ స్పిన్ మ్యాయాజాలంతో ఆస్ట్రేలియాపై 44 పరుగుల తేడాతో విక్టరీ కొట్టింది. మరొక వైపు ప్రపంచ కప్ టోర్నమెంట్ ముగిసిన నాలుగు రోజులకే ఈ సిరీస్ ప్రారంభం కావడంతో టీమిండియా సీనియర్ ఆటగాళ్లకు ఈ సిరీస్ నుంచి విశ్రాంతి ఇచ్చింది. అయితే, ప్యాట్ కమిన్స్, డేవిడ్ వార్నర్, మిచెల్ స్టార్క్, హేజిల్‌వుడ్ వంటి ప్లేయర్లకు మాత్రమే విశ్రాంతి ఇచ్చిన కంగారూలు మిగతావారితో బరిలోకి దిగారు. కానీ మొదటి రెండు మ్యాచ్‌లలోనూ ఓడిపోవడంతో సిరీస్ మీద ఆశలు కోల్పోయి ఇప్పుడు మిగతావారికి రెస్ట్ ఇచ్చారని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. ఇవ్వవలసిన రెస్ట్ సిరీస్ ఆరంభంలోనే ఇస్తే పోయేదిగా అని వారు అంటున్నారు.

మార్పుల తరువాత ఆస్ట్రేలియా జట్టు : మ్యాథ్యూ వేడ్ (కెప్టెన్), జోస్ బెహ్రెండార్ఫ్, టిమ్ డేవిడ్, బెన్ ద్వార్‌షుయిస్, నాథన్ ఇల్లిస్, క్రిస్ గ్రీన్, ఆరోన్ హార్డీ, ట్రావిస్ హెడ్, బెన్ మెక్‌డొర్మేట్, జోస్ ఫిలిప్, తన్వీర్ సంఘా, మ్యాట్ షార్ట్, కేన్ రిచర్డ్‌సన్.

# వచ్చే ఏడాది టీ20 వరల్డ్ కప్ టోర్నీ

- ఇప్పటి వరకు 19 జట్లు క్వాలిఫై
- నేరుగా క్వాలిఫై అయిన 8 జట్లు
- ర్యాంకింగ్ ఆధారంగా బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్ జట్లకు చోటు
- సాధించిన విజయాల ఆధారంగా నెదర్లాండ్స్ ఆటోమేటిక్ క్వాలిఫై
- ఆతిథ్య జట్ల హోదాలో వెస్టిండీస్, అమెరికా జట్లకు అవకాశం




దుబాయి : వచ్చే ఏడాది టీ20 వరల్డ్ కప్ టోర్నమెంట్‌కు అమెరికా, వెస్టిండీస్ ఆతిథ్యం ఇస్తున్నాయి. కాగా, ఆ టోర్నీకి ఇప్పటి వరకు 19 జట్లు అర్హత పొందాయి. 2022 టీ20 వరల్డ్ కప్ టోర్నమెంట్ పాయింట్ల పట్టికలో రెండు గ్రూపుల్లో టాప్-4లో నిలిచిన మొత్తం 8 జట్లు నేరుగా అర్హత సాధించాయి. బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్ జట్లు ర్యాంకింగ్స్ ఆధారంగా టోర్నీలో ఆడేందుకు బెర్తులు దక్కించుకున్నాయి. ఆతిథ్య జట్ల హోదాలో వెస్టిండీస్, అమెరికా జట్లు కూడా టోర్నీలో పాల్గొంటున్నాయి. సాధించిన విజయాల ఆధారంగా నెదర్లాండ్స్ కూడా ఆటోమేటిక్‌గా క్వాలిఫై అయింది. ఇక ఐర్లాండ్, స్కాట్లాండ్, పాపువా న్యూ గినియా, కెనడా, నేపాల్, ఒమన్, నమీబియా జట్లు క్వాలిఫయింగ్ టోర్నీలో నెగ్గి టీ20 వరల్డ్ కప్-2024 టోర్నమెంట్‌కు అర్హత సాధించాయి. బుధవారం క్వాలిఫయింగ్ టోర్నీలో ఉగాండా, కెన్యా జట్ల మధ్య మ్యాచ్ జరగనున్నది. ఆ పోరులో ఉగాండా విజయం సాధిస్తే ఆ జట్టు కూడా టీ20 వరల్డ్ కప్ టోర్నమెంట్‌లో అడుగు పెట్టనున్నది. మరొక వైపు జింబాబ్వే జట్టుకు కూడా స్వల్ప అవకాశాలు కనిపిస్తున్నాయి. ఎన్నడూ లేని విధంగా ఈసారి అత్యధికంగా 20 జట్లతో టీ20 వరల్డ్ కప్-2024 టోర్నీ నిర్వహిస్తుండడం విశేషం.

ఇప్పటి వరకు టీ20 వరల్డ్ కప్-2024 టోర్నమెంట్‌కు అర్హత పొందిన జట్లు

టీమిండియా, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, దక్షిణాఫ్రికా, పాకిస్తాన్, శ్రీలంక, వెస్టిండీస్, అమెరికా, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్, నెదర్లాండ్స్, ఐర్లాండ్, స్కాట్లాండ్, పాపువా న్యూ గినియా, కెనడా, నేపాల్, ఒమన్, నమీబియా.

# కెప్టెన్సీ రాలేదనే అసహనం

## ముంబయిని వీడనున్న బుమ్రా?




ముంబయి : టీమిండియా స్పీడ్ గన్ జస్ప్రీత్ బుమ్రా ఐపీఎల్‌లో ముంబయి ఇండియన్స్ (ఎంఐ) జట్టును వీడనున్నాడా ? ముంబయిని వదిలి వేరే ఫ్రాంచైజీలో చేరనున్నాడా ? ఇన్‌స్టాగ్రామ్‌లో బుమ్రా పెట్టిన స్టోరీలు ఇప్పుడు ఇవే సందేహాలను కలిగిస్తున్నాయి. ఇన్‌స్టాగ్రామ్‌లో బుమ్రా పోస్ట్ చేసిన రెండు స్టోరీలు అభిమానులకు అనేక డౌటానుమానాలు కలగజేస్తున్నాయి. హార్దిక్ పాండ్యాను ముంబయి ఇండియన్స్ కెప్టెన్‌గా చేయనుందనే అసంతృప్తి, అసహనంతోనే బుమ్రా ముంబయి ఇండియన్స్ నుంచి వైదొలగాలని నిర్ణయించుకున్నట్లు సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. 'కొన్ని కొన్ని సార్లు విశ్వాసంతో ఉండడం కంటే అత్యాశతో ఉండడమే మంచిది' అని మొదట పోస్ట్ పెట్టిన బుమ్రా ఆ తరువాత కాసేపటికే కొన్ని సార్లు మౌనంగా ఉండడమే అత్యుత్తమ సమాధానం అంటూ మరో పోస్ట్ పెట్టాడు. ఆ రెండు స్టోరీలను ఆ తరువాత కాసేపటికే బుమ్రా తొలగించినప్పటికీ వాటి స్క్రీన్ షాట్లు అప్పటికే సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. దీనితో ఫ్యాన్స్ అనేక రకాలుగా చర్చించుకుంటున్నారు. కెప్టెన్‌ను చేయడం లేదనే అసంతృప్తితోనే బుమ్రా ముంబయి ఇండియన్స్‌ను వీడుతున్నాడంటూ కామెంట్స్ పెడుతున్నారు. ఇదే సమయంలో ఇన్‌స్టాగ్రామ్‌లో ముంబయి ఇండియన్స్‌ను జస్ప్రీత్ బుమ్రా అన్‌ఫాలో కావడం కూడా అనేక అనుమానాలకు తావిస్తోంది. సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారానికి మరింత బలం చేకూరుస్తోంది. మరొక వైపు రోహిత్ శర్మ స్థానంలో ముంబయి ఇండియన్స్ కెప్టెన్‌గా హార్దిక్ పాండ్యాను నియమిస్తారనే ప్రచారం జరుగుతోంది. అందులో భాగంగానే ముంబయి ఇండియన్స్ యాజమాన్యం ఆల్ క్యాష్ డీల్‌లో భాగంగా గుజరాత్ నుంచి హార్దిక్‌ను కొనుగోలు చేసిందని విశ్లేషకులు భావిస్తున్నారు. రోహిత్ శర్మ మరెంతో కాలం టీ20 క్రికెట్ ఆడే అవకాశాలు కనిపించక పోవడంతో భవిష్యత్ అవసరాల కోసం హార్దిక్‌ను తిరిగి తీసుకున్నట్లు చెబుతు న్నారు. అయితే, హార్దిక్ పాండ్యాను ముంబయి ఇండియన్స్ కెప్టెన్‌గా చేయాలని అనుకోవటమే బుమ్రా అసహనానికి కారణమని ఫ్యాన్స్ అభిప్రాయపడుతు న్నారు. మరొక వైపు రోహిత్ శర్మ తరువాత ముంబయి ఇండియన్స్ కెప్టెన్ కావాలనే ఉద్దేశంతోనే బుమ్రా ఇంత కాలం ఆ ఫ్రాంచైజీలో కొనసాగాడని విశ్లేషకులు చెబుతున్నారు.

# టీ20 ప్రపంచ కప్ 2024 టోర్నీకి కెప్టెన్ నువ్వే

- రోహిత్ శర్మకు చెప్పిన బీసీసీఐ?
- కెప్టెన్‌ను మార్చే ఉద్దేశం లేదంటున్న బీసీసీఐ
- అసలు టీ20 మ్యాచ్‌లకు దూరం కావాలనే యోచనలో రోహిత్




ముంబయి : సొంత గడ్డపై జరిగిన వన్డే ప్రపంచ కప్ 2023 టోర్నమెంట్ చివరి మెట్టుపై బోల్తా పడి టీమిండియా కప్పును చేజార్చుకుంది. ఫైనల్‌లో ఆస్ట్రేలియా చేతిలో భారత్ ఓటమి పాలై మరొక సారి టైటిల్ గెలవకుండానే వెనుదిరిగింది. దీనితో టీమిండియా ప్లేయర్లలో చాలా మంది భావోద్వేగానికి గురయ్యారు. ముఖ్యంగా టోర్నీలో జట్టును ముందు ఉండి నడిపించిన కెప్టెన్ రోహిత్ శర్మ తీవ్ర భావోద్వేగానికి గురయ్యాడు. ఈ నేపథ్యంలో ప్రపంచ కప్ టోర్నమెంట్ ఓటమి అనంతరం టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ ఇక అంతర్జాతీయ టీ20 మ్యాచ్‌లకు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నట్లు వార్తలు వచ్చాయి. గత ఏడాది కాలంగా అంతర్జాతీయ టీ20 మ్యాచ్‌లకు దూరమైన రోహిత్ ఇక పూర్తిగా ఆ ఫార్మాట్ నుంచి తప్పుకోనున్నట్లు సోషల్ మీడియా కోడై కూసింది. దీనితో వచ్చే ఏడాది వెస్టిండీస్, అమెరికా వేదికగా జరగనున్న టీ20 ప్రపంచ కప్ టోర్నమెంట్‌లో భారత్‌కు హార్దిక్ పాండ్యా సారథ్యం వహిస్తాడని వార్తలు వచ్చాయి. అయితే, ఆ వార్తలు అన్నింటిని పటాపంచలు చేసేలా మరొక కొత్త విషయం బయటకు వచ్చింది. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం, వచ్చే ఏడాది జరిగే టీ20 ప్రపంచ కప్ టోర్నమెంట్‌కు భారత్ రోహిత్ శర్మ సారథ్యంలోనే బరిలోకి దిగనున్నది. ఈ మేరకు బీసీసీఐ కెప్టెన్ రోహిత్ శర్మతో మాట్లాడిందట. టీ20 వరల్డ్ కప్ 2024 టోర్నమెంట్‌లో టీమిండియాను నడిపించాలని బీసీసీఐ రోహిత్ శర్మను కోరినట్లు తెలుస్తోంది. అంతే కాకుండా ఇప్పట్లో కెప్టెన్సీ బాధ్యతల నుంచి రోహిత్‌ను తప్పించి వేరే ఆటగాళ్లకు ఇచ్చే ఉద్దేశం కూడా బీసీసీఐకి లేదట. రోహిత్ నాయకత్వంపై నమ్మకం ఉంచిన బీసీసీఐ అతనికి క్లియర్‌గా ఈ విషయం చెప్పేసినట్లు వార్తలు వస్తున్నాయి. బీసీసీఐ విజ్ఞప్తిని రోహిత్ శర్మ అంగీకరిస్తే వచ్చే ఏడాది జరిగే టీ 20 ప్రపంచ కప్ టోర్నమెంట్‌లో భారత్ అతని సారథ్యంలోనే బరిలోకి దిగనున్నది. ప్రస్తుతం భారత్ ఆస్ట్రేలియాతో 5 మ్యాచ్‌ల టీ20 సిరీస్ అడుతోంది. దాని తరువాత సౌతాఫ్రికాతో భారత్ 3 టీ20 మ్యాచ్‌లు, 3 వన్డే మ్యాచ్‌లు, 2 టెస్ట్ మ్యాచ్‌లు ఆడనున్నది. ఇందు కోసం భారత్.. సౌతాఫ్రికాలో పర్యటించనుంది. ఈ పర్యటనకు టీమిండియా సారథిగా రోహిత్ శర్మ ఉండనున్నాడు. జనవరిలో స్వదేశంలో ఇంగ్లాండ్‌తో 5 మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ ఆడనుంది భారత్. ఆ తరువాత ఐపీఎల్-2024 జరగనున్నది. ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2024 టోర్నమెంట్ ముగిసిన స్వల్ప వ్యవధిలోనే వెస్టిండీస్, యూఎస్ వేదికగా పొట్టి ప్రపంచ కప్ టోర్నమెంట్ జరగనున్నది. రోహిత్ శర్మ సారథ్యంలో ఆ టోర్నీని కైవసం చేసుకునేలా బీసీసీఐ ప్రణాళికలు రచిస్తోంది. మరి దీనిపై రోహిత్ శర్మ ఎలా స్పందిస్తాడు? టీ20 మ్యాచ్‌లు ఆడతాడా? వర్క్ లోడ్ తగ్గించుకునేందుకు కేవలం వన్డే, టెస్ట్ మ్యాచ్‌లపై మాత్రమే దృష్టి సారిస్తాడా? అనేది తేలవలసి ఉంది.

# కోహ్లీ ముఖం నిండా దెబ్బలు

- ముక్కుపై బ్యాండేజీ... ఏమి జరిగింది ?
- ఆందోళనలో ఫ్యాన్స్



న్యూఢిల్లీ : టీమిండియా పరుగుల యంత్రం విరాట్ కోహ్లీకి ఏమైంది ? ముఖం నిండా ఆ దెబ్బలు ఏమిటి ? ముక్కుపై ఆ బ్యాండేజ్ ఏమిటి ? అభిమానులను ఇప్పుడు ఈ ప్రశ్న వేధిస్తోంది. విరాట్ తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్‌లో పంచుకున్న ఫోటో చూసి అభిమానులు ఇప్పుడు ఆందోళన చెందుతున్నారు. ఎడమ కన్ను కమిలిపోయి, కుడి చెంప, ఎడమ వైపు నుదురు భాగంలో గాయం ఆ ఫోటోలో స్పష్టంగా కనిపిస్తోంది. దీనికి తగిలించిన క్యాప్షన్‌లో మీరు మరొక కొత్త వ్యక్తిని చూస్తారు అని రాసుకొచ్చాడు. ఆ ఫోటోపై అభిమానులు ఒక్కొక్కరు ఒక్కోలా స్పందిస్తున్నారు. అది మార్ఫింగ్ అని కొందరు అంటే, అయ్యో కోహ్లీకి ఏమైంది అని కొందరు ఆరా తీస్తున్నారు. ప్రమాదం ఏమైనా జరిగిందా అని మరికొందరు ప్రశ్నిస్తున్నారు. అయితే, అసలు ఏమి జరిగిందో స్పష్టత లేదు. మరి కోహ్లీనే దీనిపై స్పష్టత ఇస్తాడేమో చూడాలి.

# సూర్య సినిమా

## 54వ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ ఇండియాలో ధూత



హీరో నాగ చైతన్య అక్కినేని, పార్వతి తిరువోతు, నిర్మాత శరత్ మరార్, దర్శకుడు విక్రమ్ కె. కుమార్ హాజరైన ఈ సిరీస్ ప్రీమియర్ ప్యాక్డ్ హౌస్తో ప్రారంభమై, ప్రతిష్టాత్మక ఫిల్మ్ ఫెస్టివల్లో ప్రేక్షకులను ఆశ్చర్యపరిచింది. ప్రపంచవ్యాప్తంగా 240 దేశాల్లోని ప్రైమ్ మెంబర్స్ కు డిసెంబర్ 1 నుంచి ప్రైమ్ వీడియోలో తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళంలో సిరీస్లోని మొత్తం ఎనిమిది ఎపిసోడ్లు ప్రసారం కానున్నాయి. నాగ చైతన్య అక్కినేని మాట్లాడుతూ, నా స్ట్రీమింగ్ డెబ్యు కోసం ఇది పర్ఫెక్ట్ సిరీస్. నటుడిగా నేను ఓటీటీలో చాలా కంటెంట్ని చూస్తుంటాను. ఆ స్పేస్ ని ఎక్స్ ఫ్లోర్ చేయాలని భావించాను. సిరిస్ లో వర్క్ చేయడం అనేది సరికొత్త అనుభూతి. ఒకే పాత్రలో తోటి నటీనటులతో పాత్రలతో పాటు విస్తృఎతంగా యంగేజింగ్ ప్రయాణించడం ఆసక్తికరంగా, రిఫషింగ్ గా వుంది. ప్రైమ్ వీడియో సౌజన్యంతో దేశం నలుమూలలు, వివిధ ప్రాంతాలు, భాషల నుండి కథలు ప్రపంచ ప్రేక్షకులకు చేరువవుతున్నాయి. ఇది ఏ కళాకారుడికైనా అద్భుతమైన అవకాశం అన్నారు.



## యానిమల్ తప్పకుండా పెద్ద బ్లాక్ బస్టర్ విజయం సాధిస్తుంది

రణ్బీర్ కపూర్ హీరోగా సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న వైల్డ్ యాక్షన్ ఎంటర్ టైనర్ 'యానిమల్' ప్రమోషనల్ కంటెంట్ తో సెన్సేషన్ సృాఎష్టించింది. ఇటివలే విడుదలైన ట్రైలర్ సినిమాపై మరింతగా అంచనాలు పెంచింది. 'యానిమల్'లో రణ్బీర్ కపూర్ కు జోడిగా ర్ష్మిక మందన్న కథానాయికగా నటిస్తుంది. అనిల్ కపూర్, బాబీ డియోల్ ఇతరకీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని భూషణ్ కుమార్ క్రిషన్ కుమార్ టి-సిరీస్, ప్రణయ్ రెడ్డి వంగా భద్రకాళి పిక్చర్స్ ప్రతిష్టాత్మకంగా నిర్మించాయి. ఈ చిత్రం డిసెంబర్ 1న 5 భాషల్లో గ్రాండ్ గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ ప్రీరిలీజ్ ఈవెంట్ ని హైదరాబాద్లోని మల్లారెడ్డి యూనివర్సిటీ లో నిర్వహించింది. సూపర్ స్టార్ మహేష్ బాబు, దర్శకధీరుడు ఎస్ఎస్ రాజమౌళి ముఖ్య అతిథులుగా హాజరైన ఈ వేడుక చాలా గ్రాండ్ గా జరిగింది. సూపర్ స్టార్ మహేష్ బాబు మాట్లాడుతూ.. యానిమల్ కు మీరు ఇంతగా ఆదరణ చూపిస్తుంటే చాలా ఆనందంగా వుంది. ఈ సినిమా ట్రైలర్ చూశా.. మెంటలొచ్చేసింది. ఇంత ఒరిజినల్ ట్రైలర్ నేను ఇప్పటివరకూ చూడలేదు. నేను ఎప్పుడూ ఇలా చెప్పను. మనస్ఫూర్తిగా ఫీలైతేనే చెబుతాను. సందీప్ ఫోన్ చేసి ప్రీ రిలీజ్ ఈవెంట్కు ఆహ్వానించగానే రావాలనిపించింది. సందీప్ అంటే నాకు ఇష్టం. తను చాలా యునిక్, ఒరిజినల్ ఫిల్మ్ మేకర్. అడ్వాన్స్ బుకింగ్స్లో ఈ సినిమా సెన్సేషన్ క్రియేట్ చేసిందని విన్నా. ర్ష్మిక అన్ని భాషల్లో నటిస్తోంది. ట్రైలర్ లో అద్భుతంగా వుంది. తన ప్రయాణం చూస్తుంటే చాలా గర్వంగా వుంది. రణ్బీర్కు నేను పెద్ద అభిమానిని. ఆయనతో ఈ విషయం ఎప్పుడో చెప్పా గానీ ఆయన సీరియస్ గా తీసుకోలేదు. యానిమల్ ఇప్పటివరకూ తన బెస్ట్ వర్క్ అని నా భావన. తప్పకుండా బ్లాక్ బస్టర్ విజయాన్ని అందుకుంటుంది. సినిమా యూనిట్ అందరికీ ఆల్ ది బెస్ట్. యానిమల్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను. అందరినీ ధన్యవాదాలు తెలిపారు.

## డిసెంబర్ 7న హాయ్ నాన్న



నేచురల్ స్టార్ నాని హోల్సమ్ ఫీల్ గుడ్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ 'హాయ్ నాన్న'. వైర ఎంటర్టైన్మెంట్ మొదటి ప్రొడక్షన్ వెంచర్ గా శౌర్యువ్ దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం విడుదలకు ముందే పెద్ద మ్యూజికల్ హిట్ అవుతోంది. ఇప్పటికే ఈ సినిమాలోని మూడు పాటలు చార్ట్బస్టర్గా నిలవగా, ఈరోజు నాలుగో పాట ఒడియమ్మను వర్ధమాన్ కాలేజ్ లో జరిగిన గ్రాండ్ ఈవెంట్ లో లాంచ్ చేశారు. ఈ సందర్భంగా స్టూడెంట్స్ తో కలసి హీరో నాని వేదికపై ఒడియమ్మ పాటకు డ్యాన్స్ చేయడం కన్నులపండగలా అనిపించింది. నాని, శ్రుతి హాసన్ ఇద్దరూ తమ గ్రేస్ ఫుల్ డ్యాన్స్ మూమెంట్స్ తో మెస్మరైజ్ చేశారు. కలర్ఫుల్ సెట్స్లో ఈ పాటను చిత్రీకరించారు. విజువల్స్ బ్రైట్గా ఉన్నాయి. డిసెంబరు 31న ప్రతి ఒక్కరూ న్యూ ఇయర్ ని జరుపుకునే అద్భుతమైన మూమెంట్స్ ని ఈ పాట బ్యూటీఫుల్ గా సెలబ్రేట్ చేస్తోంది. సాంగ్ లాంచ్ ఈవెంట్ లో నేచురల్ స్టార్ నాని మాట్లాడుతూ.. ఇలాంటి ఎనర్జిటిక్ సాంగ్ ని ఇంత ఎనర్జిటిక్ ఆడియన్స్ ముందు లాంచ్ చేయడం ఆనందంగా వుంది. ఇక్కడ మీ అందరినీ చూస్తుంటే ఫస్ట్ డే మార్నింగ్ షో హౌస్ ఫుల్ థియేటర్ ని చూస్తున్నట్లు వుంది. ఈ రోజు ఇక్కడ రావడం మీ అందరికీ బాగా వర్క్ అవుట్ అయ్యింది. పనిలో పనిగా హాలీడే కూడా దొరికేసింది(నవ్వుతూ). ఈ సినిమాకి మీ చైర్మన్ గారు నిర్మాత అనే కంటే మీరంతా నిర్మాతలే. ఇది మీ ప్రోడక్ట్. మీరు వోన్ చేసుకుకోవచ్చు. రిలీజ్ రోజున టికెట్స్ దొరక్కపోతే ఇది మా సినిమా మాకు టికెట్స్ ఇవ్వకపోవడం ఏమిటనే అడగండి(నవ్వుతూ). ఈ పాట మీ అందరికీ నచ్చడం ఆనందంగా వుంది. ఇకపై మీరు ఎక్కడికి వెళ్ళిన, పార్టీ ఎక్కడ జరిగినా ఈ పాటే మోగాలి. డిసెంబర్ 7న హాయ్ నాన్న విడుదలౌతుంది. ఇది మన సినిమా. అందరూ థియేటర్స్ లో చూసి ఎంజాయ్ చేయండి అన్నారు.

## అందరికీ నచ్చేలా అథర్వ



క్రైమ్ సస్పెన్స్ థ్రిల్లర్లో క్లూస్ టీం ప్రాముఖ్య తను చూపించేలా తెరకెక్కించిన చిత్రం 'అథర్వ'. ఈ మూవీని నూతలపాటి నరసింహం, అనసూయమ్మ సమర్పణలో పెగ్గో ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్పై నిర్మించారు. ఈ మూవీలో కార్తీక్ రాజు, సిమ్రాన్ చౌదరి, ఐరా హీరోహీరోయిన్లుగా నటిం చారు. ఈ చిత్రానికి మహేష్ రెడ్డి దర్శకత్వం వహించగా సుభాష్ నూతలపాటి నిర్మించారు. విజయ, ఝాన్సీ ఎగ్జిగూటివ్ ప్రొడ్యూసర్గా వ్యవహరించారు. డిసెంబర్ 1న ఈ చిత్రం థియేటర్లోకి రాబోతోంది. ఈ క్రమంలో చిత్ర నిర్మాత సుభాష్ నూతలపాటి మీడియాతో ముచ్చటించారు. ఆ విశేషాలివే.. మహేష్ రెడ్డి గారు నాకు కథను నెరేట్ చేసిన విధానం నచ్చింది. ఎంతో డీటైలింగ్గా అనిపించింది. క్లూస్ డిపార్ట్మెంట్ గురించి బాగా చెప్పారు. కథ నచ్చ డంతో సినిమాను స్టార్ట్ చేశాం. నేను యూకేలో ఎంబీఏ స్టూడెంట్ని. ఇండియాకు వచ్చినప్పుడు మా నాన్న గారికి సినిమాల మీద ఇంట్రెస్ట్ ఉందని అన్నారు. ఆయకు సపోర్ట్గా నిలిచాను. ఇంతకు ముందే వేరే బ్యానర్లో ఓ సినిమాను చేశాం. మాకు టెక్నికల్గా అథర్వ రెండో చిత్రం. ప్రస్తుతం అందరూ థ్రిల్లర్ మూవీస్ను ఇష్టపడుతున్నారు. ఇందులో సస్పెన్స్, థ్రిల్లింగ్ అంశాలు చాలా ఉంటాయి. క్లూస్ డిపార్ట్మెంట్ మీద ఇంత వరకు సినిమా రాలేదు. వారు చేసే పనిని ఇందులో మరింత డీటైలింగ్గా చూపిస్తాం. ప్రతీ పది నిమిషాలకు ఓ ట్విస్ట్ ఉంటుంది. మా డైరెక్టర్ మహేష్ రెడ్డి బ్రదర్ క్లూస్ టీంలో పని చేస్తున్నారు. క్లూస్ టీం వెంకన్న గారితో మా డైరెక్టర్ ఆరు నెలలు కలిసి రీసెర్చ్ చేశారు. ప్రతీ విషయాన్ని ఎంతో క్షుణ్ణంగా రీసెర్చ్ చేశారు. క్లూస్ టీంకు ప్రివ్యూ వేస్తే వారంతా చాలా ఎమోషనల్ అయ్యారు. అథర్వ చిత్రంలో అన్ని రకాల ఎమోషన్స్ ఉంటాయి. అన్ని రకాల జానర్లు ఇందులో ఉంటాయి.

## కంటెంట్ ఉంటే ఏ సినిమా అయినా ప్రేక్షకులు ఆదరిస్తారు



హీరో కంచర్ల

కంచర్ల ఉపేంద్ర హీరోగా, సావిత్రి కృష్ణ హీరోయిన్ గా, ఆర్యన్ సుభాన్ ఎస్.కె. దర్శకత్వంలో ఎస్. ఎస్.ఎల్.ఎస్. క్రియేషన్స్ పతాకంపై కంచర్ల అచ్యుతరావు నిర్మించిన ఉపేంద్ర గాడి అడ్డా చిత్రం డిసెంబర్ 1న విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరో కంచర్ల ఉపేంద్ర ఇంటర్వ్యూలో విలేకరులతో మాట్లాడారు.

కొత్తగా పరిచయం కాబోతున్న నన్ను హీరోగా పెట్టి, మా నాన్న ఐదు సినిమాలు ఒకేసారి తీస్తుండటం నా అదృష్టం. తప్పకుండా నా ప్రతిభను నిరూపించుకుంటాను. ఒక కొత్త హీరో ప్రేక్షకులకు దగ్గరయ్యే అన్ని అంశాలు ఇందులో ఉన్నాయి. ఓ రోజు వైజాగ్ కళాకారుల పిక్నిక్ కు చీఫ్ గెస్ట్ గా వెళ్ళాను. అక్కడ నన్ను చూసి ఓ దర్శకుడు కథ చెప్పడం, సినిమాలోకి రావడం జరిగింది. సెప్టెంబర్ 2న పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు నాడు మొదట సినిమా మొదలైంది. ఆ తర్వాత అక్టోబర్ లో మరో సినిమా మొదలైంది. ఇక ఉపేంద్ర అడ్డా యూత్ ఫుల్, మాస్, ఎంటర్ టైనర్గా రూపొం దించాం. ప్రతివారూ కనెక్ట్ అవుతారు. సోషల్ మీడియాను యూజ్ చేసే వారు కూడా ఈ సినిమా గురించి తెలుసుకుంటారు. నాకు చదువుకునే టైంలోనే హీరో అవ్వాలని వుండేది. ఇంట్లో కూడా నా ప్యాషన్ ను ఎంకరేజ్ చేశారు. నటనలో శిక్షణ కూడా పెద్దగా తీసుకో లేదు. కానీ నా పట్టుదల చూసి మంచి ప్రయత్నం అని అందరూ మెచ్చుకున్నారు. నాకు చదువుకునే టైంలో నే హీరో అవ్వాలని వుండేది. ఇంట్లో కూడా నా ప్యాషన్ ను ఎంకరేజ్ చేశారు. నటనలో శిక్షణ కూడా పెద్దగా తీసుకో లేదు. కానీ నా పట్టుదల చూసి మంచి ప్రయత్నం అని అందరూ మెచ్చుకున్నారు. తోటి ఆర్టిస్టులు కూడా మెచ్చుకున్నారు. వైజాగ్ సత్యానంద్ గారి దగ్గర నటన కొద్దిగా నేర్చుకున్నా. ఆ తర్వాత నా కొచ్చిన కాన్ఫ్ డిన్స్ తో ముందుకు సాగాను. నేను కొత్త హీరోను. ఒకేసారి ఆరు సినిమాలు చేయడం అద్రుష్టమే అని చెప్పాలి. నాకున్న టీమ్ కూడా మంచి సహకరించారు. మా నాన్నగారు 11 సినిమాలు చేయాలని నాన్నగారు నియమం పెట్టుకున్నారు. ఇప్పటికే నాలుగు సినిమాలు 70 శాతం పూర్తయ్యాయి. ప్రస్తుతం 1920 భీమునిపట్నం సినిమా రన్నింగ్లో వుంది. ఇలా కొత్త దర్శకులను, నటీనటులను ప్రోత్సహించాలనే నిర్మాణ సంస్థను స్థాపించాం. నాన్నగారు నిర్మా ణంతోపాటు పలు సేవా కార్యక్రమాలను కూడా చేస్తున్నారు. ఉపకార్ ఛారిటబుల్ ట్రస్ట్ తో పలు సేవా కార్యక్రమాలను నాన్నగారు చేస్తున్నారు. ఇక కంచర్ల, సినిమా కథ మా తాతలు చేసిన భూదా నం నేపథ్యంలో సినిమా వుంటుంది. అలాగే సైంటిస్ట్ కథతో మరో సినిమా. ఐ.పి.సి. కథలో మరో సినిమా రన్నింగ్ లో వున్నాయి. ఉపేంద్ర గాడి అడ్డా కూడా కథ ప్రకారమే పెట్టాం. తోటి ఆర్టిస్టులు కూడా మెచ్చుకున్నారు. కంటెంట్ వుంటే ప్రేక్షకులు ఎటువంటి సినిమా కైనా థియేటర్ కు వస్తారు.




PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044